



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

బుధవారం 11-03-2026 పేజీలు : 25


# టౌన్ ప్లానింగ్‌పై ఏసీబీ పంజా...



- రాష్ట్రవ్యాప్తంగా ఏసీబి విస్తృత సోదాలు
- 12 మున్సిపల్ కార్పొరేషన్ల టౌన్ ప్లానింగ్ కార్యాలయాల్లో తనిఖీలు
- విశాఖలో మూడు జోనల్ కార్యాలయాల్లో విస్తృత సోదాలు
- సిబ్బంది వద్ద లెక్కల్లో లేని నగదు గుర్తింపు..!

2వ పేజీలో




## న్యాయం కోసం ఎదురు చూపులు..!!




2వ పేజీలో



- మూడు రోజులుగా ఆనందపురం స్టేషన్ వద్దే బాధితుల ఆందోళన
- నిందితులకు అనుకూలంగా కేసులు ?

## జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్‌లో 'బీపీఎస్' బాగోతం



- అక్రమ నిర్మాణాలే అధికారులకు అక్షయపాత్ర
- నిబంధనలకు విరుద్ధంగా బీపీఎస్ దరఖాస్తులు
- నిర్మాణాలు లేకుండానే తప్పుడు ఫొటోలు అప్‌లోడ్



6వ పేజీలో

## శతాబ్ది ఉత్సవ సంబరం

- జోష్ నింపిన సాంస్కృతిక వేడుక
- అంబరాన్నంటిని ఏయూ శతాబ్ది ఉత్సవ్ (వార్త 3వ పేజీలో )



## నీటి రంగంలో మూలధన ప్రణాళికపై వర్క్‌షాప్



3వ పేజీలో

# టౌన్ ప్లానింగ్‌పై ఏసీబీ పంజా..!

**- రాష్ట్రవ్యాప్తంగా ఏసీబి విస్తృత సోదాలు - 12 మున్సిపల్ కార్పొరేషన్ల టౌన్ ప్లానింగ్ కార్యాలయాల్లో తనిఖీలు - విశాఖలో మూడు జోనల్ కార్యాలయాల్లో విస్తృత సోదాలు - సిబ్బంది వద్ద లెక్కల్లో లేని నగదు గుర్తింపు..! - భవన అనుమతుల్లో అవకతవకలు వెలుగులోకి - నేడు కొనసాగనున్న ఏసీబి సోదాలు..!**

(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)

టౌన్ ప్లానింగ్ కార్యాలయాలలో జరుగుతున్న అవినీతిపై వరుసగా ఫిర్యాదులు అందడంతో స్పందించిన కూటమి సర్కార్ అవినీతి అధికారులపై సీరియస్ యాక్షన్ కు అవినీతి నిరోధక శాఖ అధికారులకు గ్రీన్ సిగ్నేల్ ఇచ్చింది. దీనితో పలు మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం ఉదయం నుండి విస్తృత సోదాలు నిర్వహించారు. అనధికారిక లేఅవుట్లు, నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణ అనుమతులపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లోని కార్యాలయాల్లో ఏసీబీ బృందాలు రికార్డులను పరిశీలిస్తూ కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి.

ఈ సోదాలకు సంబంధించిన మరిన్ని వివరాలు: ప్రధాన లక్ష్యం: టౌన్ ప్లానింగ్ విభాగంతో పాటు, కొన్ని చోట్ల రెవెన్యూ మరియు ఇంజనీరింగ్ విభాగాలపై కూడా ఏసీబీ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రాంతాలు: గుంటూరు, విశాఖపట్నం, తిరుపతి, శ్రీకాకుళం, ఒంగోలు, అనంతపురం, విజయవాడతో సహా రాష్ట్రంలోని వివిధ నగరపాలక సంస్థల్లో ఈ తనిఖీలు జరిగాయి. ప్రక్రియ: ఏసీబీ డీఎస్పీలు, సీఐలు మరియు ఇతర అధికారుల నేతృత్వంలోని బృందాలు కార్యాలయాలను అదుపులోకి తీసుకుని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అక్రమ కట్టడాల నోటీసులు మరియు ఆమోదించిన భవన నిర్మాణ ప్లాన్ల ఫైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశాయి. అవినీతి ఆరోపణలు అధికంగా ఉండటంతో, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

### - అధికారులపై అవినీతి ఆరోపణలు..

టౌన్ ప్లానింగ్ అధికారుల పై కోకొల్లలుగా ఫిర్యాదులు అందడం తో ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతికి పాల్పడే అధికారులను ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా సీరియస్ గా చెప్పారు. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినప్పటికీ అధికారులు భయపడకుండా తమ చేతివాటం ప్రదర్శిస్తూ, నిబంధనలకు తిలోదకాలిస్తూ, అక్రమాలకు పాల్పడుతున్నారు. అడ్డదారిలో అడ్డగోలు సంపాదన చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పెద్ద ఎత్తున భారీ అవినీతి జరిగినట్లు ఏసీబీ అధికారులు అనేక ఫిర్యాదులు అందాయి. అందులో డిప్యూటీ సిటీ ప్లానర్లు, సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు వినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ అధికారులు డబ్బులకు ఆశపడి కీలకమైన ఫైల్ పై సంతకాలు పెట్టేయడం, కొన్ని ఫైల్స్ ను మూలన పెట్టేయడం అలాగే కొన్నింటిలో డ్రాయింగ్లు మార్చేయడం ఇలా ఇష్టానుసారంగా చేశారు.దీనితో ప్రభుత్వ దృష్టికి రావడంతో వెంటనే ఏసీబీ కూడా రంగంలోకి దిగింది.

### - అజ్ఞాతంలో టౌన్ ప్లానింగ్ అధికారులు..

ఏసీబీ అధికారుల దాడుల నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ కార్యాలయంలో పనిచేసే అధికారులు అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు తెలుస్తుంది. దాడులు జరుగుతున్న విషయం తెలుసుకున్న అధికారులు కార్యాలయానికి వెళ్లకుండా డుమ్మా కొట్టినట్లు సమాచారం. కొందరు అధికారులు తమ ఫోన్ల స్విచాఫ్ చేసినట్లు తెలుస్తోంది. నివాస ప్రాంతాలలో ఉండకుండా వేరే ప్రాంతాలలో వెళ్లి తల దాచుకున్నట్లు తెలుస్తుంది. పూర్తిగా వారు అజ్ఞాతంలో ఉన్నట్లు తెలియ వస్తుంది. ఏసీబీ అధికారులు మాత్రం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని వదిలేది లేదని స్పష్టం చేస్తున్నారు.మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

---

# న్యాయం కోసం ఎదురు చూపులు...!!

**- మూడు రోజులుగా ఆనందపురం స్టేషన్ వద్దే బాధితుల ఆందోళన - నిందితులకు అనుకూలంగా కేసులు ? - బాధితుల మొర పట్టించుకోని సీఐ - హాస్పటల్ లో ప్రాణాపాయ స్థితిలో ప్రియుడు - ప్రియురాలి కుటుంబ సభ్యులే దాడి చేశారని బాధితుల ఆరోపణ చిన్న కేసు గా నమోదు చేసి చేతులు దులుపుకున్న పోలీసులు - అనుభవం లేని అధికారితో విచారణ వద్దుఅంటూ బాధితుల ఆవేదన - సిపిని కలిసి ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు - న్యాయం చేస్తామని సిపి హామీ..**

(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)

**విధి నిర్వహణలో ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందడమే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఎన్నో మంచి పనులు చేస్తూ అందరికీ ఆప్తుడుగా కొనియాడ బడుతున్న విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తీసుకుంటున్న పలు నిర్ణయాలు పోలీసు శాఖకు మంచి పేరును తీసుకువస్తున్నాయి. పోలీసు శాఖను ప్రక్షాళన చేసి తన మార్కు పాలన సాగిస్తూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా, సమస్య ఎదురైన తాను ఉన్నానంటూ తక్షణమే స్పందిస్తూ పరిష్కార చర్యలు చేపడుతున్నారు. విశాఖ పోలీసు శాఖలో నిక్కచ్చిగా పనిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సర్పంచులు పొందుతున్న సిపి ఆదేశాలను మాత్రం పలు పోలీస్ స్టేషన్ లో పనిచేసే సిబ్బంది ఎవరు కూడా ఖాతరు చేయడం లేదు.** తమకు నచ్చినట్లుగా వ్యవహరిస్తూ, ఫిర్యాదుదారులపట్లగా అమర్యాదగా ప్రవర్తిస్తూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ, చెడ్డ పేరును మూట గట్టుకుంటున్నారు. ఒదులో ప్రధానంగా ఆనందపురం పోలీస్ స్టేషన్ చెప్పుకోవచ్చు. ఈ పోలీస్ స్టేషన్ చాన్నాలుగా వివాదాలకు నిలయంగా ఉంది. బాధితులకు న్యాయం చేయడం మానేసి, నిందితులకు వత్తాసు పలుకుతూ, వారికి అన్ని విధాలుగా సహకరిస్తూ, స్టేషన్ కు చెడ్డ పేరు వచ్చేలాగా వ్యవహరిస్తున్నారు. అనందపురం మండలం సంతక పంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న తాడ్డి సాయి అనే యువకుడు ప్రేమ వ్యవహారంలో చిక్కుకొని ప్రాణాపాయ స్థితికి వచ్చాడు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. ఇది పక్కాగా అతనిని హత్య చేసేందుకు కుట్రపని తీవ్రంగా దాడి చేయడం వల్లే నేడు ఆ యువకుడు కొనఊపిరితో హాస్పటల్లో చికిత్స పొందుతూ ఉన్నాడని బాధిత తల్లిదండ్రులు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. పాలవలస గ్రామంలో ఉంటున్న ప్రియురాలు చేసిన ఒక మెసేజ్ కి స్పందించిన ప్రియుడు శనివారం రాత్రి 11 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్లి మృత్యుకుహరంలో చిక్కుకున్నాడు. విచిత్రం ఏమిటంటే దాడి చేసిన వాళ్లే అతనిని కేజీహెచ్ కు తీసుకెళ్లి జాయిన్ చేసి ఆ యువకుడి కుటుంబ సభ్యులకు ఆ విషయం చెప్పడం కొసమెరుపు. అనందపురం పోలీసులు కూడా ఈ కేసును సీరియస్ గా తీసుకోకుండా ఒకసారి మేడ మీద నుంచి కింద పడ్డాడని, అలాగే కాలువలో పడిపోయాడని, అదేవిధంగా ప్రమాదంలో గాయపడ్డాడని పలు విధాలుగా ఆ యువకుడు కుటుంబ సభ్యులకు చెపుతూ ఉండటం పలు అనుమానాలకు దావీచినట్లు అయ్యింది. ఒక్కోసారి ఒక్కోల ఎందుకు చెబుతున్నారు అంటూ బాధిత కుటుంబ సభ్యులు పోలీసులను నిలదీసి అడిగితే తాము అలా చెప్పలేదంటూ మాట మారుస్తూ తప్పించుకునే ధోరణిలో వ్యవహరిస్తున్న సిఐ పై పలువురు మండిపడుతున్నారు. ఈ కేసు విషయంలో తాము రాజీ పడలేదు, చట్టపరంగా తాము వ్యవహరిస్తాము. మమ్మల్ని అనుమానించకండి అంటూ పోలీసులు చెబుతున్నారు. అయితే సాయి అనే యువకుడు తీవ్రంగా గాయపడిన రోజు అతని ద్విచక్ర వాహనం తన ప్రియురాలు ఇంటి ఎదుట ఉండటం విశేషం. వీరిద్దరి మధ్య కొన్నాళ్లుగా ప్రేమ వ్యవహారం నడుస్తూ ఉంది. ఆగ్రహించిన ఆ యువతి బంధువులు సాయికి, అతని కుటుంబ సభ్యులకు హెచ్చరించడం జరిగింది. ఎరోసారి తమ అమ్మాయిని కలవడానికి ప్రయత్నిస్తే చంపేస్తామంటూ బెదిరించారని బాధిత కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే ఆ యువతి కుటుంబ సభ్యులు పథకం ప్రకారమే ఆమె ఫోన్ తో సాయికి మెసేజ్ పంపించి అతనిని రప్పించి తీవ్రంగా దాడి చేసి చంపేందుకు ప్రయత్నించారని ఆ యువకుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అతనిపై దాడి జరిగినట్లు స్పష్టంగా తెలుస్తున్నప్పటికీ, అదే జరిగిందని అందరూ చెబుతున్నప్పటికీ, పోలీసులు నిందితులపై మెతక వైఖరి ప్రదర్శిస్తూ, వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని వాపోతున్నారు.

### - తప్పు చేసిన వాళ్లకు పోలీస్ స్టేషన్ లో మర్యాదలు..!!

ఈ ఘటనలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులను పోలీసులు రాచ మర్యాదలు చేస్తూ ఉండటం పట్ల పలువురు మండిపడుతున్నారు. అన్యాయం జరిగిన సాయి కుటుంబీకులను పట్టించుకోకుండా, వారిపట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారు. పోలీసులకు తీరుపై మండిపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు గ్రామస్తులు అండగా నిలిచారు.మూడు రోజులుగా పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తూ సాయికి న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్నారు. హత్యాయత్నం కేసుగా నమోదు చేయకుండా, చిన్న కేసు గా నమోదు చేసి పోలీసులు చేతులు దులుపుకున్నారన సాయి కుటుంబికులు ఆనందపురం పోలీసులు పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### - విషమంగా సాయి ఆరోగ్య పరిస్థితి..

తీవ్ర గాయాలతో మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సాయి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. అతను తలభాగం పూర్తిగా డామేజ్ జరగడంతో ఆ యువకుడు స్పృహలేని స్థితిలో ఉన్నాడు. పోలీసులు అతనిని చూసేందుకు హాస్పిటల్ కి వెళుతూ వస్తున్నారు కానీ కుటుంబ సభ్యులను మాత్రం సాయిని చూసేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించడం లేదు. ఆనందపురం పోలీసులపై సాయి కుటుంబీకుల తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. కళ్ళజోడు లేకుండా తమ కుమారుడు 10 అడుగుల దూరం కూడా వెళ్లలేడని, అలాంటిది ప్రమాద ఘటన తర్వాత తమ కుమారుడి కళ్ళజోడు ఎక్కడ ఉందో పోలీసులే చెప్పాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### - సీపీకి ఫిర్యాదు..

తమ కుమారుడు సాయి కేసు విషయంలో అనందపురం పోలీసులు మెతక వైఖరి ప్రదర్శిస్తూ, నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ కేసు పై దృష్టి సారించి సమగ్రమైన విచారణ జరిపించి తమకు న్యాయం జరిపించాలని సాయి కుటుంబ సభ్యులు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చిని కోరారు. ఈ మేరకు ఆయనకు ఫిర్యాదు అందజేశారు. అనందపురం సీఐ, ఈ కేసును తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. అనందపురం పోలీసులపై తమకు నమ్మకం లేదని చెప్పారు. తమ కుమారుడిని హత్య చేసేందుకు తీవ్రంగా దాడి చేశారని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ కూడా పోలీసులు ఈ కేసును నీరు గార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.స్థానిక రాజకీయ నేతలు అండదండలతో మాకు న్యాయం జరగడం లేదని చెప్పారు.ఈ ఘటన శనివారం జరిగిన నేటి వరకు కూడా దీనిపై పూర్తిస్థాయిలో పోలీసులు విచారణ జరపలేదని అన్నారు. ఇప్పటికైనా పోలీస్ కమిషనర్ స్పందించి న్యాయం జరిగేలా చూడాలని అభ్యర్థించారు.దీనితో బాధితులకు సిపి శంఖబత్రబాగ్చి స్పందిస్తూ సమగ్రమైన విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు సీపీ తోడు..

**– విశాఖ కమిషనరేట్ చరిత్రలోనే ప్రజల కోసం వినూత్న కార్యక్రమం – హిట్ అండ్ రన్ బాధితులకు రూ.1.50 లక్షల పరిహారం – ఇప్పటివరకు 139 మందికి రూ.1.11 కోట్లసహాయం**

**విశాఖ క్రైం, మార్చి 10, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణమే ఆర్థిక సహాయం అందించేందుకు విశాఖ నగర పోలీసు కమిషనరేట్ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం ప్రజల్లో ప్రశంసలు అందుకుంటోంది. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా ఇటీవల జరిగిన హిట్ అండ్ రన్ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన ముగ్గురు బాధితులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున మొత్తం రూ.1,50,000 పరిహారం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో బాధితులు వెంటనే ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా వారికి తక్షణ ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నగర పోలీసు అధికారులు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం అందేలా పోలీసు విభాగం సహకారం అందిస్తోంది. ఈ సహాయక కేంద్రం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన 139 మంది బాధితులకు మొత్తం రూ.1,11,50,000 పరిహారం అందజేయడం జరిగింది. ప్రజల సంక్షేమం కోసం విశాఖ కమిషనరేట్ చేపట్టిన ఈ




కార్యక్రమం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# శతాబ్ది ఉత్సవ సంబరం

## - జోష్ నింపిన సాంస్కృతిక వేడుక -

## అంబరాన్నంటినిని ఏయూ శతాబ్ది ఉత్సవ్

విశాఖ ఎడ్యుకేషన్,మార్చి 10 మేజర్ న్యూస్: ఆంధ్రవిశ్వకళాపరిషత్ పేరుకు సార్ధకత చేకూర్చే విధంగా విద్యార్థుల నృత్యాభినయాలు సాగాయి. ఏయూ శతాబ్ది ఉత్సవం కార్యక్రమంలో భాగంగా నేడు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించిన సాంస్కృతిక వేడుక జోష్ను నింపింది. ఏయూ విద్యార్థుల కళా ప్రతిభను వేదికపై ప్రదర్శించిన విధానం ఆకట్టుకుంది. తమ కళా వైభవాన్ని కళ్లకు కట్టి చూపిన విధానం అదరినీ అలరించింది. వందేళ్ల వైభవానికి ప్రతీకగా ఏయూ యునైటెడ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శతాబ్ది ఉత్సవ సంబరం పండుగ వాతావరణాన్ని సంతరింపజేసింది. పౌరాణిక, ఇతిహాసాల గాథలను వేదికపై ఆవిష్కరించిన విధానం అందరి కరతాళధ్వనులను, ప్రశంసనలు అందుకుంది. యువత కేరింతలు, శాస్త్రీయ, జానపద, పాశ్చాత్య నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సంబరాన్ని ప్రారంభించిన అనంతరం ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ఏయూ విద్యార్థుల అద్భుత కళాప్రదర్శనలు మనసును హత్తుకుంటున్నాయన్నారు. ఈ ప్రదర్శన వెనుక వారి కష్టం, సాధన, సమన్వయం ఉన్నాయన్నారు. త్వరలో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలకు ఇది చోదకంగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి, వారి ప్రతిభను ప్రశంసించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య జలాది రవి, ఎం.వి.ఆర్ రాజు, ఆచార్య కె. సీతామాణిక్యం, ఆచార్య ఎం.శశి, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మశ్రీ, ఐఏఎస్. ఈ ప్రిన్సిపాల్ ఆచార్య డి.నగరాజ. కుమారి, ఆచార్య జి.గిరిజా శంకర్, ఏ యూ డైరెక్టర్ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్ విజయ్ మోహన్, డీన్లు, అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



### - విద్యార్థులే... కళాకారులుగా...

ఆంధ్రవిశ్వవిద్యాయలంలో తరగతి గదిలో కనిపించే విద్యార్థులంతా కన్వెన్షన్ సెంటర్కు చేరిపోయారు. వేదికపై ప్రదర్శనలు తిలకిస్తూ తన్మయత్వానికి లోనయ్యారు. వేదికపై ప్రదర్శనలు దేనికదే హైలెట్గా నిలచాయి. రామ కథను వేదికపై ఆవిష్కరించిన విధానం ఎంతో ఆకట్టుకుంది. రామ జననం, సీతా కళ్యాణం, సీతారాముల వనవాసం, సీతాపహరణం, రావణ సంహారం, సీతాదేవి అగ్ని ప్రవేశం చేయడం వంటి సంఘటనలు వేదకిపై కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. అనంతరం ప్రదర్శించిన నరసింహ స్వామి అవతరణ కథ వేదికపై ఆవిష్కరించిన విధానం అందరి మనసులను ఎంతో ఆకట్టుకుంది. యామిని ప్రియాంక శాస్త్రీయ నృత్యంతో ప్రారంభమైన వేడుకలు శ్రీనిధి బృందం సెమీ క్లాసికల్ నృత్యం, జోకర్ మైమ్, బిబిఏ విద్యార్థుల వెస్ట్రన్ డాన్స్ ప్రదర్శనలు కేరింతలు కొట్టిందాయి. పిరడీ పాటలు, వాయిస్ ఇమిటేషన్లు ఇలా ప్రతీ ప్రదర్శన దేనికదే ప్రత్యేకంగా నిలదాయి. వేదికపై ప్రదర్శనలు చూస్తున్నంతసేపూ వీరు విద్యార్థులా కళాకారులా అన్న సందేహం అందరిలో కలిగింది. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీన ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నిర్వహించనున్న ఆంధ్రవిశ్వకళా పరిషత్ కళా ఉత్సవాల పోస్టర్ను వీసీ ఆవిష్కరించారు.

# నీటి రంగంలో మూలధన ప్రణాళికపై వర్క్‌షాప్



**విశాఖపట్నం, మార్చి 10, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంతంలో నీటి భద్రతను బలోపేతం చేయడానికి మరియు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి రంగంలో మూలధన పెట్టుబడి ప్రణాళిక రూపొందించేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఆధ్వర్యంలో మంగళవారం విశాఖలోని నోవోటెల్ హోటల్‌లో ఉన్నత స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి మరియు విశాఖ ఎకనామిక్ రీజియన్ (విఇఆర్ ) సీఈఓ డా. ఎన్. యువరాజ్, మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ ఢ డైరెక్టర్ డా. పి. సంపత్ కుమార్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ర్క్‌షాప్‌లో అంతర్జాతీయ సంస్థలు అయిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్సి ), సింగపూర్ వాటర్ సెంటర్ , పియుబి కన్సల్టెంట్స్ ప్రతినిధులు పాల్గొని విశాఖ నగరానికి దీర్ఘకాలిక నీటి భద్రత కోసం అవసరమైన వ్యూహాత్మక ప్రణాళికలు, పెట్టుబడి అవకాశాలు మరియు సాంకేతిక పరిజ్ఞానంపై వివరించారు. పరిశ్రమల శాఖ కార్యదర్శి డా. ఎన్. యువరాజ్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంతానికి భవిష్యత్‌లో నీటి అవసరం గణనీయంగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా సమగ్ర నీటి భద్రత ప్రణాళిక అవసరమని తెలిపారు. అంతర్జాతీయ అనుభవాలు, ఉత్తమ విధానాలను అనుసరించి సమర్థవంతమైన నీటి నిర్వహణ వ్యవస్థను రూపొందించవచ్చన్నారు. మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ డా. పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో దీర్ఘకాలిక నీటి వనరుల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ సంస్థల సహకారంతో రూపొందిస్తున్న విశాఖ వాటర్ సెక్యూరిటీ ప్లాన్ నగరానికి భవిష్యత్ నీటి అవసరాలను సమర్థంగా నిర్వహించడానికి దోహదపడుతుందని తెలిపారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ప్రస్తుతం విశాఖ నగరానికి రోజుకు సుమారు 400 మిలియన్ లీటర్ల నీటి అవసరం ఉండగా, 2040 నాటికి అది సుమారు 726 మిలియన్ లీటర్లకు పెరిగే అవకాశం ఉందన్నారు. పెరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధి, గృహ నిర్మాణాలు మరియు మౌలిక సదుపాయాల నేపథ్యంలో నీటి వనరులపై వ్యూహాత్మక పెట్టుబడులు అత్యవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, అంతర్జాతీయ నిపుణులు పాల్గొని పట్టణ నీటి నిర్వహణ, మురుగు నీటి పునర్వినియోగం, నీటి సంరక్షణ వంటి అంశాలపై చర్చించారు.

# స్వామివారి సన్నిధిలో

**– నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి శ్రీ రోహిత్ కుమార్**



**సింహాచలం, మార్చి 10, మేజర్‌న్యూస్:** సింహాచల క్షేత్రంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్, తమ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన రోహిత్ కుమార్ దంపతులకు దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వేదమంత్రాల నడుమ వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరరావు రోహిత్ కుమార్ ని శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.




# వైభవంగా ప్రారంభమైన నూకాలమ్మ మహోత్సవాలు

## - ఎన్టీఆర్ స్టేడియంలో అయ్యన్న దంపతులచే యాగాలు

**నర్సీపట్నం, మార్చి 10, మేజర్‌న్యూస్:** నర్సీపట్నంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవాలయ పునఃప్రతిష్ట మరియు కలశ స్థాపన మహోత్సవాలు మంగళవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మార్చి 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి పూర్తి పర్యవేక్షణ, సహకారంతో అత్యంత శోభాయమానంగా సాగుతున్నాయి. మొదటి రోజు ఉదయం 9 గంటల నుండి యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్యం, అఖండ దీపారాధన తదితర విశేష కార్యక్రమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి సతీమణి కౌన్సిలర్ శ్రీమతి పద్మావతి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పెదపర్తికి చెందిన యాగ బ్రహ్మ, శైవాగమ కిషోర్, ఆగమ భాస్కర యాగకేసరి బ్రహ్మశ్రీ యలమంచిలి కృష్ణమూర్తి, శివాచార్య బృందం ఆధ్వర్యంలో ఈ మూడు రోజుల దీక్షా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఉదయం జరిగిన పూజా కార్యక్రమాల అనంతరం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ విశేషాలను వివరించారు. నర్సీపట్నం ప్రజలందరి ఇలవేల్పు అయిన నూకాలమ్మ వారి ఆలయ నిర్మాణాన్ని ఆరు సంవత్సరాల క్రితమే ప్రారంభించామని, అప్పట్లో తాను పది లక్షల రూపాయలు డిపాజిట్ చేయగా ప్రభుత్వం 40 లక్షలు మంజూరు చేసిందని, మొత్తం 50 లక్షలతో పనులు మొదలుపెట్టామని తెలిపారు. అయితే గత ప్రభుత్వం ఆలయ నిర్మాణాన్ని అశాస్త్రీయంగా, ఇష్టానుసారంగా



సగం చేసి వదిలేసిందని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో గుడి నిర్మాణం ఆగిపోయిందని చెప్పి సీఎంఆర్ షాపింగ్ మాల్ వారి వద్ద నుంచి పది లక్షల రూపాయలు తీసుకున్నారని, కానీ ఆ డబ్బులు ఆలయ అకౌంట్‌లో జమ చేయకుండా పక్కదారి పట్టించారని ఆరోపించారు. అమ్మవారి సొమ్ము తిన్నవారు బాగుపడరని ఆయన హెచ్చరించారు. తిరిగి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత దేవాదాయ శాఖ మంత్రిగారితో మాట్లాడి మరో 10 లక్షలు డిపాజిట్ చేసి 40 లక్షలు నిధులు తెచ్చామని స్పష్టం చేశారు. అలాగే ఆలయంలో మిగిలిన పనులు పూర్తి చేయడానికి అదనంగా మరో 25 లక్షల రూపాయలు అవసరమవుతాయని, అందుకోసం ఐదు లక్షలు మళ్లీ డిపాజిట్ చేస్తున్నామని వెల్లడించారు. పది కాలాల పాటు నిలిచిపోయేలా శాస్త్రోక్తంగా అమ్మవారి ప్రతిష్టా కార్యక్రమాలు జరిపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీ గురువారం



ఉదయం 9.14 నిమిషాలకు యంత్ర విగ్రహ ప్రతిష్టలు, శిఖరం నుండి బూరెలు పోయుట, అన్నదానం తదితర కార్యక్రమాలు జరగనున్నాయని అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం 5 గంటలకు నర్సీపట్నంలోని మొత్తం 20 వార్డుల నుంచి పెద్ద ఎత్తున మహిళలు పసుపు నీళ్లు, బిందెలతో తరలివచ్చి అమ్మవారికి అభిషేకం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మార్చి 12 నుంచి 18వ తేదీ వరకు కొత్త అమావాస్య జాతర మహోత్సవాలు జరుగుతాయని, ఏప్రిల్ 1వ తేదీన మర్రిడమ్మ పండుగను కూడా ఎంతో వైభవంగా నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ఈ మూడు రోజుల పాటు జరిగే అమ్మవారి పునఃప్రతిష్టా మహోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొరకు శ్రీనివాస్, టిడిపి కౌన్సిలర్లు ముఖ్య నేతలు, భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ అవార్డ్స్ ఎంపికకు నక్కపల్లి మండలంలో పర్యటించిన బృందం

**అనకాపల్లి ప్రతినిధి నక్కపల్లి, మార్చి 10, మేజర్‌న్యూస్:** నేషనల్ పంచాయతీ అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని ధోనివాని లక్ష్మీపురం గ్రామపంచాయతీ "చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్" విభాగంలో ఎంపిక కావడం జరిగింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వము నియమించిన పరిశీలన బృందం అధిపతి మలై పాల్ ఈరోజు ధోనివాని లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, రెండు ఎంపీయూపీ స్కూల్స్ మరియు మూడు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించారు. గ్రామపంచాయతీ "చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్" ప్రమాణాలు మరియు నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తుందా లేదా అన్న విషయాన్ని బృందం సమగ్రంగా పరిశీలించింది. ప్రధానంగా గ్రామంలో పిల్లల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం మరియు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను బృందం సమీక్షించి వివరాలు సేకరించడం జరిగింది. ఈ పరిశీలన కార్యక్రమంలో మలై పాల్ బృందంతో పాటు పంచాయతీరాజ్ కమిషనర్ ఓ ఎస్ డి ఎన్ శ్రీనాథ్ రెడ్డి , ఏపీ ఎన్ ఐ ఆర్ డి నుండి నాగరాజు ,జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి నారాయణమూర్తి , జిల్లా గ్రామపంచాయతీ అధికారి సందీప్ , డివిజనల్ డెవలప్మెంట్ అధికారి నాగలక్ష్మి , మండల స్పెషల్ ఆఫీసర్, మండల అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కొణతాల కృషితో సిసి రోడ్డు కు నిధులు మంజూరు

అనకాపల్లి ప్రతినిధి,మార్చి 10, మేజర్ న్యూస్: మండలంలో గల మార్టూరు గ్రామంలో మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రోత్సాహంతో మరియు అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రామ్కి సూచనలతో సుమారు 10 లక్షల రూపాయల నిధులతో మార్టూరు గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి నూకాంబిక అమ్మవారి ఆలయం వరకు సిసి రోడ్డు మరియు సిసి కాలువ పనులు ప్రారంభమయ్యాయి. సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కొణతాల కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యే బండారు కు పట్టాదారు పాసుబుక్కు అందజేత



**పరవాడ, మార్చి 10, మేజర్‌న్యూస్:** మండలంలో భూ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మునుపటిలా ఆంధ్ర ప్రదేశ్ రాజముద్రతో కొత్త పాసుపుస్తకాల జారీకి మండల రెవెన్యూ యంత్రాంగం సన్నద్ధమైంది. ఇందులో భాగంగా మంగళవారం పరవాడ రెవెన్యూ వెన్నెల పాలెం గ్రామ రైతులకు పాసు పుస్తకాల జారీలో భాగంగా తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి భూమికి సంబంధించి ఆయన పేరు మీద ముద్రించబడిన పట్టాదారు పాసుబుక్కును మంగళవారం ఆయన నివాసంలో వీఆర్వోలు కమల, బొడ్డు శ్రీను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లోకి రెడ్డి అభి నాయుడు, భోజంకి అప్పలనాయుడు, గొంప మారునాయుడు, బండారు వీరు నాయుడు తదితరులు ఉన్నారు.




# పాలకవర్గ సభ్యుల పదవీకాలం ఏడు రోజులే




**విజయనగరం కార్పొరేషన్ (మేజర్ న్యూస్) :** విజయనగరం నగరపాలకసంస్థ పాలకవర్గ సభ్యుల పదవీకాలం గడువు ఏడు రోజులు మాత్రమే ఉంది. ఈనెల 17వతేదీతో పదవీకాలం ముగిస్తుంది. 2021 మార్చి 10వ తేదీన పాలకవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది. అదే నెల 14వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడగా, 18వ తేదీన సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. నగర పాలక సంస్థ పరిధిలో 50 వార్డులు ఉండగా, 48 మంది వైసీపీ బలపర్చిన అభ్యర్థులే గెలుపొందారు. కౌన్సిల్ లో ప్రతిపక్షం లేకుండా ఏకపక్షంగా నగర ఓటర్లు తీర్పు ఇవ్వడంతో నగర పాలక సంస్థలో చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు నగరంలో జరిగే అనేక కార్యక్రమాల్లో అప్పటి ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి చురుకుగా పాల్గొన్నారు.

అయితే అభివృద్ధి కార్యక్రమాల అమలులో తమకు ప్రాధాన్యత ఇవ్వకపోవడమే కాకుండా తమ ప్రమేయం లేకుండానే పనులు చేశారనే అసంతృప్తి చాలామంది పాలకవర్గ సభ్యుల్లో ఇంకా వెంటాడుతూనే ఉంది. దీనికితోడు కౌన్సిల్ సమావేశాల్లో కూడా సమస్యలపై ప్రస్తావించకూడదనే ఆంక్షలు విధించడంతో అప్పటి నుంచి వారిలో నెలకున్న నైరాశ్యం వదల్లేదు. అయితే అయిదేళ్లు పాలకవర్గ సభ్యులుగా కొనసాగినప్పటీ ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించలేకపోయామనే బాధ అనేకమంది సభ్యుల్లో నేటికీ ఉంది.

**ఇకనైనా ఎమ్మెల్యే దృష్టి పెడతారా?** వైసీపీకి చెందిన పాలకవర్గం ఉండటంతో నగర పాలక సంస్థ కార్యాలయం మెట్లు ఎక్కడానికి ఇష్టపడని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఇకనైనా నగర పాలక సంస్థ కార్యకలాపాలపై దృష్టి సారిస్తారా? లేదా? అనే అనుమానాలు నగర ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత రెండుసార్లు మాత్రమే నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చారు.

# అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన : ఎమ్మెల్యే లోకం నాగమాధవి

**నెల్లిమర్ల (మేజర్ న్యూస్) :** అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వెల్లడించారు. మండలంలోని రామతీర్థంలో రూ.14 కోట్ల నిధులతో చేపడుతున్న రోడ్డు మరమ్మతు పనులకు మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ నెల్లిమర్ల నుంచి రణస్థలం వరకూ 10.6 కిలో మీటర్లు రూ.14 కోట్ల నిధులతో రహదారి మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రామ తీర్థం రామస్వామి దేవస్థానంలో నిత్యం ఉత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో గ్రామంలో రహదారితో పాటు, ఆలయ మాడవీధుల ఆక్రమణలు తొలగించామని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పనిచేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణరాజు, జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, యడ్ల గోవిందరావు, కరిమజ్జి గోవిందరావు, రవ్వా నాని, ఎఎంసి డైరెక్టర్ ఎంఎం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



**పింఛను మంజూరుకు ఎమ్మెల్యే భరోసా :** తమకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని ఇద్దరు వృద్ధ మహిళలు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వెల్ఫేర్ అసిస్టెంట్ ని పిలిపించి తక్షణమే వీరి పేర్లు ఆన్లైన్ చేయాలని సూచించారు. పింఛను మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు రావాలి



**బొబ్బిలి, మార్చి 10: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై అభ్యంతరాలు ఉంటే ఆయా రాజకీయ పార్టీలు సంబంధించిన ఎన్నికల అధికారి దృష్టికి తీసుకు రావాలని ఆర్డీవో రామ్మోహనరావు తెలిపారు.అందులో భాగంగా మార్చి నెలకు సంబందించి మంగళవారం ఎన్నికల నమోదు అధికారి, నెంబర్.14, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గం&ఆర్డీవో, బొబ్బిలి వారి అధ్యక్షతన వారి కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని జాతీయ/ప్రాంతీయ పార్టీల యొక్క అధ్యక్షులు లేదా వారి ప్రతినిధులుతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రతీ పోలింగ్ కేంద్ర కేంద్రముకు ఒక బూత్ లెవెల్ ఏజెంట్ నియామకం చేయవలసిన ఆవశ్యకత ఉన్నది. కావున అందరూ పొలిటికల్ పార్టీస్ ప్రతినిధులు వారి వారి పార్టీలకి తగ్గట్టుగా ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రమునకు ఒక బి.ఎల్.ఏ(బూత్ స్థాయి ఏజెంట్) చెప్పున మొత్తం లిస్టు వివరములతో పోలింగ్ కేంద్రం వారిగా మొత్తం 264 పోలింగ్ కేంద్రంలకు ఒక్కొక్కటి చెప్పున వారు వివరములు మాకు రెండు రోజుల్లో సమర్పించవలెనని కోరడమైనది.ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలుపై ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు అనగా బిల్డింగ్ పూర్తి శిదిలావస్థలో ఉన్న యెడల అందరు రాజకీయ పార్టీల ఏకాభిప్రాయం ప్రకారం సదరు పోలింగ్ కేంద్రాలను అనగా ప్రస్తుత పోలింగ్ కేంద్రముల స్థానంలో అందుబాటులో అక్కడే ఉన్న నూతన ప్రభుత్వ కార్యాలయం/భవనంలోకి మార్చుటకు అవకాశం ఉండునని చర్చించడం జరిగింది. పోలింగ్ కేంద్రాల్లో వసతులు అనగా బేసిక్ మినిమం ఫెసిలిటీస్ (బిఎంఎఫ్) విషయమై చర్చించడం జరిగింది. ఓటర్లు చేర్పులు మార్పులు మరియు తొలగింపులు ప్రక్రియ నిరంతరము సాగుతున్న అంశంపై చర్చించటం జరిగింది. గౌరవ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల అధికారి వారి ఉత్తర్వుల మేరకు ఓటర్స్ మ్యాపింగ్ విషయమై స్పెషల్ క్యాంపెయిన్ డేస్ తేదీ 28.02.2026, 01.03.2026 ఉ 07.03.2026, 08.03.2026 లో నిర్వహించడం అయినదని చర్చించడం జరిగింది. ఇతర ఎలక్షన్ సంబంధిత ఇతర అంశములపై కూడా చర్చించడం పాటు జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం నుండి వాశిరెడ్డి సత్యనారాయణ గారు, కేసునుకుర్తి త్రినాథ్ ఆచారి, వైసీపీ నుండి తమ్మిరెడ్డి దామోదరరావు బిజెపి నుండి తాడ్డి ఈశ్వరరావు, కాంగ్రెస్ నుండి ఏవి రమణ, మరియు ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ గౌరి శంకర్రావు తదితరులు హాజరయ్యారు.

### టౌన్ ప్లానింగ్ విభాగంలో

# ఏసీబీ అధికారుల తనిఖీలు







**విజయనగరం కార్పొరేషన్ (మేజర్ న్యూస్) :** విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగంలో మంగళవారం ఏసీబీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఏసీబీ డిఎస్పి రమ్య సారధ్యంలో ఏసీబీ సిబ్బంది కార్యాలయంలోకి ప్రవేశించారు. కార్యాలయంలోకి వచ్చిన వెంటనే సిబ్బందిని బయటకు వెళ్లకుండా తలుపులు వేసేశారు. అప్పటికే టౌన్ ప్లానింగ్ ఏసీపీలు హరిబాబు, రమణ మూర్తి, టీపీఓ అప్పలరాజు, టిపిఎస్ అనిత, సిబ్బంది కార్యాలయంలోనే ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగాల్లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా విజయనగరం నగరపాలకసంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ రమ్య ఆధ్వర్యంలో సిఐ మహేష్, ఎస్ ఐ భాస్కర్ నాయుడు, ఏసీబీ సిబ్బంది ఫైళ్లను తనిఖీ చేస్తున్నారు. సంబంధిత ఫైళ్లకు సంబంధించి ప్లానింగ్ కార్యదర్శులను కూడా పిలిపించుకొని తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమైన తనిఖీలు రాత్రి వరకు కొనసాగాయి. వివరాలు వెల్లడించకుండా గోప్యంగా తనిఖీలు నిర్వహించారు.

**ఆర్ఓని విచారించిన ఏసీబీ అధికారులు :** టౌన్ ప్లానింగ్ విభాగంలో తనిఖీలో భాగంగా నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారి శ్రీనివాసరావును ఏసీబీ అధికారులు విచారించినట్లు తెలిసింది. టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన భవన నిర్మాణ ప్లాన్లు , రెవెన్యూ అధికారులు వేసిన ఇంటి పన్నులు సరిపోయాయా? లేదా? అనే విషయాలపై ఆరా తీసినట్లు తెలిసింది.

### పున్నపు రెడ్డి పేట దుర్గా ఆలయంలో

# ఘనంగా 8వ వార్షికోత్సవ వేడుకలు





**గుర్ల, మార్చి10 (మేజర్ న్యూస్) :** మండలంలో పున్నపరెడ్డి పేట గ్రామంలో ఉన్న దుర్గాదేవి ఆలయంలో ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవానికి గ్రామంలో మహిళలు భారీ ఎత్తున పాల్గొని మొక్కబడులను తీర్చుకున్నారు. వేకువజాము నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, పి.రామారావు మాస్టర్ దంపతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆలయ అర్చకులు వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులంతా పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే ప్రసాదాలు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**- గోస్తానీ గేట్ వద్ద విషాద ఘటన - మృతదేహం వివరాలు తెలిస్తే హార్బర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రకటన**



**వన్ టౌన్, మార్చి 10, మేజర్‌న్యూస్:** విశాఖ పోర్టు రోడ్డు లోని గోస్తానీ గేట్ సమీపంలో హై వోల్టేజ్ ఎలక్ట్రికల్ టవర్‌పైకి ఎక్కిన గుర్తుతెలియని యువకుడు విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై హార్బర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,మంగళవారం మధ్యాహ్నం బొంగు యాదగిరి (22) అనే యువకుడు హార్బర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మార్చి 9న రాత్రి సమయంలో డాక్‌యార్డ్ వైపు స్నేహితులను కలవడానికి పోర్ట్ రోడ్‌లో వెళుతుండగా గోస్తానీ గేట్ వద్ద ఒక గుర్తుతెలియని వ్యక్తి హై వోల్టేజ్ ఎలక్ట్రికల్ టవర్‌పైకి ఎక్కుతున్నట్లు గమనించినట్లు తెలిపాడు. అక్కడ విధుల్లో ఉన్న నేవీ సిబ్బంది పలుమార్లు క్రిందకు దిగమని చెప్పినా, ఆ వ్యక్తి ఎవరి మాట వినకుండా మతిస్థిమితం లేనట్లుగా ప్రవర్తిస్తూ ఇంకా పైకి ఎక్కేందుకు ప్రయత్నించాడు. టవర్‌పై ఉన్న హై వోల్టేజ్ వైర్లకు రెండు మూడు మీటర్ల దూరంలో ఉండగానే విద్యుత్ ప్రభావంతో షాక్ తగిలి కిందపడిపోయాడు. దీంతో అతనికి నడుము భాగం మరియు ఎడమ కాలి పాదం వద్ద తీవ్ర గాయాలు కావడంతో పాటు అధిక రక్తస్రావం జరిగింది. వెంటనే పోలీసుల సహాయంతో 108 అంబులెన్స్‌లో కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి సుమారు 9.15 గంటల సమయంలో యువకుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై హార్బర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడి వివరాలు హార్బర్ పోలీసులు తెలియజేసారు. వయస్సు సుమారు 20 నుంచి 25 సంవత్సరాలు పొడవు: సుమారు 5 అడుగులు 3 అంగుళాలు జుట్టు నలుపు రంగు దుస్తులు బాగా మాసిన నలుపు రంగు పూర్తి జీన్స్ ప్యాంటు వేసుకునట్లు తెలిపారు. గుర్తుతెలియని ఈ యువకుడి వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే హార్బర్ పోలీస్ స్టేషన్ సీఐ సిహెచ్ . సింహాద్రి నాయుడు (ఫోన్: 9440796013), సబ్ ఇన్స్పెక్టర్ (ఫోన్: 8331041665) లేదా హార్బర్ పోలీస్ స్టేషన్ (ఫోన్: 9885888154) ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# రైల్వే విద్యుత్ తీగల షాక్‌తో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**- హార్బర్ ప్రాంతంలో ఘటన, కేసు నమోదు చేసి పోలీసులు**



**వన్ టౌన్, మార్చి 10, మేజర్‌న్యూస్:** రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్షన్ తీగల నుండి వచ్చిన విద్యుత్ షాక్ కారణంగా గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన హార్బర్ ప్రాంతంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై హార్బర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు పాలూరి అప్పారావు (59) అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆయన తెలిపిన ప్రకారం, ఉదయం సుమారు 6.15 గంటల సమయంలో డ్యూటీలో ఉండగా వాకీటాకీ ద్వారా మాట్లాడుతున్న సమయంలో బేస్ సెట్‌లో అకస్మాత్తుగా పొగ రావడం గమనించాడు. అదే సమయంలో కేబిన్ ముందు ఉన్న రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్షన్ తీగల నుంచి స్పార్క్ రావడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో అనుమానం వచ్చి రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి పరిశీలించగా డి వై-1/316 నంబరు గల రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్షన్ పోలుకు సమీపంలో సుమారు 32 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన స్థితిలో పడి ఉన్నాడు. రైల్వే ఎలక్ట్రికల్ ట్రాక్షన్ తీగల్లో సుమారు 25,000 వోల్ట్ల విద్యుత్ ప్రవహిస్తుందని, వాటికి రెండు మూడు అడుగుల దూరంలో ఉన్నా షాక్ తగిలే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. మృతుడు మతిస్థిమితం సరిగా లేక ఎలక్ట్రికల్ పోలుపైకి ఎక్కే ప్రయత్నం చేయగా విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయి మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై హార్బర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతుడు వివరాలు ఎవరికైనా తెలిస్తే హార్బర్ పోలీసులకు తెలుయజేయలని కోరారు.

## దివ్యాంగ విద్యార్థుల సమగ్ర వివరాలను దృష్టి సాఫ్ట్వేర్ లో అప్డేట్ చేయండి

**- రాష్ట్ర పరిశీలకులు మహాలక్ష్మి నాయుడు**



**పద్మనాభం, మార్చి 10, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రెడ్డిపల్లి మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్య ప్రాజెక్టు దృష్టి రాష్ట్ర పరిశీలకులు బొడ్డు మహాలక్ష్మి నాయుడు, జిల్లా సహిత విద్య సమన్వయకర్త శ్రీమతి ఉప్పలపాటి నీరజ పర్యవేక్షించి దివ్యాంగ విద్యార్థుల వివరాలన్నింటినీ ఈనెల 13వ తేదీలోగా దృష్టి సాఫ్ట్వేర్ లో అప్డేట్ చేయాలని అన్నారు. దీనివలన దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం నుండి అన్ని రకాల సేవలు మరియు సదుపాయాలను కల్పించవచ్చని, విద్యా బోధనను కూడా డిజిటల్ లో సులభంగా బోధించవచ్చని అన్నారు. అలాగే పాఠశాల స్థాయి నుంచి జిల్లా మరియు రాష్ట్రస్థాయి అధికారులు దివ్యాంగ విద్యార్థులకు సేవలు మరియు సదుపాయాలు ఏ విధంగా అందుతున్నాయో, బోధనను ఎటువంటి బోధనా పద్ధతుల ద్వారా అందిస్తున్నారో సులభంగా పర్యవేక్షణ చేయవచ్చని అన్నారు. అలాగే రికార్డులు మరియు రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ దీక్షితులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్‌లో 'బీపీఎస్' బాగోతం

**- అక్రమ నిర్మాణాలే అధికారులకు అక్షయపాత్ర**
**- నిబంధనలకు విరుద్ధంగా బీపీఎస్ దరఖాస్తులు**
**- నిర్మాణాలు లేకుండానే తప్పుడు ఫొటోలు అప్‌లోడ్**
**- అక్రమ నిర్మాణాలకు అడ్డగోలు క్రమబద్ధీకరణ!**

**విశాఖపట్నం, ప్రత్యేక ప్రతినిధి, మార్చి 10, మేజర్‌న్యూస్:** మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ)లో టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమాల పుట్టగా మారింది. నిబంధనల అమలులో కఠినంగా ఉండాల్సిన అధికారులు.. కాసుల కక్కుర్తితో అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. తమ జేబులు నింపుకోవడమే లక్ష్యంగా చేలరేగిపోతున్నారు. తాజాగా 'బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్' (బీపీఎస్) అమలులో జరుగుతున్న బాగోతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని.. అధికారులు తమ అక్రమ సంపాదనకు ఒక బంగారు బాతులా మార్చుకున్నారు.

**- నిబంధనల ఉల్లంఘనే పెట్టుబడిగా..**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం.. 2025 ఆగస్టు 31వ తేదీలోపు నిర్మించిన, కనీసం స్లాబ్ పూర్తి చేసుకున్న అక్రమ కట్టడాలకు మాత్రమే బీపీఎస్ కింద క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం ఉంది. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉండి, కనీసం పునాదులు దాటని భవనాలను కూడా బీపీఎస్ పరిధిలోకి తెచ్చేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు మాస్టర్ ప్లాన్ వేశారు. స్లాబ్ వేయని భవనాలను వేసినట్లుగా చూపించే ఎత్తుగడకు తెరలేపారు. ఇందుకోసం అదే తరహా నిర్మాణాల ఫొటోలను తీసి వీటి స్థానంలో అప్‌లోడ్ చేసి బీపీఎస్ కింద రఖాస్తులు చేయిస్తున్నారు. నిబంధనల్లో ఉన్న వెసులుబాటును ఆసరాగా చేసుకుని, అక్రమాలకు చట్టబద్ధత కల్పిస్తూ లక్షలాది రూపాయలు వెనకేసుకుంటున్నారు.

**- ఎల్‌టీపీల అండతో ఫోటోల మాయాజాలం**

ఈ మొత్తం వ్యవహారంలో లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లు (ఎల్‌టీపీ) కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా పిలవబడే వీరు, క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలకు 'మేకప్' వేస్తున్నారు. బీపీఎస్ దరఖాస్తు సమయంలో భవనానికి సంబంధించిన ఫోటోలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇక్కడే అసలు మాయాజాలం మొదలవుతోంది. నిర్మాణంలో లేని స్లాబ్‌లను ఉన్నట్లు చూపించడానికి, అదే తరహాలో ఉన్న వేరే భవనాల ఫోటోలను తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. ఇందుకోసం ఒక్కో ఫ్లోర్‌కు రూ.పది వేలూ చొప్పున వసూలు చేస్తూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఈ ఫోటోల దందాను దిగ్విజయంగా నడిపిస్తున్నారు.

**- ఫ్లోరుకో రేటు.. ఫ్లాటుకో వాటా**

అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణలో టౌన్ ప్లానింగ్ అధికారులు బహిరంగంగానే వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక్కో అంతస్తు (ఫ్లోర్)కు రూ.లక్ష వరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక అపార్ట్‌మెంట్ల విషయానికొస్తే, ప్రతి ఫ్లాట్‌కు రూ.50 వేలు చొప్పున 'మామూళ్లు' అందుతున్నాయి. చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరిదిద్దాలని ప్రభుత్వం ఇచ్చిన మినహాయింపును వీరు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. స్లాబులు లేకపోయినా ఉన్నట్లుగా ఫొటోలు సృష్టించి, భవన యజమానుల నుండి భారీగా సొమ్ము పిండుకుంటున్నారు. మధురవాడ, పెందుర్తి వంటి శివారు ప్రాంతాల్లోనే కాకుండా, నగర నడిబొడ్డున కూడా ఈ అక్రమ దందా యథేచ్ఛగా సాగుతోంది.

**- అందరికీ వాటాలు?**

టౌన్ ప్లానింగ్ విభాగంలో కింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నతాధికారుల వరకు ఈ అక్రమ సంపాదనలో వాటాలు అందుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అందుకే ఏ ఒక్కరూ ఈ అక్రమాలను అడ్డుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అధికారుల అండదండలు ఉండటంతో అక్రమ నిర్మాణదారులు కూడా భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, బీపీఎస్ దరఖాస్తుల్లోని ఫోటోలను, వాస్తవ నిర్మాణాలను సరిపోల్చితే అధికారుల లీలలు బయటపడతాయని సామాన్య ప్రజలు కోరుతున్నారు.




# వైద్యుడు పై విచక్షణారహిత దాడి...!

**- దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేయాలి.. - కుటుంబ సభ్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తల డిమాండ్**



**పోలాకి, మార్చి 10, మేజర్‌న్యూస్:** పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణ అధికారి డాక్టర్ నల్లి రవికుమార్ పై మంగళవారం జరిగిన దాడి ఘటన వైద్య వర్గాలలో కలకలం రేపింది. విధుల్లో ఉన్న వైద్యాధికారి పై విచక్షణ రహితంగా దాడి జరగడం పట్ల వైద్య శాఖ సిబ్బంది విస్మయం చెందారు. విషయం దావానములా వ్యాప్తి చెందడంతో వైద్య వర్గాలలో కలకలం రేగింది. వృత్తినే దైవంగా భావిస్తూ, ప్రజా ఆరోగ్యం పట్ల శ్రద్ధతో వ్యవహరిస్తున్న రవికుమార్ కు మృధుస్వభావిగా, సౌమ్యుడిగా, వివాద రహితుడుగా పేరు ఉంది. అతనిపై దాడి ఘటన పట్ల వైద్యులు స్థానికులలో విస్మయము వ్యక్తం అయింది. వివరాలు పరిశీలిస్తే మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో పోలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్ల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి నల్లి రవికుమార్ తో పాటు, మరో వైద్యాధికారి విజయ్ కుమార్, పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు సుమారు 60 మంది సమావేశంలో పాల్గొని ఉన్నారు. ఆరోగ్య సేవలు అమలు, కార్యక్రమాల నిర్వహణ, పర్యవేక్షణ అంశాలపై చర్చ జరుగుతున్న సమయంలో ఆదాడ కమల అనే ఏఎన్ఎం ఆరోగ్య విస్తరణ అధికారి నల్లి రవికుమార్ పట్ల దురుసుగా ప్రవర్తించి, దుర్భాషలు మాట్లాడినట్లు ఈ ఘటనతో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొందని, ఆ సమయంలో ఆమె తన భర్త కరిమి శ్రీనివాసరావుకు సమాచారం ఇవ్వడంతో ఆయన కొంతమందిని తీసుకొచ్చి, ఆరోగ్య విస్తరణ అధికారి నల్లి రవికుమార్ పై దాడికి పాల్పడేందుకు ప్రయత్నించగా కొంతమంది అడ్డుకున్నట్లు, కరిమి శ్రీనివాసరావు వారిని తోసివేసి వైద్యుడు పై విచక్షణారహితంగా దాడి చేసి, బలమైన గాయాలు ఏర్పాటు చేయడమే కాకుండా, షర్ట్ కూడా చింపివేసి, భయభ్రాంతులకు గురిచేసి అక్కడ నుంచి వెళ్లిపోయినట్లు సమావేశంలో పాల్గొన్న వారు తెలియజేశారు. గాయాలనుంచి కోరుకున్న రవికుమార్ స్థానిక పోలీస్ స్టేషన్కు చేరుకొని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య శాఖ సిబ్బంది, వైద్యులు, సిఐటియు ప్రతినిధులు, డాక్టర్ రవి కుమార్ కుటుంబ సభ్యులు పోలాకి పోలీస్ స్టేషన్ కు చేరుకొని రవికుమార్ కు మద్దతుగా నినాదాలు చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, ఒక వైద్యాధికారిపై దాడికి పాల్పడడం క్షమించరాని నేరమని, వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పోలీసులు కేసును నీరుగారిచే ప్రయత్నం చేయవద్దని, ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్సై రంజిత్ ఆందోళన చేస్తున్న వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కేసు నమోదు చేశామని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డాక్టర్ నల్లి రవికుమార్ మాట్లాడుతూ : తనపై దాడికి పాల్పడ్డ వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని, ఒక వైద్యాధికారిని విధులు నిర్వహిస్తున్న సమయంలో దాడికి పాల్పడడం క్షమించరాని నేరమని, అధికారుల కే రక్షణ లేకపోతే, మిగతా సిబ్బందికి రక్షణ ఎక్కడ లభిస్తుందని, అధికారులు, పోలీసులు తనకు న్యాయం చేయాలని, వెంటనే చర్యలు చేపట్టాలని రవికుమార్ డిమాండ్ చేశారు. దాడి ఘటన పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు రవికుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## ఘనంగా అరసవిల్లిలో పంచాంగ ఆవిష్కరణ



**అరసవల్లి మార్చ్ 10 మేజర్ న్యూస్ :** అరసవల్లి లో గల శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం ప్రాంగణం లో మంగళవారం ఉదయం నూతన సంవత్సరానికి సంబంధించిన శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగంనుశ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొండు శంకర్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను నిలబెట్టే ముఖ్యమైన గ్రంథాలలో పంచాంగం ఒకటని పేర్కొన్నారు. మన దైనందిన జీవన విధానంలో పంచాంగానికి విశేష ప్రాధాన్యం ఉందని తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగాన్ని ఆవిష్కరించడం ఆనందదాయకమని, ప్రజలు కొత్త సంవత్సరాన్ని సుఖసంతోషాలతో ఆహ్వానించాలని ఆకాంక్షించారు. ఆలయాల్లో జరిగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ధార్మిక భావాలను మరింత బలపరుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్ శర్మ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పంచాంగాన్ని ఆవిష్కరించడం ఆలయ సంప్రదాయంగా కొనసాగుతోందని చెప్పారు. పంచాంగంలో సంవత్సరానికి సంబంధించిన గ్రహగతులు, పర్వదినాలు, శుభ ముహూర్తాలు వంటి వివరాలు ఉంటాయని వివరించారు.అనంతరం ఎమ్మెల్యే గొండు శంకర్ స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అందించిన తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. తరువాత ఆలయ ప్రాంగణంలోని కోనేరును సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఆలయ ఈవో

## పోస్టాఫీస్ తరలింపు పై కలెక్టర్ కు పిర్యాదు



**కొత్తూరు, మార్చి 10, (మేజర్‌న్యూస్ )** :కొత్తూరు మండలం నేరడి పోస్టాఫీస్ తరలింపు పై దేశం నేత గెడ్డవలస కమలాకారరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. గత నాలుగు దశాబ్దాల క్రితం నుండి నేరడి పేరుతో మెట్టూరు లో పోస్టాఫీసునుండే ప్రజలకు పోస్టల్ సేవలు అందిస్తున్నారని ఒక మండల నేత మెట్టూరు ప్రజలు మనోభావాలు దెబ్బతీసే విధంగా పనిచేసి మెట్టూరు నుండి నేరడి కి పోస్టల్ కార్యాలయం తరలించారని కమలాకరరావు ఆరోపించారు. సుమారు ఎనిమిది వందల ఖాతా లతో విజయవంతం గా నడుస్తున్న పోస్టల్ కార్యాలయం సుమారు యాభై ఇండ్లు గల నేరడి కి తరలించడం అన్యాయమని ఆయన అన్నారు. గ్రామస్తులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తరలించడం అనాలోచిత చర్య అని అన్నారు.మెట్టూరు లో పోస్టల్ కార్యాలయం ఉంటే ఈ పోస్టాఫీసు పరిది లో గ్రామాలకు అందుబాటులో ఉంటుందని , నేరడికి తరలించడం వలన ప్రజలకు పోస్టల్ సేవలు ఎండమావి గా మిగిలి పోతాయని అన్నారు. కలెక్టర్ కు పిర్యాదు చేసిన వారిలో గేదెల చంద్రమౌళి , గెల్లంకి మాధవరావు , అన్నెపు రమేష్ రాజా దుక్క భైరాగి గ్రామస్తులు పాల్గొన్నారు.

## 12న వైఎస్ఆర్సిపి 15వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి-




**ధర్మాన కృష్ణదాస్ పిలుపు**

**శ్రీకాకుళం, మార్చి 10, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15 వసంతాలు పూర్తి చేసుకుని 16వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా.. ఈ నెల 12న (గురువారం) జిల్లావ్యాప్తంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పండుగలా నిర్వహించాలని మాజీ ఉపముఖ్యమంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గడిచిన 15 ఏళ్లలో పార్టీ ఎన్నో సవాళ్లను అధిగమించిందని, వైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో చెరగని ముద్ర వేసిందని కృష్ణదాస్ పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న అప్రజాస్వామిక విధానాలు, కార్యకర్తలపై జరుగుతున్న అక్రమ దాడులను ఎదుర్కొంటూ ప్రజాస్వామ్యబద్ధంగా పార్టీ పోరాటం చేస్తోందని వివరించారు. ఈ తరుణంలో ఆవిర్భావ దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామం, వార్డు, మండల మరియు నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ జెండాలను పెద్ద ఎత్తున ఎగురవేయాలి. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు రంగులు వేసి, పూలమాలలతో ఘనంగా నివాళులర్పించాలి. పండుగ వాతావరణంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చేరువ కావాలి.నియోజకవర్గాల వారీగా జరిగే ఈ వేడుకల వివరాలతో కేంద్ర కార్యాలయానికి పంపాలని ఆయన కోరారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్టీ ముఖ్య నేతలు సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ధర్మాన కృష్ణదాస్ స్పష్టం చేశారు.

## పరీక్షలు బాగా రాసి మంచి పేరును సంపాదించుకోవాలి

**- వైసిపి నాయకులు పిన్నింటి సాయికుమార్**



**రణస్థలం, మార్చి 10, మేజర్ న్యూస్** :రణస్థలం మండలం పాతర్లపల్లి గ్రామం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల కు సంబంధించిన కిట్స్ ను అందజేసిన శ్రీకాకుళం నియోజకవర్గం అసెంబ్లీ పరిశీలకులు, ఎచ్చెర్ల నియోజకవర్గం వైసీపీ నాయకులు పిన్నింటి సాయికుమార్ అందజేశారు. పాతర్లపల్లి గ్రామం లో జడ్పీపి హెచ్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న 91 మంది విద్యార్థులకు, ఫ్లాంక్ , రెండు పెన్నులు, రెండు పెన్సిల్ లు, ఒక స్కేల్, షార్ప్నర్, ఏరేసిర్ లను వైసిపి నాయకులు పిన్నింటి సాయికుమార్ ఇవ్వడం జరిగింది. రానున్న 10వ తరగతి పరీక్షలో విద్యార్థులు అందరూ మంచి ఉత్తీర్ణత తో మార్కులు సాధించి మీరు చదువుకున్న పాఠశాల కు మీ తల్లి తండ్రి లకు మంచి పేరు తీసుకురావాలని మీరు ఉన్నతమైన చదువులు చదవాలని కోరారు.




## నేడు ఎమ్మెల్యే విజయ చంద్ర చేతుల మీద బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**సీతానగరం మార్చి 10 మేజర్ న్యూస్ :** నేడు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేతుల మీద గాదెల వలస నుండి ఏగోటు వలస రోడ్డు పనులు ప్రారంభిస్తున్నట్లు టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రైతు వేణుగోపాల్ నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీ పెద్దలకు అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి ముఖ్య నాయకులు అందరికీ ఎన్నో ఏళ్ల నుంచి అసౌకర్యంగా ఉన్న గాదెల వలస నుండి ఏగోటు వలస రోడ్డు ప్రజల సౌకర్యార్థం మంజూరు చేయించి నేడు ఉదయం 10 గంటలకు శాసన సభ్యులు విజయ చంద్ర సౌజన్యంతో ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుంది కనుక మండలంలో ఉన్న ముఖ్య నాయకులందరూ గాదెల వలస హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### ప్రజారోగ్యం దృష్ట్యా మెరుగైన ఆరోగ్య అంశాలపై

## అవగాహన కల్పించాలి




**మక్కువ/ సీతా నగరం, మార్చి10 (మేజర్ న్యూస్) :** ప్రజారోగ్యం దృష్ట్యా మెరుగైన ఆరోగ్య అంశాలపై అవగాహన పెంపొందించాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహన రావు సూచించారు. మక్కువ, సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన ఆశాడే కార్యక్రమాల్లో మంగళవారం ఆయన పాల్గొన్నారు. పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపి సచివాలయాలు వారీగా నివేదికలు పరిశీలించారు. ముఖ్యంగా ఎన్సీడీ సర్వే చేపడుతున్న తీరు, నిర్ణీత లక్ష్యాలను ఏ మేరకు చేరుకున్నారు పరిశించారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షణ చేస్తూ, ఆరోగ్య వివరాలను ప్రతి నెలా నమోదు చేయాలని ఆదేశించారు. క్యాన్సర్ లక్షణాలను సకాలంలో గుర్తించి తుది నిర్ధారణకు ఆంకాలజి విభాగానికి పంపించాలన్నారు. జీవనశైలి వ్యాధులు బిపి, షుగరు, క్యాన్సర్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులుకు గురికాకుండా మెరుగైన ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. వేసవి జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని ఆరోగ్యకేంద్రాల్లో ఓఆర్ఎస్, ఐ.వి ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచాలన్నారు. కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బాలికల్లో రక్తహీనత,పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలు, సరైన వివాహ వయస్సు పై అవగాహన కల్పించాలన్నారు. ఆర్.బిఎస్.కె స్క్రీనింగ్ పూర్తి చేసి గుర్తించిన 4డి లకు చికిత్సా, ఆరోగ్య పర్యవేక్షణ జరిగేలా చూడాలన్నారు. గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఏ చిన్న రోగ లక్షణాన్ని గుర్తించినా వైద్య సిబ్బంది సత్వరమే స్పందించి తగు చికిత్స అందించాలన్నారు. ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికల పురోగతికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా పి. ఉషారాణి, డా. ఎల్. శివాజీ నాయుడు డా.వి.సాయితేజ ఆరోగ్య పర్యవేక్షకులు రవణమ్మ, భవాని, రత్నం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ జోగింపేటలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం



**సీతానగరం మార్చి 10 (మేజర్ న్యూస్) :** 2026-27 విద్యా సంవత్సరానికి గాను జోగింపేట కస్తూర్బా గాంధీ బాలికల (కేజీబీవీ) విశ్వ విద్యాలయంలో బాలికల విద్యార్థుల నుండి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జొన్నాడ సంధ్య తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ఆరవ తరగతిలో 40 సీట్లు. ఇంటర్ మొదటి సంవత్సరానికి బైపిసి గ్రూపులో 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని. మార్చి 12వ తేదీ నుండి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని ఆధునిక సదుపాయాలతో కూడిన హాస్టల్ వసతి 24 గంటల భద్రత విశాలమైన తరగతులు మూడు పూటల పౌష్టికాహారం ఉచిత పాఠ్యపుస్తకాలు. నోట్ బుక్స్ యూనిఫామ్‌లు ప్రభుత్వ అందించడం జరుగుతుందని అదనంగా సోలార్ వాటర్ తో వేడి నీటి సదుపాయం కంప్యూటర్ ల్యాబ్. సైన్స్ ల్యాబ్. 24 గంటల భద్రత సౌకర్యాలు కూడా అందుబాటులో ఉన్నాయని. అర్హత కలిగిన విద్యార్థులు సమయానికి దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అలాగే దరఖాస్తు చేసుకునేటప్పుడు ఎటువంటి సందేహాలున్న నేరుగా పాఠశాల సమయంలో వచ్చి సిబ్బందిని కలవాలని ఆమె సూచించారు.

## తోటపల్లి కాలువ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



**సీతానగరం మార్చి 10 మేజర్ న్యూస్ :** మండలం లక్ష్మీపురం గ్రామ సమీపంలో తోటపల్లి కాలువ పనులు మంగళవారం పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర పరిశీలించారు. తోటపల్లి కాలువ అధికారులతో మాట్లాడుతూ ఈ పనులు పై ఆరా తీశారు. అలాగే నదులు అనుసంధానం, నీరు కాలువలో ఎక్కువైనప్పుడు కాలువ నీరు సువర్ణముఖి నది వెళ్ళడానికి కాలువ ఏర్పాటు చేశారు.ఆ పనులను పరిశీలించారు పొలములోకి వెళ్లే గోర్జి మధ్యలో ఈ కాలువ రావడంతో పొలంలోకి వెళ్ళడానికి అక్కడ ఉన్న రైతులు రాకపోకలు జరగడానికి వ్యవసాయ పనులు చేయడానికి వంతేన కావాలాని ఎమ్మెల్యేను రైతులు కోరారు. డిఈతో మాట్లాడి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వంకు రైతులు వెన్నుముక ఇటువంటి అడ్డు ఆటంకం లేకుండా ప్రభుత్వం పనులు జరపాలని తెలిపారు. రైతులందరూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### - జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**పార్వతీపురం, మార్చి 10 (మేజర్ న్యూస్) :** ప్రజలకు అందుతున్న వైద్య సేవల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి వైద్య సిబ్బందిని హెచ్చరించారు. జియ్యమ్మవలస మండలంలోని రామభద్రపురం మరియు కొమరాడ మండలంలోని మాదలింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జేసీ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలనను పాటించాలని, విధులకు గైర్హాజరు అయితే చర్యలు తప్పవని అన్నారు. ఆసుపత్రిలో సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేయాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నమోదు, శిశు మరణాల నివారణ చర్యలు మరియు వ్యాక్సినేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసు పత్రి ప్రాంగణం, వార్డులు మరియు పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జేసీ హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, సంబంధిత మండల తహశీల్దార్లు, వైద్యాధికారులు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏడవ వారం అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తజనం





**మక్కువ, మార్చి 10 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత శ్రీ పోలమాంబ అమ్మవారి ఏడవ మంగళవారం కూడా అమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఆరవ మంగళవారం చంద్ర గ్రహణం కారణంగా ఆలయం మూసివేయడంతో ఏడవ మంగళవారం భక్తులు అమ్మ దర్శనానికి బారులు తీరారు. పవిత్ర గోముఖీ నదిలో స్నానమాచరించి తలనీలాలు సమర్పించి, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ముడుపులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ నైదాన చిన తిరుపతి, తగు ఏర్పాట్లు చేపట్టారు. ఎండలు తీవ్రతను దృష్టి ఉంచుకొని తాగునీటి సదుపాయం కల్పించిరి. సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రామకృష్ణ, మక్కువ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటరమణ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎడవ మంగళవారం సందర్భంగా నైమిశారణ్య పీఠాధిపతి, హిందూ ధార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతిచే శ్రీ దేవి భాగవతం గూర్చి ప్రవచనం కార్యక్రమం దేవదాయ శాఖ ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రవచనాలు విని తరించారు.

# నెల్లిమర్ల ఎక్సైజ్ స్టేషన్‌లో 'కాసు' తిరకాసు

## – డబ్బులిస్తే చాలు.. కేసులన్నీ మాయం! – సిండికేట్ హవా – గొలుసు దుకాణాల జాతర




**నెల్లిమర్ల, మార్చి 10 (మేజర్ న్యూస్) :** చట్టాన్ని రక్షించాల్సిన ఎక్సైజ్ శాఖ నెల్లిమర్లలో మాత్రం అక్రమార్కులకు రక్షణ కవచంగా మారుతోంది. ఇక్కడ అన్నీ "కాసుల" మయమే. చేతులు తడిపితే చాలు, ఎంతటి నేరమైనా నీరుగారిపోతోంది. కేసుల నమోదులో అధికారులు ప్రదర్శిస్తున్న 'తిరకాసు' రాజకీయాలు ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. డబ్బులిస్తే.. అంతా మనవారే అన్న చందంగా ఇక్కడ వ్యవహారం నడుస్తోంది. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం సిండికేట్లు, నాటుసారా తయారీదారుల పట్ల అధికారులు చూపిస్తున్న ప్రేమాభిమానాల వెనుక భారీ స్థాయిలో నగదు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ మద్యం రవాణా చేస్తూ పట్టుబడిన వారితో అధికారులు స్టేషన్లోనే బేరసారాలకు దిగుతున్నారనే విమర్శలు ఉన్నాయి. కేసు తీవ్రతను బట్టి కాకుండా, ఇచ్చే 'మామూళ్ల'ను బట్టి సెక్షన్లు మారుతున్నాయి. జైలుకు వెళ్లాల్సిన వారిని స్టేషన్ బెయిల్‌తో పంపించేలా 'సెటిల్మెంట్లు' జరుగుతున్నాయి.

**తూతూ మంత్రంగా దాడులు :** లోపాయికారీ ఒప్పందాలు పైఅధికారుల నుంచి ఒత్తిడి వచ్చినప్పుడు లేదా నెలవారీ టార్గెట్లు పూర్తి చేయాల్సి వచ్చినప్పుడు మాత్రమే ఇక్కడ దాడులు జరుగుతున్నాయి. దాడులు చేసే ముందే సిండికేట్ సభ్యులకు సమాచారం అందుతోంది. దీంతో వారు మద్యం నిల్వలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. భారీగా మద్యం పట్టుబడినా, రికార్డుల్లో మాత్రం కేవలం కొన్ని సీసాలు మాత్రమే చూపిస్తూ మిగిలిన స్టాక్‌ను మాయం చేస్తున్నారనేది బహిరంగ రహస్యం. ప్రధాన సూత్రధారులను వదిలేసి, కేవలం కూలీలను లేదా బడుగులను పట్టుకుని కేసుల సంఖ్యను పెంచుకుంటున్నారు.

**మద్యం దుకాణాల చుట్టూ 'గొలుసు' విలయం :** నెల్లిమర్ల పట్టణంతో పాటు రూరల్ మండలం, గుర్ల మండలంలో 11 అధికారిక మద్యం షాపులు ఉన్నాయి. మద్యం దుకాణాల చుట్టూ అన్నీ గొలుసు దుకాణాలే దర్శనమిస్తున్నాయి. అధికారికంగా ఒక్క పర్మిట్ రూమ్ ఉంటే, అనధికారికంగా పది సెంటర్లలో మద్యం విక్రయాలు సాగుతున్నాయి. ఈ గొలుసు దుకాణాల వెనుక ఉన్న బడా బాబుల నుంచి ఎక్సైజ్ అధికారులకు నెలవారీగా భారీ మొత్తంలో మామూళ్లు అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అందుకే అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెల్లిమర్ల ఎక్సైజ్ స్టేషన్‌లో జరుగుతున్న ఈ 'కాసు' తిరకాసు వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని, స్టేషన్లో నమోదైన పాత కేసుల రికార్డులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. సిండికేట్లతో సంబంధాలు ఉన్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిష్పక్షపాతంగా దాడులు నిర్వహించి, బెల్టుషాపులను శాశ్వతంగా తొలగించాలని కోరుతున్నారు. దీనిపై ఎక్సైజ్ సిఐ వెంకటరావుని వివరణ కోరగా గత ఏడాది బెల్టుషాపులపై దాడులు నిర్వహించి 72 మందిపై కేసులు నమోదు చేశామని చెప్పారు. అలాగే నాటుసారా తయారీపై నిఘా పెట్టామన్నారు.

# హెచ్ఐవి అనేది వ్యాధి కాదు



**బొబ్బిలి, మార్చి 10 (మేజర్ న్యూస్) :** మనలో పోరాట పటిమను నేర్పే ఒక ఆయుధం మనం ఎంత జాగర్తగా ఉంటే మనం అంత కాలం జీవించగలం అనే సత్యాన్ని చాటి చెప్పేందుకు ఉద్భవించిందే హెచ్ఐవి. ఈ మేరకు రెడ్డి రాజగోపాల నాయుడు అభిమాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్, అమెరికా వారి సహకారంతో 25 మంది హెచ్ఐవి బాధితులకు మంగళవారం పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయుట జరిగినది. స్థానిక అభిమాని ప్రాంతీయ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో అభిమాని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి రాజగోపాల నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, విజయనగరం జిల్లా లింక్డ్ వర్కర్స్ స్కీమ్ జిల్లా మేనేజర్ శ్రీ అప్పల నాయుడు ఇతర సిబ్బంది పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి బాధితుల్లో సహృదయ ఫౌండేషన్ వారి సహకారంతో వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఆహార కిట్లను పంపిణీ చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనిన బాధితులు అభిమాని ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

# రైతులు ఈ పంటలను నమోదు చేసుకోవాలి

## వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు రామారావు వెల్లడి



**పూసపాటిరేగ, మార్చి 10 (మేజర్ న్యూస్) :** పంటల నమోదు కార్యక్రమంతో పాటు ఈ కేవైసీని రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు రామారావు స్పష్టం చేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని కుమిలి గ్రామంలో రైతులకు ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెడి రామారావు మాట్లాడుతూ కార్యక్రమాల్లో భాగంగా పంట సామాజిక తనిఖీ కొరకు ముసాయిదా జాబితా గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యవసాయ రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని అలా చేయించుకున్న రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని, అలా ఈ కేవైసీ చేయించుకున్నారు. రైతులకు మాత్రమే ప్రభుత్వం ద్వారా మొక్కజొన్న కొనుగోలు జరుగుతుందని తెలిపారు. మార్చ్ 15 తేదీలోగా పంట నమోదు చేయించుకున్న రైతులందరూ ఈ పంట జాబితా సరిచూసుకొని ఏమైనా తప్పులు ఉన్న ఎడల మార్పులు చేసుకోవచ్చని తెలిపారు. అదే విధంగా నవధాన్యాలు సాగుని ప్రోత్సహించాలని, దాని వలన భూమి సారం పెరుగుతుందని తెలిపారు. అర్హులైన రైతులకు భూసార పరీక్ష ఫలితాల పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ నాగభూషణం, మండల వ్యవసాయ అధికారి నీలిమ, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ వసుంధర




**బొబ్బిలి, మార్చి 10 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి మండలం, కమ్మవలస పంచాయతీలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పనులను సర్పంచ్ పిల్లా వసుంధర మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు వస్తున్న ప్రతి ఒక్కరూ నిర్దేశించిన సమయానికి వచ్చి అటెండెన్స్ వేసుకోవాలని, అలాగే ఉపాధి హామీ పనికి వచ్చే ప్రతీ ఒక్కరికీ మస్టర్ వేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం నిర్వఇశీచ్చిన రోజు వారి ప్రకారం మస్టర్ పడే విధంగా పనులు చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు చూచిశీచారు. అలాగే ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా 60 సంవత్సరాలు దాటిన వృద్ధులను టెశీట్లు క్రింద, చెట్లు క్రింద పనిచేసే విధంగా చూసే బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్ చూసుకోవాలి, మంచి త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. అనంతరం మస్టర్‌లను పరిశీలించి ఎక్కడా అవకతవకలు జరగకుండా చూడాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా

## – అర్హులైన బాలికలు తప్పనిసరిగా వేయించుకోవాలి – ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వెల్లడి




**పూసపాటిరేగ, మార్చి 10 (మేజర్ న్యూస్) :** గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణలో భాగంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని పూసపాటిరేగ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మంగళవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలు హెచ్‌పీవీ టీకా తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. ఈ టీకా గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ టీకా సురక్షితం అని టీకాపై ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకా వేయించాలని కోరారు. వైద్యాధికారులు డాక్టర్ ప్రమీలాదేవి, డాక్టర్ కృష్ణ చైతన్య, యు.విన్. జిల్లా కోఆర్డినేటర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అర్హులైన బాలికలను గుర్తించి అన్ని నియమ నిబంధనలకు అనుగుణంగా టీకా వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం మూడు నెలలపాటు కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అధికారిని ఎం రాధిక, స్థానిక జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సౌభాగ్య లక్ష్మి, స్థానిక సర్పంచ్ సీతారాం, సర్పంచులు పిన్నింటి కుమార్, గణేష్, శ్రీరామూర్తి, మండల జనసేన నాయకులు, శ్రీనివాస్, జమరాజు, జలపారి శివ, రమేష్, సర్పంచ్ సీతారాం, స్థానిక పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వేదమణి, హెల్త్ సూపర్వైజర్లు ఉమాపతి, నానమ్మ, ఆరోగ్య సహాయకులు ఆర్.వి.రమణ, ఏఎన్ఎం గౌతమి, పద్మ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా వర్కర్లు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్-జీ.రామ్.జీ పోస్టర్ విడుదల



బాడంగి, మార్చి 10 (మేజర్ న్యూస్) : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకానికి సంబంధించిన "వికసిత్ భారత్-జీ.రామ్.జీ" పేరు మార్పు పోస్టర్ విడుదల కార్యక్రమాన్ని మంగళవారం బాడంగి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో ఎస్.రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వై. లక్ష్మి, వైస్ ఎంపీపీ పాలవలస గౌరు కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ప్రతి వేతనదారునికి సంవత్సరానికి 125 రోజులపాటు ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్మికులు చేసిన పనికి సంబంధించిన వేతనాలను పని పూర్తయిన 15 రోజులలోపు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఇంకా జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసిన వారికి 15 రోజుల్లోగా కార్డు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, నిర్దిష్ట గడువులో ఇవ్వలేకపోతే నిరుద్యోగ భృతి చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యజ్జల లక్ష్మి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పాలవలస గౌరు, ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీలత, ఉపాధి హామీ ఏపీఓ కె.సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## కారుణ్య చీఫ్ ట్రస్టీకి ఘన సత్కారం



**బొబ్బిలి, మార్చి 10: మేజర్ న్యూస్ :** ప్రముఖ సామాజిక సేవా సంస్థ ,బీదలకు, పేదలకు, నిస్సహాయులకు ,అనారోగ్య పీడితులకు ఆత్మీయ నేస్తంగా సేవలందిస్తు ఉన్నన్న కారుణ్యఫౌండషన్ చీఫ్ ట్రస్టీ పివిఎ మెర్సీ బాయ్ ఘన సత్కారం పొందారు. మంగళవారం స్థానిక కారుణ్య కార్యాలయంలో చైల్డ్ ఫండ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ లింక్డ్ వర్కర్స్ సిబ్బంది హేమ, నిర్మల, విజయ, షర్మిల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులకు అనేక పర్యాయాలు పౌషికాహారం అందించటంలో ఆర్థిక సహకారాన్ని అందిస్తూ హెచ్ఐవి నియంత్రణకు చైల్డ్ ఫండ్ ఇండియాకు సహకారం అందిస్తున్న కారుణ్య సంస్థ చీఫ్ ట్రస్టీ మెర్సీ బాయ్‌ని మహిళా దినోత్సవ నేపథ్యంలో సత్కారం చేస్తున్నామన్నారు. హెచ్ఐవి బాధితులకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. వారితో పాటు శ్రీదేవి, సత్యవతి, మణి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతర కృషి

**- 2027 నాటికి రామతీర్థసాగర్ ప్రాజెక్టు పూర్తికి చర్యలు**

**- కుమిలి ఆర్అండ్బి రహదారుల మరమ్మత్తుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి వెల్లడి**





**పూసపాటిరేగ, మార్చి 10 (మేజర్ న్యూస్) :** నెల్లిమర్ల నియో జకవర్గం ఆడపడుచుగా నియో జకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన ముం దున్న లక్ష్యమని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. చోడమ్మ అగ్రహారం జాతీయ రహదారి నుంచి కుమిలి మీదగా జమ్ము వరకు ఆర్ అండ్ బి రహదారి మరమత్తు పనులకు రూ.3.90 కోట్ల వ్యయంతో మంజూరు అయిన పనులకు ఎమ్మెల్యే మాధవి నాయకులు అధికారులతో కలిసి భూమి పూజ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ నిలిమార్లు నియోజకవర్గం మొదటి మహిళా ఎమ్మెల్యేగా నియోజకవర్గ ఆడపడుచుగా అవకాశం కల్పించినందుకు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన ముందున్న లక్ష్యం అన్నారు. గత 20 నెలలుగా ఎమ్మెల్యే పద్యాలు చేపట్టాక రామ తీర్థ సాగర్ పనుల పురోగతితో పాటు, నిలిచిపోయిన జలజీవన్ మిషన్ శుద్ధ జలాల కోసం శాసనసభలో ప్రశ్నిస్తూనే ఉన్నానని, ఫలితంగా రామతీర్థసాగర్ పనులకు మోక్షం లభించిన విషయాన్ని ఎమ్మెల్యే మాధవి గుర్తు చేశారు. 2027 నాటికి రామతీర్థసాగర్ పనులు పూర్తయి సాగునీరుతో పాటు తాగునీరు కూడా అందుతాయన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. తీర ప్రాంత గ్రామాలలో పరిశ్రమలు ఉన్నప్పటికీ పరిశ్రమల పరిధిలో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు లభించకపోవడంతో ఈ విషయాన్ని కూడా శాసనసభలో సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, యువత కూడా పరిశ్రమలలో ఉపాధి కలుగుతుందన్న ఆశాభావాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. అవినీతి రహిత పాలన కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని పారదర్శకంగా నిరుపేదలకు ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ దల్లి ముత్యాల రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు లోపం ప్రసాద్, ఎంపీడీవో రాధిక, తాసిల్దార్ రమణ, కూటమి నాయకులు దల్లి గౌతమ్ రెడ్డి, వెంకటరావు, జలపారి శివ, శ్రీనివాసరావు, జమరాజు తదితరులు పాల్గొన్నారు.

# వోల్టా చట్టం ఉల్లంఘనపై ఎమ్మెల్యే ఆగ్రహం

**- అధికారుల తీరుపై కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడి**





**పూసపాటిరేగ, మార్చి 10, మేజర్ న్యూస్ :** వోల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తూ కుమిలిలో యదేచ్చగా వృక్ష సంపదను నరికి వేయడంపై ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని కుమిలి ఆర్ అండ్ బి రహదారి పునరుద్ధరణ పనులకు శంకుస్థాపనకు విచ్చేసిన ఎమ్మెల్యే మాధవి పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు తో పాటు తాసిల్దార్ ఎన్.వి.రమణ పై మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలల కిందట కుమిలి ఎస్సీ, బీసీ వసతి గృహాల సముదాయాల్లో 35 ఏళ్ల కిందట నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా పెరగడంతో పంచాయతీ కార్యదర్శి తో పాటు కొందరు గ్రామ పెద్దల ప్రమేయంతో టేకు, నీలగిరి, నేరేడు చెట్లను నరికి వేసే విధంగా చర్యలు చేపట్టడమే కాకుండా వాటిని బహిరంగ వేలం వేయకుండానే బొలెరో వ్యాన్లు తరలించారు. కనీసం నరికిన విలువైన వృక్ష సంపదను బహిరంగ వేలం వేయాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. దీనితో కుమిలి గ్రామానికి చెందిన కూటమి నాయకుడు కలెక్టరేట్లో గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడమే కాకుండా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దృష్టికి కూడా తీసుకువెళ్లారు. అంతేకాకుండా ఇదే విషయమై మండల పరిషత్తు ఉప ఎంపీడీవో తో పాటు తాసిల్దార్ రమణ కూడా గౌతంరెడ్డి ఫిర్యాదు చేశారు. దీనితో తాసిల్దార్ రమణ పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు తనకు లెటర్ పెట్టడం వాస్తవమేనని కానీ అందులో తాను ఇటువంటి అనుమతులు ఇవ్వకుండా అటవీశాఖ అనుమతులు పొందాలని లెటర్లో రాతపూర్వకంగా పేర్కొన్నట్లు ఫిర్యాదుదారుడు గౌతమ్ రెడ్డికి తాసిల్దార్ స్పష్టం చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ కట్టు తీశాక అనుమతులు పొందకుండానే పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు కొందరు గ్రామ పెద్దలతో కలిసి చెట్లు నరికి వేయడంతో వాల్టా చట్టానికి పాతర వేసినట్లు అయ్యింది. దీనితో కుమిలి అధికారి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దృష్టికి కూటమి నాయకుడు గౌతమ్ రెడ్డి మరోసారి ఫిర్యాదు చేయగా ఎమ్మెల్యే ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తాసిల్దార్ తీరును ఎమ్మెల్యే తప్పు పెట్టారు. అదే విధంగా జనసేన జిల్లా నేత లోకం ప్రసాద్ కూడా పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు పై కన్నెర్ర చేశారు. వోల్టా చట్టాన్ని ధిక్కరించి చెట్లు నరికి వేయడం నేరము అనిపించలేదా అని పంచాయతీ కార్యదర్శి పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నిబంధనలు పట్టవా అంటూనే వైసీపీకి అనుకూలంగా పనిచేయడమే నీ అజెండా అంటూ పంచాయతీ కార్యదర్శి తీరును ప్రసాదు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. దీనిపై తాసిల్దారు సీరియస్‌గా తీసుకోకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానంటూ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఘాటుగా హెచ్చరించారు.

## మారుమూల గ్రామాలకు రహదారుల సౌకర్యం : నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి



**భోగాపురం, మార్చి 10 (మేజర్ న్యూస్) :** నెల్లిమర్ల నియోజకవర్గంలో మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం రహదారి సౌకర్యం కల్పించడమే తమ ప్రధాన చేయమని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవి తెలిపారు. భోగాపురం ముక్కాం రభ రహదారి మరమ్మతు పనులకు ముంజేరు ప్రధాన రహదారిలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ప్రధానంగా నియోజకవర్గంలో ఎన్నో ఏళ్ల కల నెరవేరేలా అగ్నిమాపక కేంద్రం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, 2027 నాటికి రామతీర్థసాగర్ పనులు పూర్తి చేస్తామని, ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలకు అవసరమైన రహదారులను పూర్తి చేయగలిగామని గుర్తు చేశారు. అభివృద్ధికి మారుపేరుగా నెల్లిమర్ల నియోజకవర్గాన్ని తయారు చేస్తామని మిరాకిల్ సాఫ్ట్వేర్ సీఈవో, ఎమ్మెల్యే భర్త లోకం ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ, పార్టీ సీనియర్ నాయకులు మట్ట అయ్యప్పరెడ్డి, పిడుగు జోగారావు, చెల్లి బోయిన రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రార్థించండి : ఖలీల్ బాబు

**- ఖాదర్ వలి మహాత్మ దర్బార్‌లో 20వ రోజు రంజాన్ ఇఫ్తార్ విందు**



**విజయనగరం టౌన్, మార్చ్ 20 (మేజర్ న్యూస్) :** పట్టణంలోని బాబామెట్ట హుజూర్ హజరత్ ఖాదర్ వలి మహాత్మ దర్బార్‌లో మంగళవారం సాయంత్రం 20వ రోజు ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. సూఫీ అభిషిక్తులు, ఖాదర్ వలి దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ (ఖలీల్ బాబు) తన చేతుల మీదుగా రంజాన్ ఉపవాస దీక్షలకు ఇఫ్తార్ విందును అందించారు. వారితో పాటు స్థానిక ప్రజలకి కూడా అన్న సమారాధన నిర్వహించారు. దీంతో ఖాదర్ బాబా దర్బార్ పవిత్ర రంజాన్ పర్వదినాలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పశ్చిమాసియాలో యుద్ధం ప్రభావం ప్రపంచ దేశాలపై పడుతోందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి కోసం ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లిం సోదరులతో పాటూ ప్రతీ ఒక్కరూ భగవంతునికి ప్రార్థనలు చేయాలని ఖలీల్ బాబు విజ్ఞప్తి చేశారు. సాటి మనుషుల పట్ల ప్రతీ ఒక్కరూ జాలి, దయ, కరుణ, మానవత్వం కలిగి ఉండాలని అదే భగవంతునికి ఇష్టమైన ఉపవాసం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ బాబా దర్గా, దర్బార్ సేవకులు, ప్రేమికులు తమ సేవలను అందించారు.

# 20 మందిసాభ్యులతో కొత్తవలస ఏపీజేఏసీ నూతన కార్యవర్గం



**కొత్తవలస, మార్చి 10 మేజర్ న్యూస్ :** కొత్తవలస ఏపీజేఏసీ నూతన కార్యవర్గం మంగళవారం స్థానిక ఎన్జిఓ భవనంలో 20 మందిసభ్యుల తోకార్యవర్గం ఎర్పాటు అయ్యింది. చైర్మన్ జేవీ ప్రసాదరావు. కార్యదర్శి ఎం.కుమార్. కోసాధకారి ఎల్.సత్యారావు. వైస్ చైర్మన్ చిరంజీవి సూరి అప్పారావు, వెంకట్నాయుడు, ఎస్.నాయుడు బాబు, సత్యానారాయణ, రమణ, మహేశ్వరరావు, 9 కార్య వర్గ సభ్యులు ప్రసాద్, భాగ్యలక్ష్మి, శంకరరావు, గణేష్, రామానుజన్, మురళీ మోహన్, కిషోర్, గోపి, సునీల్. ఉద్యోగాల హక్కుకోసం అందరం కలసి పనిచేయాలని, రాష్ట్ర జెఎసి, జిల్లా జెఎసి అదేసాలుప్రకారం పని చేస్తమని. ఏపీఎన్జీజీవో వ్యవస్థపక సభ్యులు , మాజీ రాస్త్రాద్యక్షులు కమ్రేడ్ ఆమనిగంటి శ్రీరాములు 105 వర్ధంతి సందర్భముగా అతని సేవలు వక్తలు కొనియాడారు. సంఘం పూర్వ సభ్యులు పిల్ల సాయిబాబా, కవురు వెంకటేశ్వరరావుకి సన్మానించారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు : డిప్యూటీ తహశీల్దార్




**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** మహిళలు అని రంగాలలో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని రామభద్రపురం డిప్యూటి తశిలుధారు. గిరిధర్ అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని మంగళ వారం మండల కేంద్రంలో ఉన్నవెలుగు కార్యక్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేశ ప్రగతిలో మహిళలు సాధించిన ఘనత ఎనలేనిదని తెలియజేశారు.మహిళలు అన్ని రంగాలలో తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు.మహిళ అభ్యుదయానికి కేంద్రం ఎన్నో ఫలాలు అందిస్తుందని పేర్కొన్నారు. మహిళలు రాజ్యాంగపరమైన హక్కులు పొందాలంటే చైతన్యం కావాలని విద్యతో అది సాధ్యమని వివరించారు.సమ సమాజంలో లింగ విక్ష లేకుండా మహిళలను సమానంగా చూసే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు.ముఖ్యంగా పిల్లలపై అశ్రద్ధ చేయకుండా సన్మార్గంలో నడిపించే బాధ్యత అందరి పై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పిల్లల రక్షణ కోసం అందిస్తున్న వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.(గర్భాశయ ముఖద్వార) క్యాన్సర్ రాకుండా 14 ఏళ్లు నిండి 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలకు హెచ్‌పి.వి వ్యాక్సిన్ వేసుకునేలా గ్రామాల్లో ఆశా కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు పిల్లలకు అవగాహన పరచాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమానికిఎంపిడిఓయం రత్నం ఏపీఎం తదితరులు పాల్గొన్నారు, అందజేశారు.కార్యక్రమానికి వీరిలో కొంత మంది మహిళలు మాట్లాడుతూ మహిళా దినోత్సవ కార్యక్రమం జరపడం ఎంతో ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమాల ద్వారా మరింత బాధ్యత పెరుగుతుందని తెలియజేశారు. మహిళలు అవరోధాలుఎన్ని ఉన్నా ఎదుర్కొంటూ విద్యపై దృష్టి సారించినట్లయితే అనేక రంగాలలో అవకాశాలు ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో , ఆశా వర్కర్లు, తదితరు మహిళా మణులు పాల్గొన్నారు.

## డీఆర్వోను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు



**బాడంగి , మార్చి 10 (మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లా నూతన డిప్యూటీ రెవెన్యూ అధికారి (డీఆర్వో) సత్తిబాబును మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పల నాయుడు మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా జిల్లా కేంద్రంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై సౌహార్దపూర్వకంగా చర్చించారు. కొప్పుల వెలమ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి డీఆర్వో సత్తిబాబు గారికి కొల్లి అప్పలనాయుడు వివరించారు. ముఖ్యంగా కొప్పుల వెలమ సమాజానికి సంబంధించిన సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల వరకు సమర్థవంతంగా చేరేలా అధికారులు సహకరించాలని ఆయన కోరారు.అలాగే జిల్లాలోని కొప్పుల వెలమ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు మరింతగా కల్పించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని అభిప్రాయపడ్డారు. సమాజ అభివృద్ధికి తోడ్పడే పలు కార్యక్రమాలను భవిష్యత్తులో చేపట్టే అంశంపైనా ఈ సందర్భంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డీఆర్వో సత్తిబాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది. అనంతరం కొప్పుల వెలమ కార్పొరేషన్ తరఫున కొల్లి అప్పలనాయుడు గారు డీఆర్వో సత్తిబాబు గారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నెమలాం కాగాం గ్రామాల్లో వైభవంగా అమ్మవారి పండగ ఉత్సవాలు

### – పండగలకు హాజరైన రాజకీయ ప్రజాప్రతినిధులు – అంగరంగ వైభవంగా సిరిమానిత్సవం





**తెర్లాం మార్చి 10 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నేమలాం కాగాం గ్రామాల్లో భూలోక మాత పైడితల్లి అమ్మవారి పండగ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గత ఐదేళ్ళ క్రితం నేమలాంలో జరిగిన భూలోక మాత పండగకు పోలీసు బందోబస్తు ఎస్ఐ సాగర్ బాబు ఏర్పాటు చేశారు. సిరిమానోత్సవంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఉత్సవాల్లో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కే కే రంగారావు (బేబి నాయన) బుడా చైర్మన్ తెంటు లక్ష్మం నాయుడులు అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామ దేవత పండగ విజయవంతంగా నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. అలాగే కాగాం పైడితల్లి అమ్మవారి పండగ అత్యంత వైభోపేతంగా నిర్వహించారు. అంజలి రథాన్ని ఏర్పాటు చేసి దానిపైన నలుగురు పూజారులు అధిరోహించి భక్తులు వచ్చి వారు తీసుకు వచ్చిన చీరలను అమ్మవారి దీవెనలు అందుకునేలా ఆస్వీరదించారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు

### బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ





**గుర్ల, మార్చి 10 (మేజర్ న్యూస్) :** మహిళలు అని రంగాలలో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్ వర్మ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో ఉన్న కళ్యాణ మండపంలో రాష్ట్ర బిజెపి పార్టీ నాయకురాలు పాక రాణి నాగమల్లిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు రాజేష్ వర్మ మాట్లాడుతూ దేశ ప్రగతిలో మహిళలు సాధించిన ఘనత ఎనలేనిదని తెలియజేశారు. మహిళలు అన్ని రంగాలలో తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మహిళ అభ్యుదయానికి కేంద్రం ఎన్నో ఫలాలు అందిస్తుందని పేర్కొన్నారు.

## ఎల్.కోటలో నేడు రేపు శ్రీ భద్ర మహంకాళీ అమ్మ వారి 42వ వార్షికోత్సవ వేడుకలు



**లక్క వరపు మార్చి 10 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీలోని బిసి కాలనీ సమీపంలో గల గ్రామ దేవత శ్రీ భద్ర మహంకాళీ అమ్మవారి 42 వ వార్సికోత్సవాలు సందర్బంగా నేడు బుధవారం గురువారాలలో తీర్థం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీ గౌరి సేవా సంగం అధ్యక్ష కార్యదర్సులు తెలిపారు ఈ తీర్థం సందర్బంగా మండల స్థాయి క్రికెట్ పోటీలు ఏర్పాటు చేస్తున్నామని తీర్థం సందర్బంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు డాన్స్ బేబీ డాన్స్ కోలాటం బారి బాణా సంచా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు అలాగే తొలి రోజు బుధవారం అమ్మ వారి ఘటాల ఊరేగింపు భారి అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## విజయనగరం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా..

## జిల్లా కలెక్టర్ డాక్టర్ రామ సుందర్ రెడ్డి



**విజయనగరం (మేజర్ న్యూస్) :** విజయనగరం నగర పాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మరో వారం రోజుల్లో ప్రస్తుత పాలకవర్గం పదవీ కాలం గడువు ముగియనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ రామ సుందర్ రెడ్డిని ప్రత్యేక అధికారిగా నియమించింది. రాబోయే రోజుల్లో కొత్త పాలకవర్గం పదవీ బాధ్యతలు స్వీకరించేవరకు ప్రత్యేక అధికారిగా కలెక్టర్ కొనసాగుతారు. ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం గడువు ఈనెల 17వ తేదీతో పూర్తవుతుంది.18వ తేదీన ప్రత్యేక అధికారి బాధ్యతలు స్వీకరిస్తారు.

## కోటిపల్లి గావు పండుగలో పాల్గొన్న

## ఎమ్మెల్యే బేబి నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు



**బాడంగి, మార్చి 10 (మేజర్ న్యూస్) :** మండలంలోని కోటిపల్లి గ్రామంలో యాదవులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సాంప్రదాయ గావు పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే బేబీ నాయన, బొబ్బిలి బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడులు పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న నాయకులను యాదవులు తమ సాంప్రదాయానికి ప్రతీకగా నిలిచే తప్పెడ గుళ్లతో అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు. గ్రామమంతా ఉత్సాహభరిత వాతావరణంలో పండుగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ యాదవుల సాంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ ఈ విధంగా పండుగలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి సంప్రదాయ పండుగలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబిస్తాయని తెలిపారు. బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలు తమ సంప్రదాయాలను నిలబెట్టుకుంటూ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవి బాబు, పిఏ సిఎస్ చైర్మన్ ఎల్ సత్యం, శ్రీరాముల నాయుడు గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యాదవ సంఘ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహారించుకోవాలి




**నెల్లిమర్ల, మార్చి 10 (మేజర్ న్యూస్) :** పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం నెల్లిమర్ల విద్యుత్ స్టోర్స్ సమీపంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు, సిపిఎం మండల కార్యదర్శి కిల్లంపల్లి రామారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం యుద్ధాన్ని బూచిగా చూపి కమర్షియల్ సిలిండర్ పెయిన్ రూ.150 గృహ అవసరాలకు వాడే సిలిండర్ పై రూ.60 పెంచిందని అన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసరాలు ధరలతో సతమతమవుతూ ఉన్న మధ్యతరగతి ప్రజలపై గ్యాస్ ధరల పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ఆయిల్ ధరలు పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తక్షణమే మోడీ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితి పై ఒత్తిడి తీసుకొచ్చి యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే పెంచిన వంట గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యే విజయ్ చంద్రకు పెద బోండపల్లి గ్రామ ప్రజల కృతజ్ఞతలు



**పార్వతీపురం, మార్చి 10, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామం, తెలగవీధికి చెందిన ప్రజలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం పెద బొండపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలగ వీధిలో ఇటీవల నిర్మించిన సిమెంట్ రోడ్డును పరిశీలించారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత గురించి అధికారులతోనూ, ప్రజలతోను మాట్లాడి వివరాలు సేకరించారు. చాలా కాలం క్రితం వేసిన అక్కడి రోడ్డు పూర్తిగా శిధిలమై రాకపోకలకు ఇబ్బందిగా ఉండేది. కాలువలు ఎత్తుగా వేయడంతో నీరు బయటకు పోలేక ఆ రోడ్డు అంతా వర్షాకాలంలో బురదమయంగా ఉండేది. దీంతో తమ కష్టాలను తెలగవీధి ప్రజలు విన్నవించడంతో స్పందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర సిమెంట్ రోడ్డు మంజూరు చేశారు. నాణ్యతగా సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్రని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇన్నాళ్లకు తమ కష్టాలు కడతేరాయని, జీవితాంతం మీకు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే విజయ్ చంద్రకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర వారికి హామీ ఇచ్చారు.

# అంటివలసలో గ్రామ దేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, మార్చి 10, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం అంటివలస గ్రామంలో సోమ, మంగళ, బుధవారాల్లో తేదీల్లో జరుగుతున్న అమ్మవార్ల జాతరలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పాల్గొన్నారు. మంగళవారం టిడిపి నాయకులతో కలిసి ఆ గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర, గ్రామదేవతలు శ్రీ నొప్పుల పోలమ్మ, శ్రీ పురటాలమ్మ, శ్రీ బంగారమ్మ, శ్రీ దేశీ తల్లి, శ్రీ నీలావడి తల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్రకు స్థానిక టిడిపి నాయకులు, గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉపాధి కూలీల పొట్ట కొట్టి, కార్పొరేట్ల లాభాల కోసం

# బిజెపి చేసిన కొత్త ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి

### కూలీలకు, పేదలకు, రైతులకు రక్షణగా ఉన్న మహాత్మగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### 13న కలక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా.. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు



**సీతానగరం మార్చి 10 (మేజర్ న్యూస్) :** 13న కలక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా సంబంధించి ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల నిడగల్లు గ్రామంలో ఉపాధి కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఆధ్వర్యంలో పోస్టర్ కరపత్రం,ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ శాఖ కార్యదర్శి నక్క త్రినాథ, ఉపాధి హామీ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దొడ్డి అడవినాయుడు మాట్లాడుతూ మహాత్మా గాంధీ పాతఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలి, యంత్రాలతో పని పెంచి, కూలీల పనులకు నిధులు తగ్గించే వి.బి.జి.రామ్. జి ఉపాధి చట్టం రద్దు చేయాలి. కాంట్రాక్టర్లు, నయా గ్రామీణ పెట్టుబడిదారులు, కార్పొరేట్ లకు మేలు చేసి, ఉపాధి నిధుల్లో కోతలు పెట్టి రాష్ట్రాలపై భారం పడుతుందని, పనులు చేసిన ఉపాధి వేతనదారులకు బిల్లులు చెల్లించడం చాలా కష్టం, రాష్ట్ర ప్రభుత్వం ఈ భారం భరించలేదని, అసెంబ్లీ సాక్షిగా సిఎం చంద్రబాబు మాట్లాడడం చూస్తే భవిష్యత్తులో పనులు తగ్గించే ప్రమాదం ఉంది. అందుకు బిజెపి చేసిన కొత్త విబిజి రామ్ జి.(గాంధీని హత్య చేసిన నాధు రామ్ గాడ్సే,రామ్ జి) కొత్త ఉపాధి హామీ చట్టం రద్దు చేసి, మహాత్మా గాంధీ ఉపాధి చట్టం అమలు చేయాలని సీతానగరం మండలంలో మార్చి 11,12 తేదీల్లో ప్రభుత్వ కార్యాలయాలు వద్ద గ్రామ గ్రామానికి ప్రచారం, మార్చి 13న కలెక్టరేట్ వద్దధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండల ప్రజలు, ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం సిపిఎంపిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నిడగల్లు గ్రామశాఖ సభ్యులుడ ఉపాధి కూలీల నాయకులు నక్క త్రినాథ, అడివి నాయుడు, శ్రీను , బేవరనారాయణ రావు, రాయి పల్లి భాస్కరరావు, పోరాపు రామారావు, ముడిలి జానకమ్మ, ఆవాల మీనాక్షి, పోలమ్మ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గిజబలో ఘనంగా గావు పండుగ



### - గావు పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు

### - గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**గరుగుబిల్లి, మార్చి 10 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని గిజబ గ్రామంలో గావు పండుగను సోమవారం రాత్రి నుండి ఘనంగా నిర్వహిస్తు న్నారు. గ్రామంలోని గుడుపూరు యాదవ కుటుంబీకులు ప్రతి రెండు సంవత్సరాలకు గావు పండుగను నిర్వహించడంతోపాటు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అదేవిధముగా గావు పండుగ సందర్భంగా గ్రామంలో మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహించారు. గావు పండుగను గుడుపూరు ఆ మాస, గంగమ్మ, సోములమ్మ, గంగులు, ముసలయ్య, సింహాచలం, వెంకటి, అప్పలస్వామి తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గావు పండుగలో భక్తులది సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపు రావుపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

### గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ వెల్లడి

### ఆశయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

### వైద్య శిబిరంను వినియోగించుకోవాలి : సర్పంచ్ మహేష్



**గరుగుబిల్లి, మార్చి 10 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులచే ఆశయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరుగుతుందని గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) మంగళవారం తెలిపారు. గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు గ్రామంలోని శ్రీసత్య సాయి బాబా మందిరం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహించడం జరుగుతుందన్నారు. శంకర్ ఫౌండే షన్ కంటి ఆసుపత్రికి చెందిన కంటి వైద్యనిపుణులు కంటి వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్ లకు గుర్తించిన వారిని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని సర్పంచ్ మహేష్ పేర్కొన్నారు. తనిఖీలు నిమిత్తం వచ్చేవారు తప్పనిసరిగా ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డుతో పాటు ఇతర గుర్తింపు కార్డు ఫోన్ నెంబరు మరియు రెండు జతల బట్టలు, కంచం,గ్లాస్ తప్పని సరిగా తీసుకుని రావాలని కోరారు. అదే విధముగా వివరాలకు ఆశయ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు చుక్క జగం, పళ్లెం భార్గవ్ రామ్, క్యాంపు సూపర్వైజర్ సిహెచ్ వెంకటరమణలను సంప్రదించాలని సర్పంచ్ బొంతాడ మహేష్ పేర్కొన్నారు.

### వడదెబ్బపై తీసుకోవలసిన జాగ్రత్తలపై

# విస్తృత ప్రచారం చేయాలి

### జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ కెవిఎస్ పద్మావతి

### రావివలస పిహెచ్‌సిని పరిశీలించిన డాక్టర్ పద్మావతి

### వైద్యాధికారి డాక్టర్ కె.కార్తీక్, ఎస్ఎస్ ప్రకాష రావు



**గరుగుబిల్లి, మార్చి 10 (మేజర్ న్యూస్) :** ప్రస్తుత వేసవి కాలంలో వడ దెబ్బకు గురి కాకుండా ఉండేలా గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పార్వతిపురం మన్యం జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కెవిఎస్ పద్మావతి అన్నారు. మండల పరిధిలోని రావి వలస గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనితీరును మంగళవారం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ పద్మావతి పరిశీలించారు. ఈ సందర్భంగా తనిఖీలు నిమిత్తం వచ్చే వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందులు కొరత లేకుండా చూసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ కె.కార్తీక్‌కు సూచించారు. ఆసుపత్రి సిబ్బందికి సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు మందుల నిల్వలను పరిశీలించారు. అనంతరం జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రారంభించిన హెచ్‌పివి వ్యాక్సిన్ యొక్క ఆవశ్యకతను గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది తెలియ జేయాలన్నారు. ఓపి సేవలను పెంచడంతోపాటు ఆసుపత్రిలో ప్రతినెల ప్రసవాలు జరిగేలా వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అందించే సేవలు పట్ల ప్రజలు సంతృప్తి చెందేలా వైద్య సిబ్బంది పని చేయాలని డాక్టర్ పద్మావతి ఆదేశించారు. ఈ పరిశీలనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కార్తీక్, ఈవో ఎస్ఎస్ ప్రకాశరావు, హెచ్‌వి సన్యాసమ్మ, హెల్త్ అసిస్టెంట్ గుంట్రెడ్డి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కును లబ్ధిదారులుకు పంపిణీ చేసిన

## పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర





**సీతానగరం మార్చి 10 (మేజర్ న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును మంగళవారం పార్వతిపురం టిడిపి పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పంపిణీ చేశారు. మండలం నిడగల్లు గ్రామానికి చెందిన కర్రీ చిన్నతల్లి కుటుంబ సభ్యులకు 30,028 రూపాయలు. చినబోగిలి గ్రామానికి చెందిన చుక్కగణేష్ కి 1,06,320 రూపాయలు. బగ్గందొరవలస గ్రామానికి చెందిన చిన్నగంగులు కుటుంబ సభ్యులకు 50, 524 రూపాయలు చొప్పున చెక్కును లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోడ కూలి కూలీ మృతి



**చీపురుపల్లి మార్చి10 (మేజర్ న్యూస్) :** చీపురుపల్లి పట్టణంలో మంగళవారం జరిగిన ప్రమాదంలో రోజువారీ కూలి మృతి చెందాడు. పట్టణంలోని మెట్ట కాలనీలో నివాసముంటున్న బూర గంగులు (35) రోజువారి కూలీ కుటుంబం పోషణ కోసం యధావిధిగా మంగళవారం కూలి పనికి వెళ్ళాడు. పట్టణానికి చెందిన సూరు జగన్మోహన్ రావు అనే ఇంటి యజమాని పాత ఇంటి పనులు జరిపిస్తున్న నేపథ్యంలో కూలీగా అక్కడ పనిచేస్తుండగా అకస్మాత్తుగా గోడ కూలి గంగులు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు గంగులకి భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. శ్రీకాకుళం జిల్లా దేవరపల్లి గ్రామానికి చెందిన మృతుడు ఐదేళ్ల క్రితం జీవనోపాధి కొరకు పట్టణంలోని మెట్ట కాలనీలో జీవనం కొనసాగిస్తున్నాడు. రోజువారీ కూలి చేస్తూ జీవనం కొనసాగిస్తున్న తమకు ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందంటూ మృతునికి బంధువులు రోదిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం స్థానిక అధికార పార్టీ నాయకులు కొంతమంది బాధిత కుటుంబంతోపాటు ఇంటి యజమానితో చర్చలు జరిపే ప్రయత్నం చేశారు. చీపురుపల్లి పోలీస్ స్టేషన్ వద్ద చర్చలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామస్తులకి గృహ నిర్మాణ యజమానికి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చీపురుపల్లి పోలీసులు తెలిపారు.

## తడి-పొడి చెత్త సేకరణకు ట్రైసైకిళ్ల పంపిణీ




**బాడంగి, మార్చి 10 (మేజర్ న్యూస్) :** స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బాడంగి మండలంలో మంగళవారం తడి చెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించేందుకు గ్రీన్ అంబాసిడర్లకు ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. మండలంలోని ఆనవరం, బొత్సవానివలస, పిండ్రంగివలస, కోడూరు, లక్ష్మీపురం గ్రామాలకు మొత్తం ఏడుట్రైసైకిళ్లను అందజేశారు. ఈ ట్రైసైకిళ్లను మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి యజ్జల లక్ష్మీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పాలవలస గౌరు, మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు తెంటు రవిబాబు చేతుల మీదుగా ప్రారంభించి గ్రామాలకు అందజేశారు. గ్రామాల్లో చెత్తను తడి-పొడి గా వేరు చేసి సేకరించడం ద్వారా పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో పి. దేవ కుమార్, ఏపీఓ సాయిరాం పిఎసిఎస్ చైర్మన్ ఎల్.సత్యం ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆరోగ్య సమస్యలు గుర్తించడంలో ఆశలే కీలకం

**- వైద్యాధికారి డాక్టర్ ఎన్.ఎం.కె.తిరుమలప్రసాద్ - గ్రామాల్లో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించాలి**
**- వ్యాధులు ప్రబలితే సమాచారం అందించాలి...డాక్టర్ తిరుమల ప్రసాద్**



**గరుగుబిల్లి, మార్చి 10 (మేజర్ న్యూస్) :** క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలు సత్వరమే గుర్తించడంలో ఆశ కార్యకర్తలే కీలకమని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ అన్నారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశడే సమావేశంలో పాల్గొన్న డాక్టర్ తిరుమలప్రసాద్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేసిన అనంతరం ఆశ కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. గ్రామాల్లో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించి సమాచారమును చేర వేయడంలో ఆశ కార్యకర్తలు కీలకంగా వ్యవహరించాలన్నారు. అక్కడ గుర్తించిన ఆరోగ్య సమస్యలకు అనుగుణంగా ఆపరిధిలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది వెంటనే తగు కార్యాచరణ చేపట్టాలన్నారు. తద్వారా వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులు, దీర్ఘకాలిక రోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, హైరిస్క్ ఆరోగ్య సమస్యలు గుర్తించిన వెంటనే ఉన్నత స్థాయి సిబ్బం దికి తెలియజేసి వారి ఆరోగ్య పర్య వేక్షణ కొనసాగించాలన్నారు.

రక్త హీనత నివారణపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో ఎప్పటి కప్పుడు ఆరోగ్య సర్వేలు చేపట్టి వ్యాదులు ప్రబలకుండా చూడాలన్నారు. ఆశడే సమావేశం అనంతరం డాక్టర్ ఎన్ఎం కె.తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితోపాటు ఆశ వర్కర్లు పరిశుభ్రం చేశారు. ప్రస్తుత వేసవికాలంలో వడదెబ్బకు గురికాకుండా ఉండేలా వైద్య సిబ్బంది ప్రజలకు అవసరమైన సూచనలు సలహాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎన్.జగదీశ్వరి, చింతాడ ఉదయకుమారి, వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిని పెంపొందించండి




**సీతంపేట మార్చి 10 (మేజర్ న్యూస్) :** గుమడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల (జి.పి.ఎస్)ను మంగళవారం ఐటీడీఏ ఉప విద్యాశాఖాధికారి పి నారాయుడు సందర్శించి పాఠశాల నిర్వహణ, బోధన విధానం మరియు పాఠశాల వాతావరణాన్ని పరిశీలించడం జరిగింది. సందర్శన సమయంలో పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయురాలు శ్రీమతి భూదేవి హాజరులో ఉన్నారు. రెండో తరగతి విద్యార్థులు తమ తరగతి స్థాయికి తగిన విధంగా పాఠాలు నేర్చుకుంటున్నట్లు గమనించబడింది. ఒకటో తరగతి విద్యార్థులకు అక్షరాలు, అంకెలు మరియు చిన్న చిన్న పదాలను గుర్తించే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోధన చేయాలని ఉపాధ్యాయురాలికి సూచించడమైనది. ప్రాథమిక దశలో విద్యార్థుల పఠన, లెక్కల నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు అలాగే పాఠశాలలోని వాష్‌రూమ్స్ మరియు మొత్తం పాఠశాల ప్రాంగణం ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించబడింది. విద్యార్థులకు ఆకర్షణీయమైన విద్యా వాతావరణం కల్పించేందుకు స్కూల్ బ్యూటిఫికేషన్ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

## గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి : డుమా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.త్రివిక్రమరావు వెల్లడి

**– సిమెంట్ రహదారుల పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి : ఎంపీడీవో జి పైడితల్లి, ఏపీవో ఈశ్వరమ్మ**



**గరుగుబిల్లి, మార్చి 10 (మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించాలని ఉపాధి హామీ పథ కం క్షేత్ర సహాయకులకు పార్వతీ పురం మన్యం జిల్లా డుమా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ టి.త్రివిక్రమ రావు దిశ నిర్దేశం చేశారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావే శమును నిర్వహించారు. ఈ సందర్భంగా తక్షణమే గ్రామ పంచాయతీ ల్లో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించడంతో పాటు ప్రస్తుతం ఆయా గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న సిమెంట్ రహదారులతో పాటు పక్క కాలువలు నిర్మాణాలు తారు రోడ్డు నిర్మాణాల పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు మస్టర్లను అప్ లోడ్ చేయాల్సి ఉందని తెలియజేశారు. అనంతరం ఏపీడి త్రివిక్రమరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్త య్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలోని ఆయా గ్రామ పంచా యతీలకు మంజూరు అయిన తారు రోడ్డు నిర్మాణం పనుల తో పాటు సిమెంట్ రహదారులు పక్కా కాలువల నిర్మాణాలను ప్రభుత్వం నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తయిన తదుపరి ఎప్పటికప్పుడు రికార్డింగ్ నమోదు ప్రక్రియను పూర్తి చేసి బిల్లులను అప్ లోడ్ చేయాల్సి ఉందని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మామిడి ఈశ్వరమ్మ, మండల ఉపాధి హామీ పథకం జెఈ డి తేజేశ్వరరావు, సాంకేతిక సహాయకులు కోట్నాన నిర్మల, ఎం.ఉమామహేశ్వరి, మరిశర్ల హరికృష్ణ, క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారా యణ, అల్లు అశోక్ కుమార్, మద్రాపు శంకర్రావు, నగిరెడ్డి ఆదినా రాయణ, బూరి దాలి నాయుడు, బలగ మల్లేశ్వరరావు, బొడ్డాన శంకర్రావు, శివ్వాల సత్యనారా యణ, తెర్లి చిన్నమ్మలు, బొత్స లలిత, ఎస్.నాగమణి తదితరులు ఉన్నారు.

## ఎల్.కోట కేజీబీవి స్కూల్‌లో ప్రవేశలకు దరఖాస్తులు ఆహ్వానం : ఎస్ఓ



**లక్క వరపు కోట, మార్చి 10 (మేజర్ న్యూస్) :** ఎల్.కోట మండల కేంద్రం లో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 6 వ తరగతి అలాగే ఇంటర్ మొదటి ఏడాదిలో జాయిన్ అయ్యేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది అని ఎస్ఓ ప్రవీణ తెలిపారు. బుధవారం ఆమె విలేకరుల తో మాట్లాడుతూ ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 1వ తేదీలోపు కెజిబివి వెబ్సైటులో విద్యార్థునీలు దరఖాస్తు చేసుకువాలి అని ఎస్ సి ఎస్ టీ బి సి ఈ బి సి వర్గం కి చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు విద్యార్థి ఆధార్ తల్లి దండ్రుల ఆధార్ ఆదాయం కులం ఉపకులం ధ్రువీకరణ పత్రాలతో పాటు రేషన్ కార్డు అలాగే చిరునామా తల్లి దండ్రుల ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి అని ఆమె తెలిపారు ఇంటర్ ఎంపీపీ గ్రూప్ మాత్రమే ఎల్ కోట కేజీ బి వి లో ప్రస్తుతం నిర్వహించడం జరుగుతుంది అని ఆమె తెలిపారు ఏపీ కేజీ బి వి వెబ్సైటు లో దరఖాస్తు చేసుకోవాలి అని ఆమె తెలిపారు.

# జనసేన సభ్యత్వంతో భరోసా




**–ఉద్యమి యువ నాయకత్వానికి పునాది నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్**

**ఆమదాలవలస, మార్చి 10, మేజర్ న్యూస్** :జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు ద్వారా కార్యకర్తల భవిష్యత్తుకు భరోసాతో పాటు నాయకత్వంగా తీర్చిదిద్దేందుకు ఎంతో కీలకమని జనసేన ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు తెలిపారు. ఆమదాలవలస పట్టణంలో రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ఉద్యమి కేంద్రాన్ని సోమవారం శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కొరికాన రవికుమార్, పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కొరికాన రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సాధక్ కూడా ఎంతో బాధ్యతగా జనసేన పార్టీ ఆశయాలను ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. అనంతరం పేడాడ రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఆమదాలవలస నియోజకవర్గంలో గత సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ సభ్యత్వాలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అధికంగా సభ్యత్వాల నమోదు చేసిన సాధక్ లకు నగదు ప్రోత్సాహకాలను కూడా అందజేస్తానని తెలియజేశారు. ముఖ్యంగా ఉద్యమి కార్యక్రమం ద్వారా కార్యకర్త నుండి నాయకునిగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ నాయకురాలు కొరికాన భవానీ, జనసేన పార్టీ నాయకులు పాత్రుని పాపారావు, బగాధి తేజేశ్వరరావు, పైడి నరేష్, కీర్తి సుశీల, సిర్లపు గణేష్, కాకితాపల్లి రాంబాబు, మజ్జి రాంబాబు, తోట అప్పలరాజు, బగ్గు అప్పలరాజు, కొంచాడ చిన్నంనాయుడు, తోట సునీత, పంచిరెడ్డి శ్రీనివాసరావు, గార బాబురావు, వీరగొట్టపు బాలమురళి, త్రిలోచన తదితరులు పాల్గొన్నారు.

# గురండి గ్రామానికి రోడ్డు వేస్తే 3లక్షలు ఇస్తా

– రోడ్డు పనులు ప్రారంభిస్తే నీరు సరఫరా చేస్తా.– గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటా.– సర్పంచ్ సింహాద్రి నాయుడు వెల్లడి.



**కొత్తూరు మార్చి 10(మేజర్ న్యూస్ ) :** మండలం గురండి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపడితే మూడు లక్షల రూపాయలుతాను స్వచ్ఛందం అందిస్తానని వెల్లడిస్తూ ప్రజా పిర్యాదుల విభాగం జిల్లా కలెక్టర్ కు ఆగ్రామ సర్పంచ్ బోర సింహాద్రి నాయుడు తెలియజేశారు. కలిగాం ఆర్ కే పురం రోడ్డు నుండి గురండి గ్రామానికి కనెక్టివిటి రోడ్డు తన హయాం లో (తారురోడ్డు )వేసేందుకు కృషి చేస్తున్న అధికారులు, పాలకుల్లో స్పందన లేదని అన్నారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు. సర్పంచ్ సింహాద్రి నాయుడు మరో ముందడుగు వేసి రోడ్డు పనులు ప్రారంభిస్తే తన స్వంత ఖర్చులతో నీరు సరఫరా చేస్తానని ప్రజా పిర్యాదుల విభాగంలో జిల్లా కలెక్టర్ కు తెలియ జేశారు.రోడ్డు సమస్య పరిష్కారం చేయాలని గత ప్రభుత్వ హయాం నుండి అధికారులు అనేక పర్యాయాలు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించు కోలేదని సర్పంచ్ సింహాద్రి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు రోడ్డు పూర్తిగా పాడై పోయినందువల్ల గ్రామస్తులు నిత్యం నరకం అనుభవిస్తున్నారని అన్నారు గ్రామస్తులు ఇబ్బందులు పాలకులు జిల్లా యంత్రాంగం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నారని వెల్లడించారు. తాను సర్పంచ్ గా ఎన్నికైన నాటినుండి రోడ్డు కోసం ప్రయత్నిస్తున్న తన గోడు అరణ్య వేదన గా మిగిలి పోయిందన్నారు.ఇప్పటికైనా తన నిర్ణయానికి అధికార్లు స్పందిస్తే, రోడ్డు మంజూరు చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# క్రీడా మైదానం అభివృద్ధికి ఆర్థిక సహాయం



**సంతబొమ్మాలి,మార్చ్ 10,మేజర్న్యూస్ :**మండలంలో పాత మేఘవరం క్రికెట్ గ్రౌండ్ (క్రీడా మైదానం) అభివృద్ధికి వైయస్సార్ సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. గ్రామానికి చెందిన యువకులకు టెక్కలి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నగదును తిలక్ అందజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సాహుకారి వసంత్, గాడి గణేష్, జోగారావు, జి.వాసు ఎన్.లక్ష్మణరావు, బి.లక్ష్మణరావు, బి.శివ, ఎస్ కృష్ణ బి.తేజ, ఎస్.సాయి, సిహెచ్.శంకర్ పూజరావు, ఎన్.ఉమా , తదితరులు పాల్గొన్నారు.

# సుడా కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన బాలమురళీకృష్ణ



**ఆమదాలవలస, మార్చి 10, మేజర్న్యూస్** : శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొరికాన రవికుమార్ ను ఆమదాలవలస జనసేన మండల అధ్యక్షులు వీరఘట్టపు బాలమురళీకృష్ణ మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఆమదాలవలస పట్టణంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సుడా చైర్మన్ రావడంతో ఆయనను కలవడం జరిగిందన్నారు. పార్టీ అభివృద్ధికి తీసుకున్న చర్యల గురించి వివరించుకున్నారు. గ్రామస్థాయిలో పార్టీలోపేతం చేయాలని చర్చించారు. పార్టీ సభ్యత్వాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని సూచించారు. సభ్యత్వం ద్వారా ప్రమాద బీమా గురించి గ్రామాల్లో వివరించాలన్నారు.

# గ్రామ అభివృద్ధికి ఇంటి పన్ను వసువులే కీలకం



**మెలియాపుట్టి. మార్చి 10. మేజర్ న్యూస్:**ఇంటి,ఇతర పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపిడిఒ పి. నరసింహ ప్రసాద్ సూచించారు. మంగళవారం పెద్ద పద్మాపురం మెళియాపుట్టి, చాపర, గ్రామ పంచాయతీల్లో గడప గడపకు వెళ్లి పన్నుల వసూలు చేశారు .గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పనులకు పన్నుల వసూళ్లు కీలకమని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్ను వసూలు శత శాతం వసూలు చేయాలని అన్నారు.ఈ సందర్భముగా పెద్ద పద్మాపురం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అప్పయ్య, కార్యదర్శులు ఢిల్లీరావు, కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేరడి లో పోష్టాఫీసు పునః ప్రారంభం



**– కార్యాలయం ప్రారంభించిన మండల నేత లోతుగెడ్డ.**

**కొత్తూరు, మార్చి 10, (మేజర్న్యూస్ ):** కొత్తూరు మండలం మెట్టూరు గ్రామం నుండి నేరడి గ్రామానికి తరలించిన పోష్టాఫీసు ను మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు లాంచనంగా ప్రారంభించారు. పోష్టాఫీసు కార్యాలయం తరలింపు లో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి కృషి ఉందని ఆయన ఈ సందర్బంగా వెల్లడించారు. నేరడి పేరుతో ఉన్న పోస్టల్ కార్యాలయం మెట్టూరు లో నడిపించారని , వెనుక బడిన నేరడి కి పోష్టాఫీసు తరలించాలని గ్రామస్తులు పోరాటానికి జిల్లా పోస్టల్ అధికారులు స్పందించి ఇప్పటి కి తరలించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం గ్రామస్తులు ఉత్సాహ భరితంగా నిర్వహించారు. గ్రామస్తులు పోష్టాఫీసు తరలించాలని కృషి పలించిందన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమణి నేరడి ప్రజలు నిరూపించారని అన్నారు. నేరడి పేరుతో ఉన్న పోస్టల్ కార్యాలయం పరాయి పంచనుండి ఎట్టకేలకు విముక్తి కలిగిందన్నారు. కార్యక్రమం లో కోయిలాపు సంజీవరావు, వడమ శ్రీనివాసరావు. పడాల వెంకట కృష్ణ , బి ఆదినారాయణ , భాస్కారరావు , తిరుపతి రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి'



**మెలియాపుట్టి. మార్చి 10. మేజర్న్యూస్:**పాతపట్నం నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, ఐటీడీఏ శాఖ,, ఏ పీ ఎం లు, వివిధ శాఖల అధికారులతో పనుల పురోగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు ఆలస్యం కాకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టి,పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను సమర్ధవంతంగా నిర్వహించాలని, పనులు పూర్తయ్యాక ప్రజలకు త్వరగా వినియోగానికి అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ప్రజల అవసరాలు మరియు సమస్యలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారులు ,కాంట్రాక్టర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**మెలియాపుట్టి. మార్చి 10. మేజర్ న్యూస్:**పాతపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోమంగళవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. భూ వివాదాలు, రెవెన్యూ, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి ప్రధాన సమస్యలతో పాటు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇల్లు స్థలాలు, గృహ నిర్మాణాలు, వృద్ధులు--వికలాంగులు--వితంతువుల వ్యక్తిగత వినతులు ప్రజల నుంచి స్వీకరించారు. ఈ ప్రజా దర్బార్ లో 16 వినతలు వచ్చాయని తెలిపారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధునికీకరణకు రూ. 3.20 కోట్లు నిధులు మంజూరు



**కోటబొమ్మాళి, మార్చి 10, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) భవనం ఆధునికీకరణతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో రూ. 3 కోట్లు 20 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల కోటబొమ్మాళి ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు మరియు మార్కెట్ కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మంగళవారం నిమ్మాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ భవనాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం వల్ల రైతులకు, వ్యాపారులకు మరింత సౌకర్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఛైర్మన్ చాంబర్ మరియు మీటింగ్ హాల్ నిర్మాణానికి రూ. 55 లక్షలు కేటాయించగా, ప్రహరీ గోడ నిర్మాణం మరియు గేట్లు ఏర్పాటు కోసం రూ. 1.50 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కార్యాలయ భవనం ఆధునికీకరణకు రూ. 25 లక్షలు కేటాయించారని చెప్పారు. ఇక చీపుర్లపాడు వద్ద కొత్త మార్కెట్ యార్డు మంజూరు చేయడంతో పాటు సంబంధిత మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 90 లక్షలు కేటాయించడం విశేషమని అన్నారు. మొత్తంగా రూ. 3 కోట్లు 20 లక్షల నిధులు మంజూరు కావడం ద్వారా కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ మరింత బలోపేతం అవుతుందని, రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీల అభివృద్ధి రైతులకు ప్రత్యక్షంగా ఉపయోగపడుతుందని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. మంజూరైన నిధులతో అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించి, రైతులకు మెరుగైన సేవలు అందించాలనే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళ ఎమ్మెల్యే గొండు శంకర్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిపై వైసిపి నాయకుల వ్యాఖ్యలు ఖండించిన ఎమ్మెల్యే



**పోలాకి మార్చి 8 మేజర్ న్యూస్ :** జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో ఎదిగిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు లేనిపోని విమర్శ చేయడం విమర్శలు సరికాదని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు.ఈ సందర్భంగా కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పై కొందరు వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలను ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. అభివృద్ధి చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నుండి "యంగ్ గ్లోబల్ లీడర్ అవార్డు" అందుకున్న రామ్మోహన్ నాయుడు సిక్కోలు జిల్లాను జాతీయస్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారని చెప్పారు.అలాంటి నాయకుడు దొరకటం మనందరికీ గర్వకారణమని తెలిపారు. జిల్లాకు అభివృద్ధి తీసుకురావడంతో ఆయన కీలకపాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఒరిస్సా తో సంబంధం ఉన్న నీటిపారుదల సమస్యలు నేరడి బ్యారేజ్ వంటి అంశాల పరిష్కారానికి కేంద్ర స్థాయిలో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే సిక్కోలు అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు కీర్తిశేషులు కింజరాపు ఎర్రంనాయుడు పై కూడా అనవసర వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. విజనరీ నాయకుడు నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పవన్ కళ్యాణ్, నారా లోకేష్ బాబు సహకారంతో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు.

# ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలి

**శ్రీకాకుళం రూరల్,మార్చి 10 మేజర్ న్యూస్ :**వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని, వ్యక్తిగత క్రమశిక్షణ పాటిస్తూ జిల్లా పోలీసు శాఖ ప్రతిష్టను పెంచాలని అదనపు ఎస్పీ కె.వి. రమణ అన్నారు.ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు 14 రోజుల పాటు నిర్వహించిన పునశ్చరణ శిక్షణ (మొబిలైజేషన్) ముగింపు కార్యక్రమం మంగళవారం ఉదయం తండేవలసలోని జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం పరేడ్ మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ కె.వి. రమణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ -- ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు రోజూ నిర్వహించే వివిధ విధులు, ఆయుధాల వినియోగం వంటి అంశాలను ఈ మొబిలైజేషన్ శిక్షణలో భాగంగా పునశ్చరణ చేయడంతో పాటు వాటికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం కూడా జోడించామని తెలిపారు.జిల్లా పోలీసు శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం ఎంతో ముఖ్యమైనదని, శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు శాఖకు వెన్నుముకగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు ప్రతిరోజూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తగిన ఆహారం తీసుకుంటూ శారీరక దారుఢ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు.ఈ మొబిలైజేషన్ (పునశ్చరణ) శిక్షణలో వీవీపీల భద్రత, ఫైరింగ్, మాబ్ ఆపరేషన్, వ్యక్తిత్వ



వికాసం, మస్కట్రీ డ్రిల్, మెడికల్ అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ చేయడం, రయట్ గేర్ ఆపరేషన్, యోగ, శారీరక దారుఢ్య పరీక్షలు వంటి అంశాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ శిక్షణ ద్వారా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు తమ వృత్తి నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకుని శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు శేషాద్రి, గోవిందరావు, ఆర్ఐ శంకర్ ప్రసాద్, ఆర్ఎస్ఐలు మరియు ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పశువైద్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదు



**ఆమదాలవలస, మార్చి 10, మేజర్ న్యూస్:**పశు వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు ఎస్. సూర్యనారాయణ సిబ్బందికి ఆదేశించారు. కొత్తవలస పశు వైద్య కేంద్రం తో పాటు నెల్లిపర్తి చీమలవలస కొరపాం కలివరం సచివాలయంలో గల ఆర్ఎల్యులను తనిఖీ నిర్వహించారు. ఇటీవల కాలంలో కొంతమంది సిబ్బంది పశు వైద్య కేంద్రాల వద్ద లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని పశు వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల కొత్తవలస పశు వైద్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యురాలు పాటు సహాయకురాలు ఇద్దరూ సెలవుపై వెళ్లి నెల్లిపర్తి ఆర్ ఎల్ యు సహాయకురాలను విధుల్లో ఉంచడం పై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. సిబ్బంది ఒకేసారి సెలవు పై వేల రాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలు రికార్డులు పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు పశు వైద్య కేంద్రాలను ఆర్ఎల్ యు లను తనిఖీచేయాలని ఏడి నారాయణరావుకు ఆదేశించారు. విధి నిర్వహణ పట్ల అలసత్వం వహించిన సిబ్బందిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆమదాలవలస పశుసంవర్ధక శాఖ ఏడి జి. నారాయణరావు తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**– పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభ పనులను పరిశీలించి సంతృప్తి చెందిన ఎమ్మెల్యే.**



**పలాస, మార్చి 10, మేజర్ న్యూస్:**విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు.పలాస రైల్వే కాలనీలో గల పాతశాల భవన సముదాయంలో కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభించేందుకు జరుగుతున్న పనులను ఎమ్మెల్యే శిరీష మంగళవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న విద్యా తరగతుల్లో బాగంగా కేంద్రీయ విద్యాలయం తరగతులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.పలాసలో కేంద్రీయ విద్యాలయం తరగతులు ఏర్పాటు కోసం పనులు ముమ్మరంగా జరుగు తున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే అడ్మిషన్లు జరుగుతాయని,అడ్మిషన్స్ అన్ని కూడా ఆన్లైన్ ద్వారానే జరుగుతాయని చెప్పారు.ఎటువంటి రాజకీయల ఒత్తిడులు ఉండవని పారదర్శకంగా జరుగుతాయన్నారు.అడ్మిషన్ల పై ఎటువంటి తప్పుడు ప్రచారాలు ఎవరూ నమ్మవద్దని అన్నారు.పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సహకారం వల్లే సాధ్యమైందన్నారు.కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎనలేని కృషి చేశారని,ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆమెతో పాటు ఆర్డీఓ అప్పలరాజు,పలాస తహశీల్దార్ టి కళ్యాణ చక్రవర్తి,ఏపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ పి విఠల్ రావు,లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,గాలి కృష్ణారావు, దొక్కరి శంకర్,మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా,బి నాగరాజు, మల్లిపెద్ది చిన్ని,సవర రాంబాబు, దడియాల నర్సింగులు,కొండె నర్సింహులు ,జోగ మల్లి తదితరులు పాల్గొన్నారు

# వైద్యాధికారిపై దాడి ఘటనపై ఆశ వర్కర్ల నిరసన



**పోలాకి మార్చి 10 మేజర్‌న్యూస్** :పొలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఇ.ఒను చంపేస్తామంటూ తీవ్రంగా కొట్టి, ఆశాలుపై దుర్భాషలాడి దాడిచేసిన ఎ.యన్.యమ్ ఆదాడ.కమల, ఆమె భర్త, మరి కొందరిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, ఎ.యన్.యమ్ ఆదాడ.కమలను సస్పెండ్ చేయాలని కోరుతూ ఆశాలు, ఎ.యన్.యమ్ లు పొలాకిలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి అమరావతి, పోలాకి పి.హెచ్.సి ఆశా యూనియన్ కార్యదర్శి టి.దమయంతి సిఐటియు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.అమ్మన్నాయుడు మాట్లాడుతూ ఈ రోజు పొలాకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశం జరిగిందని అన్నారు. ఇటీవలె ఇఓ నల్లి రవికుమార్ కు రాష్ట్ర స్థాయి అవార్డు వచ్చిన సందర్భంగా ఆశాలంతా అభినందనలు తెలిపితే సహించలేని ఎ.యన్.యమ్ కమల తన భర్తను, మరో నలుగురు మగవాళ్ళను రప్పించి ఆశాలకు మీరు ఇఓను సన్మానం చేయడమేంటి అని దుర్భాషలాడుతూ నువ్వు సన్మానం చేయించుకుంటావా నిన్ను చంపిస్తాం అంటూ తీవ్రంగా కొట్టి, ఆశాలపై రాయలేని భాషలో పరుశ పదజాలంతో దూషించి దాడి చేశారని తెలిపారు. ఆశాల ఆందోళనకు ఎ.యన్.యమ్ లు, యమ్.ఎల్.హెచ్.పి లు, ఆసుపత్రి సిబ్బంది మద్దతు తెలిపారు. ఎ.యన్.యమ్ ఆదాడ.కమల వ్యవహారశైలి సరిగా ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.శైలజ, జి కృష్ణవేణి, యమ్ హైమావతి, పి లక్ష్మికాంతం, పి సరోజిని, యమ్.రాజేశ్వరి, జి.పూర్ణ తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయిలో మొదటి స్థానం



**పోలాకి మార్చి 10 మేజర్ న్యూస్** : పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన వారోత్సవాల్లో భాగంగా మండలస్థాయి సెమినార్ అండ్ క్విజ్ పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలలో ఈదులవలస పీఎంశ్రీ మోడల్ స్కూల్ విద్యార్థులు మొదటి స్థానాన్ని సాధించారు వీరు ఈ నెల 12 వ తారీఖున జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. వీరిని ప్రిన్సిపల్ పైడి ప్రవీణ ఉపాధ్యాయుల బృందం అభినందించారు. జిల్లాస్థాయిలో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

# సైన్స్ వారోత్సవాల మండస్థాయి విజేతలు



**నరసన్నపేట మార్చి 10 మేజర్ న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విజ్ఞాన వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులకు, వ్యాసరచన, సెమినార్, డ్రాయింగ్, ఫ్యాన్సీ డ్రెస్, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మండల స్థాయి విజేతలుగా కొంతమంది విద్యార్థులును ఎంపిక చేశారు. మండల స్థాయి విద్యార్థులు వీరే1. పెయింటింగ్ విభాగంలో బోర్డు ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న వై కిరణమైయి ను ఎంపిక చేశారు. ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్లో కంబకాయ ఉన్నత పాఠశాల 5వ తరగతి విద్యార్థి కె. చాందిని మండల స్థాయిలో ఎంపికయ్యారు. క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంబకాయ విద్యార్థులు ఎ. ఢిల్లేశ్వరి, జి.హేమంత్, ఎం కార్తీక్, ఎంపికయ్యారు. సెమినార్ కాంపిటీషన్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంబకాయ విద్యార్థి పి సూర్య ఎంపికయ్యారని మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పేటలో కనుమరుగవుతున్న చేతిపంపులు



**నరసన్నపేట మార్చి 10 మేజర్ న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రజల దాహార్తిని తీర్చే చేతిపంపులు గత కొన్నాళ్ళుగా కనుమరుగైపోతున్నాయని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా అవసరాలకు లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన చేతి పంపులు, ప్రజలు దాహార్తి తీర్చేందుకు ఎన్నో సేవలు అందించాయి. వేసవి కాలంలో త్రాగునీటి కొరతను కొంతవరకు గట్టెక్కించేవి. అయితే నేడు అధికారుల నిర్లక్ష్యం మూలంగా త్రాగునీటి ప్రధాన వనరైన చేతిపంపులు మాయమయ్యే స్థితికి చేరుకున్నాయి. స్వార్థ పూర్తి రాజకీయాలకు, అధికారాలకు చేతిపంపు బలైపోవడం ప్రజల పట్ల పాలకులకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపిస్తుంది. కరెంటుతో పని లేకుండా సేవ చేసే చేతిపంపు కోసం ప్రజలు వెతుకులాడుతున్నారు. సుదూర ప్రాంతం నుంచి నరసన్నపేట పట్టణానికి త్రాగునీరు అందించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నంలో ఒక శాతం ఖర్చుతో చేతిపంపులను నిర్వహించవచ్చు. ప్రజల దాహార్తిని తీర్చవచ్చు. కానీ అధికారులు మాత్రం అటువంటి చర్యలు చేపట్టేందుకు సుముఖంగా లేరు. కానరాకుండా పోతున్న, కనుమరుగవుతున్న చేతిపంపులను పునః ప్రతిష్ట చేయాలని, ప్రజల దాహార్తిని తీర్చాలని పట్టణ ప్రజలు అధికారులకు దాహంతో కూడిన విన్నపాలను విన్నవించుకుంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారని ఎదురుచూస్తున్నారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు అధికారులకు ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నారు. చేతి పంపులు నిర్వహణకు ఏర్పాటుకు ఏమాత్రం సహకరిస్తారో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు..

# ఉపాధి అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం



**కోటబొమ్మాళి, మార్చి 10, మేజర్ న్యూస్:** ఇటీవల మండలంలో జరిగిన ఉపాధి అభివృద్ధి పనులను కేంద్ర బృందం పరిశీలించింది. మంగళవారం మండలంలోని కొత్తపేట, గంగరాం పంచాయతీలలో జరుగుతున్న సిసి రోడ్లు. డ్రైనేజీలు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల, గ్రామ స్థాయిలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం గంగరాం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వారు పరిశీలించి హాజరు పంపించే విధానం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వేతనదారులతో మాట్లాడి వారి యొక్క జీవన విధానాలను, వలసలు నివారణ, అభివృద్ధి వంటి అంశాలను అడిగి తెలుసుకొని సంతృప్తిని వ్యక్తం చేశారు. వీబీజీ జిరామ్‌జి పదకం ద్వారా 125 రోజులు పని దినాలు కల్పించడంతో వేతనదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం. విపిన్ బుంగర్. పంకాజ్, అవినేంద్ర కుమార్, డ్వామా పీడి బి.లవరాజు, పంచాయతీరాజ్ ఈఈ ఎ. సూర్యప్రకాష్, డీఈ ఎం. సుధాకర్, ఏపీడీ కె. శైలజ, ఎంపీడీవో పణీంద్ర కుమార్, ఏపీవో జి. హరిప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈఈ కె. అంజిత్ కుమార్, ఏపీవో జి. హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన వారోత్సవాల్లో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు




**జలుమూరు, మార్చి 10,మేజర్‌న్యూస్:** మండలంలోని 34 పాఠశాలలకు చెందిన విద్యార్థులు విజ్ఞాన వారోత్సవాల్లో భాగముగా మండల స్థాయి నోడలు ఉపాధ్యాయులు ఏపీ మోడల్ స్కూల్లో పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు. జూనియర్స్ పోస్టర్ పెయింటింగ్లో జలుమూరు మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థి ఎం లోచన అదే విధముగా జూనియర్స్ ఫ్యాన్సీ డ్రెస్ విభాగంలో ఎంపియుపిఎస్ రావిపాడు విద్యార్థి జి జాహ్నవి జిల్లా స్థాయికి ఎంపిక అయినట్లు తెలిపారు. సీనియర్స్ విభాగంలో 6,7,8 తరగతి విద్యార్థులు క్విజ్ కాంపిటీషన్లో జడ్పీహెచ్ఎస్ య లమంచిలి విద్యార్థులు బి వెంకటరమణ, బి కేశవరావు, ఎస్ భవాని శంకర్, అదేవిధము గా వక్తృత్వ పోటీలలో ఏపీ మోడల్ స్కూల్ కి చెందిన ఎన్ రూపీస్ ఎనిమిదో తరగతి విద్యార్థి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ విధముగా జిల్లా స్థాయికి ఎంపిక పట్ల ఆయా స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమార్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ సర్వే పూర్తి చేయాలి



**కోటబొమ్మాళి, మార్చి 10, మేజర్‌న్యూస్:** యూనిఫైడ్ సర్వే 100శాతం పూర్తి చేయాలని పశువైద్య ఉప సంచాలకులు డాక్టర్ చందక నరసింహులు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక పశువైద్య కార్యాలయంలో జలుమూరు, కోటబొమ్మాళి పారా వెట్ సిబ్బంది, రైతు సేవాక్ కేంద్ర పశు సంవర్ధక సహాయకులు, గోపాల మిత్రలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతీ నెల కూడా క్రమం తప్పకుండా నెలవారీ పీరియాడికల్ నివేదికలు ఇవ్వాలని, పిల్లిముసర వ్యాధి (చీడ పారుడు) మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని, కృత్రిమ గర్భధారణ ప్రక్రియ, చూడి పరీక్షలు, పుట్టిన దూడలు అన్నియు భారత్ పశుదాన్ ఆప్ లో నమోదు చేయాలని, పశు ఆరోగ్య శిబిరాలు జరిగే సమయములో వలస వెళ్లిన సన్నజీవాల పెంపకం దార్లకు నట్టల నివారణ మందులను పంపిణీ చేయాలని ఆయన సూచించారు. అలాగే గొర్రెల/మేకల సహకార సంఘాలలో మహిళలను సభ్యత్వ నమోదు చేయాలని, పేడ మరియు రక్త పరీక్ష నమూనాలను..టెక్కలి లో నెలకొల్పిన పరీక్ష కేంద్రమునకు తీసుకువెళితే అక్కడ ఉచితంగా పరీక్షలు నిర్వహించి పరీక్షలలో నాణ్యతను పెంచుకోవలన్నారు. ఈ కార్యక్రమములో స్థానిక సహాయ సంచాలకులు డా. మందా లోకనాథము, నిమ్మాడ పశువైద్యాధికారి డా. ఎల్. కిరణ్ కుమార్, నిమ్మాడ పశువైద్యాధికారి డా. ఎమ్. ప్రజ్ఞ చైతన్య, జలుమూరు మండల పశువైద్యాధికారి డా. ఎమ్.దీప్తి, మరియు కోటబొమ్మాళి ఉ జలుమూరు పారా వెట్ సిబ్బంది , రైతు సేవక్ కేంద్ర పశు సంవర్ధక సహాయకులు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

# లేగ దూడలు వ్యాధులు పట్ల పోషకులకు అవగాహన ఉండాలి



**సంతబొమ్మాళి, మార్చి 10, మేజర్‌న్యూస్** :సంతబొమ్మాళి మండలంలో లక్కివలస గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో లేగ దూడలు పోటీ శిబిరం మంగళవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా కార్యనిర్వహణాధికారి డాక్టర్ సిహెచ్ సత్య ప్రకాష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేగ దూడలు వ్యాధుల పట్ల ఖచ్చితమైన అవగాహన పశుపోషకులు అందరికీ ఉండాలని సూచించారు. సంతానోత్పత్తికి ఉపయోగపడని పాడి పశువులను పశు వైద్యుల సూచనలు, సలహాలతో వైద్యం చేయించుకుని సంతానానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం పాడి పశువుల కొనుగోలు రేట్లు ఎక్కువగా ఉండటం వల్ల, పశువుల కొనుగోలు చేయడం కష్టమని, అందువలన తమ దగ్గర ఉన్న పశువులనే సంతానానికి పనికి వచ్చే పశువులుగా మార్చుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆడదూడల ఉత్పత్తి పథకాన్ని పాడి రైతులందరూ ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్క పాడి రైతు పశు వైద్యుల సూచనలు సలహాలు పాటించలన్నారు . ఈ శిబిరంలో 41 లేగ దూడలు పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన లేగ దూడలకు బహుమతులు అందించారు . ఈ కార్యక్రమంలో టెక్కలి ఉప సంచాలకులు డాక్టర్ సిహేచ్.నరసింహులు, టెక్కలి సహాయ సంచాలకులు డాక్టర్.బి.వెంకట రమణ, డాక్టర్.కె.జె.చాకవర్తి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ వి.డి.కె.కొత్తూరు, టెక్కలి, డా.ఆర్.రాజ్ కిరణ్ రెడ్డి, వీఏఎస్, సంతబొమ్మాళి, డా.జి.గౌతమ్, వీఏఎస్, కొల్లిపాడు. ప్రజాప్రతినిధులు దూపాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ముఖ్య మంత్రి సహాయనిధి

**- 9 మంది లబ్ధిదారులకు రూ, 7.5 లక్షల అందజేత**



**కోటబొమ్మాళి, మార్చి 10, మేజర్ న్యూస్:** రాజకీయాలకు అతీతంగా ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా పేద వర్గాలను కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వివిధ అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు9 మంది లబ్ధిదారులకు రూ, ఏడు లక్షల 50 వేలు లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషిచేస్తున్నారని అన్నారు. నియోజకవర్గం లో ఏ ఒక్కరు వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు.పేదలకు కూటమి ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్యసహాయం అందజేయడం జరుగతుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధి దారులు వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబునాయుడు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన మంత్రి వర్యులకు బాధితులు ప్రత్యేక కృ తజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు అజయ్ కుమార్, బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

# మూలపేటలో స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్



**మునగపాక మార్చి 10 మేజర్ న్యూస్** మండలంలో మూలపేట పంచాయతీ గ్రామంలో స్మశాన వాటికలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో మంగళవారం స్మశాన వాటిక మొత్తం శుభ్రపరచామని సర్పంచ్ బి సెట్టి గంగ అప్పలనాయుడు తెలిపారు, స్మశాన వాటిక లోని సమస్యను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టామని, అలాగే రోడ్డు ఇరవైపులు ఉన్న వేస్ట్ మొక్కలను తొలగించామని, మా పంచాయతీ పాలకవర్గం ఎప్పటికప్పుడు గ్రామ అభివృద్ధి, మంచినీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు అలంకరణ, పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మొల్లేటి గంగాధర్, వార్డు మెంబర్లు , తదితరులు పాల్గొన్నారు

# మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు



**అచ్చుతాపురం యలమంచిలి, మార్చి 10** :పట్టణంలో రైల్వేస్టేషన్ వద్ద ఆరు మద్యం సీసాలు కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు టౌన్ ఎస్ఐ కె.సావిత్రి సోమవారం తెలిపారు. ముందుగా అందిన ఖచ్చితమైన సమాచారం మేరకు, సిబ్బంది తో కలిసి రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్ననానేపల్లిసూరిబాబు పాన్ షాప్ వద్ద తనిఖీలు నిర్వహించాను. ఈ తనిఖీలలో షాప్లో ఉన్న ఒక సంచిలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలు గుర్తించబడినవి. పరిశీలించగా 6 మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించారు. మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై అక్కడ ఉన్న వ్యక్తిని విచారించగా వేర్వేరు షాపుల్లో మద్యం కొనుగోలు చేసి తన షాప్ లో ఎక్కువ ధరకు విక్రయించడానికి నిల్వ ఉంచినట్లు ఒప్పుకున్నాడు. ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం విక్రయించడం చట్టరీత్యా నేరమని అతనికి తెలియజేసి, సదరు మద్యం సీ సాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నటు తెలిపారు

## 37వ రోజుకి చేరిన పంచదార్ల దళిత రైతుల ఆందోళన



**అచ్చుతాపురం రాంబిల్లి10 మేజర్ న్యూస్** :రాంబిల్లి మండలంలోని పంచదార్ల గ్రామంలో దళిత రైతులు, తమ డి పట్టా భూములు ఎవరికి ఇవ్వమని, ఆందోళన చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్ సోనీ వుడ్ ఎపిపిఎస్ సి నంబర్ నాసా డైరెక్టర్ లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలైన దళిత రైతులకు, ప్రభుత్వం పేదరైతులు సాగులో ఉన్న భూములను, పేదలుగా గుర్తించి 1978లో డీ పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. అప్పటినుంచి వారు జీడిమామిడి యూక్లిప్టస్వంటి చెట్లు పెంచుకొని జీవిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పుడు ఉన్నఫలంగా వీరు భూములు లాక్కోవాలని చూడడం అన్యాయమని తెలిపారు. వీరికి ఈ భూమిలో జీవనాధారం తప్ప, మరి ఆధారం లేదన్నారు. ఈ భూములపై, రైతు భరోసా, ప్రభుత్వం అందిస్తున్న ఇతర సంక్షేమ పథకాలు, ఈ భూములపై బ్యాంకుల్లో అప్పులు చేసుకుని కూడా, ఇతర పనులు చేసుకుని కూడా జీవిస్తున్న పేదలను పట్టుకొట్టడం అన్యాయం అన్నారు. ప్రభుత్వం, అధికారులు, ఇప్పటికైనా వీరికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత రైతులందరూ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి



**- నివాళులర్పించిన సావిత్రిబాయి పూలే మహిళ సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలు వాణిశ్రీ**

**అచ్చుతాపురం మార్చ్ 10 మేజర్ న్యూస్**:సావిత్రిబాయి పూలే లిసావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం వెంకటాపురం గ్రామంలో శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రం వద్ద సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలు వాణిశ్రీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సావిత్రిబాయి పూలే చేసిన సామాజిక సేవలు కొనియాడి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ సమాజం మనకేం చేసింది అని కాకుండా సమాజానికి మనం ఏమి చేశామని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ మంచి సమాజం కోసం పనిచేయాలని తెలిపారువాణిశ్రీ సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం పూలే పేరు మీద సావిత్రిబాయి పూలే సంక్షేమ భరోసా సంఘం ఏర్పాటు చేసి మహిళల ఐక్యత,అభివృద్ధి, సంక్షేమం,భద్రత కోసం నిరంతరం భరోసా ఇచ్చుట కొరకు క్రుషి చేయడం జరుగుతుందని కావున ప్రతీ మహిళా ఈ మహిళా సంక్షేమ భరోసా సంఘం లో జాయిన్ అయ్యి ఐక్యత తో ఉండాలని తెలిపారు వర్ధంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం వెంకటాపురం గ్రామంలో శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రం వద్ద సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ భరోసా సంఘం అధ్యక్షురాలు వాణిశ్రీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ హాజరై మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సావిత్రిబాయి పూలే చేసిన సామాజిక సేవలు కొనియాడి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ సమాజం మనకేం చేసింది అని కాకుండా సమాజానికి మనం ఏమి చేశామని గుర్తెరిగి ప్రతి ఒక్కరూ మంచి సమాజం కోసం పనిచేయాలని తెలిపారువాణిశ్రీ సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం పూలే పేరు మీద సావిత్రిబాయి పూలే సంక్షేమ భరోసా సంఘం ఏర్పాటు చేసి మహిళల ఐక్యత,అభివృద్ధి, సంక్షేమం,భద్రత కోసం నిరంతరం భరోసా ఇచ్చుట కొరకు క్రుషి చేయడం జరుగుతుందని కావున ప్రతీ మహిళా ఈ మహిళా సంక్షేమ భరోసా సంఘం లో జాయిన్ అయ్యి ఐక్యత తో ఉండాలని తెలిపారు.

## గుడ్ల కోళ్లఫారం అనుమతులు రద్దు చేయండి

- గ్రామ సభలో చర్చించకుండా తీర్మానం జారీ
- పాడి పశువులకు దీర్ఘకాలిక వ్యాధులు ప్రభలుతాయి



**అనకాపల్లి, మార్చి 10, మేజర్ న్యూస్:** జిల్లాలోని చికికాడ మండలం చెట్టుపల్లి గ్రామంలో పంచాయితి పాలకవర్గం, సర్పంచ్ కలిసి మా గ్రామంలోని మా గ్రామ రెవెన్యూ పరిధిలో పశువుల పాకలకు సమీపం సద్ద కోళ్ల ఫారంను ఏర్పాటుకు గ్రామ ప్రజలకు తెలియకుండా, గ్రామ సభలో చర్చించకుండానే వారి యొక్క స్వార్థం కొరకు డబ్బులకు అమ్ముడుపోయి ప్రస్తుత పాలకవర్గ సభ్యులు ఆ గుడ్లు కోళ్ల ఫారం" ను ఏర్పాటు చేయుటకు తీర్మానం చేసారు. ఆ ఫారం మా గ్రామమునకు సమీపాన పశువుల పాకలకు భవిష్యత్తులో దీర్ఘకారమైన వ్యాధులు, గాలి కాలుష్యం నీటి కాలుష్యం కూడా చెంతుతాయని మేము విశ్వసిస్తున్నామన్నారు. తూ యందు దయంచి ఆ తీబ్మానం, రద్దుపరచి మా గ్రామము నందు అటమంటి ఫారం ఏర్పాటు చేసుకోనుటకు అనుమతులు ఇవ్వలేదని తమరు కోరుకుంటూ హృదయపూర్వకముగా ప్రార్థిస్తూ ఉన్నామని పాతాళం చిన్న అప్పారావు తదితరులు సోమవారం జిల్లా కలెక్టరును ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కోరారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాలు

## - ఏప్రిల్ 30 లోపు చెల్లిస్తే వడ్డీ మాఫీ




**హుకుంపేట, మార్చి 10,** మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన లబ్ధిదారులకు అద్భుత అవకాశం కల్పిస్తుంది. జాతీయ షెడ్యూల్ కులాల ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకున్నవారికి అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వాహనాల కోసం అలాగే స్వయం ఉపాధి రుణాలు పొందిన వారికి వడ్డీ మాఫీ అవకాశం కల్పిస్తున్నారు. స్వయం ఉపాధి పథకంలో భాగంగా కేంద్రం నిధులతో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గతంలో రుణాలు మంజూరు చేశారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన లబ్ధిదారులకు ఈ రుణాలు మంజూరు చేశారు. అయితే ఆ తర్వాత కాలంలో కొత్త రుణాలు విడుదల చేయడం నిలిచిపోయింది.దీనికి తోడు పాత రుణాల వసూలు కూడా ఆగిపోయింది. రుణాలు పొందినవారి నుంచి నెలవారీ ఈఎంఐలు కూడా నిలిచి పోయిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రుణాల వసూలు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వడ్డీ మాఫీ అవకాశం కల్పిస్తుంది. 2015-16నుంచి 2018-19 మధ్య కాలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులు.. నిర్ణిత వ్యవధి లోపు చెల్లించాలి. ఈ రుణాలను విడతల వారీగా చెల్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ మేరకు 2025,డిసెంబర్ 31న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ జీఓ కూడా జారీ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ 30వ తేదీ లోపు రుణం మొత్తం చెల్లించిన లబ్ధిదారులకు వడ్డీ మాఫీ పథకం వర్తింపజేయనున్నారు. అయితే కొన్ని జిల్లాలలో లబ్ధిదారుల నుంచి ఈ వడ్డీ మాఫీ పథకానికి ఆశించిన స్థాయిలో స్పందన రావటం లేదు. దీనితో అధికారులు సిబ్బంది మీద రుణాల వసూళ్లకు ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. అలాగే కొన్ని ప్రాంతాలలో రుణాల రికవరీ డ్రైవ్ల కూడా నిర్వహిస్తున్నారు. మరోవైపు ఎన్ఎస్ఎఫ్డీసీ, జాతీయ సఫాయికర్మచారిల ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ సహాయంతో లబ్ధిదారులఎబ ఈ లోన్లు ఇచ్చారు. స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేవారికి రూ. 4లక్షల నుంచి రూ. 6లక్షల వరకూ రుణం మంజూరు చేశారు.ఇందులో లబ్ధిదారులకు 45శాతం వరకూ రాయితీ కూడా అందించారు. మిగతా 55శాతం రుణంలో 53శాతన్ని ఎన్ఎఫ్డిసీ కింద లోన్ ఇచ్చిన ప్రభుత్వం.. లబ్ధిదారుడి వాటా రెండు శాతంగా నిర్ణయించింది. దీనికి ఆరు శాతం వడ్డీ విధించారు. అలాగే వాహనాల కొనుగోలు ఇచ్చిన రుణాలలో 35శాతం రాయితీ కూడా ఇచ్చారు.

## జాకర వలసలో త్రాగునీరు, సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలి

### – సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమ్మిడి సింహాచలం...



**దుంబ్రిగుడ, మార్చి 10, మేజర్‌న్యూస్:** మండలంలోని లై గండా పంచాయితీ జాకర వలస గ్రామంలో త్రాగునీరు, సిసి రోడ్డు సౌకర్యం తక్షణమే కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె సింహాచలం డిమాండ్ చేశారు. మంగళవారం ఆ గ్రామంలో ఆయన సందర్శించి గ్రామాన్ని పరిశీలించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సౌకర్యం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీటి సౌకర్యం లేక గడ్డవాగుల నుంచి తాగునీటి సేకరిస్తూ పలు రోగుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవికాలం ప్రారంభం కావడంతో త్రాగునీటి కోసం మరింత తీవ్రమైన ఇబ్బందులు పడే అవకాశం ఉందని, ఈ విషయంపై అధికారులు దృష్టి పెట్టి తక్షణమే తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో సిసి రోడ్డు నిర్మించకపోవడం వల్ల వర్షాకాలంలో బురదమయంగా మారి గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని చెప్పారు. దీనిపై కూడా మండల అధికారులు దృష్టి పెట్టి గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు నిర్మాణానికి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ వి ఆర్ ఎస్ ఫోన్ కాల్స్ పై అవగాహన



**దుంబ్రిగుడ, మార్చి 10, మేజర్‌న్యూస్:** స్థానిక మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా! లేదా అనే దానిపై ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్స్ పై ఏ విధంగా స్పందించాలనే దానిపై మంగళవారం కొల్లాపూటు, కోర్రాయి పంచాయితీలో గిరిజనులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ త్రివేణి మాట్లాడుతూ రెవెన్యూ శాఖతోపాటు మండల స్థాయి అధికారులు రికార్డు ఆఫ్ రైట్, సర్వే నివేదికలు, పబ్లిక్ గ్రీవెన్స్, సివిల్ సప్లయ్, పెన్షన్, అంగన్వాడీ టేక్ హోమ్ రేషన్ వంటి పథకాలు అందుతున్నాయా లేదా అందినప్పుడు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా! మీకు అవి అందినప్పుడు అధికారులు ప్రవర్తన ఏ విధంగా ఉన్నది అని వారితో చర్చించి, ప్రభుత్వం నుండి వచ్చిన ఫోన్ కాల్ కి ఎలా రెస్పాండ్ అవ్వాలి అని దానిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, విఆర్ఓ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి ప్రభుత్వ బడులు మూల స్తంభాలు




**దుంబ్రిగుడ, మార్చి 10, మేజర్‌న్యూస్:** దేశ అభివృద్ధికి ప్రభుత్వ బడులు మూల స్తంభాలు లాంటివని యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే రఘునాథ్ ఎస్ కన్నయ్య చెప్పారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని లక్క వారపు సంతలో ప్రభుత్వ బడిలోనే విద్యార్థులను చేర్పిద్దాం.. ప్రభుత్వ బడులను కాపాడుకుందాం అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదువుకున్న అనేకమంది ఐఏఎస్ ,ఐపీఎస్ గ్రూప్ 1, గ్రూప్ 2 వంటి ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం అనేకమంది విద్యార్థులు మధ్యలో బడులు మానేసి బాల్య వివాహాలు చేసుకుంటున్నారని అటువంటి జోలికి వెళ్లకుండా బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు. విద్యార్థులు గంజాయి డ్రగ్స్ వంటి వ్యసనాలకు వెళ్లకుండా బాగా చదువుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ బాలకృష్ణ కె రాజారావు, కోశాధికారి దుక్కు, ఎంటిఎస్ విభాగ నాయకులు ఏం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు

**హుకుంపేట, మార్చి 10,** మేజర్‌న్యూస్: అల్లూరి జిల్లా హుకుంపేట మండల కేంద్రంలోని కేజీబీవీలో 6వ తరగతి లో 40సీట్లు,ఇంటర్మీడియట్ (బైపి సి)మొదటి సంవత్సరంలో 40సీట్లు ఖాళీగా ఉన్నాయని స్పెషల్ ఆఫీసర్ అనిత తెలిపారు. అర్హత గల విద్యార్థినిలు ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## గ్లూకోమా వారోత్సవ ర్యాలీ



**దుంబ్రిగుడ, మార్చి 10, మేజర్‌న్యూస్:** స్థానిక మండల కేంద్రంలో దుంబ్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పి రాంబాబు, అంబిక ఆధ్వర్యంలో గ్లూకోమా వారోత్సవ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి మూడు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పి రాంబాబు మాట్లాడుతూ 35దేళ్లు దాటిన ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకుంటూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎస్ స్వామి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.సంచులు,గ్లాసులు, నాణ్యత గల ఆహారం,అధిక ధరలను నియంత్రించేందుకు త్వరలో అధికారులు, వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు రామన్న, సుమాంజలి,ఎంఈఓ వంతల. త్రినాధరావు,ఇన్చార్జి ఎటి డబ్ల్యూఓ వైకుంతరావు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో జె.జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంను సందర్శించిన అధికారులు



**అరకులోయ, మార్చి 10, మేజర్‌న్యూస్:** అరకులోయ మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని జిల్లా సహిత విద్యా సమన్వయకర్త కె.భాస్కర రావు,మండల విద్యాశాఖ అధికారిణి పి.భారతిరత్నం మంగళవారం తనిఖీ చేశారు. ఇక్కడి కొండవీది ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని సందర్శించిన ఈ అధికారులు ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా పిల్లలకు పద్మ కుమారి ఫిజియోథెరపీ సేవల ద్వారా,ధన్య శ్రీ స్పీచ్ థెరపీ సేవలు ద్వారా,అజయ్ కుమార్ ఆక్యుపేషనల్ థెరపి సేవలు అందించడం ద్వారా పిల్లల్లో చాలావరకు అభివృద్ధి వచ్చిందని భవిత కేంద్రం నిర్వాహకులు తెలిపారు. అనంతరం కొండవీధి పాఠశాల రికార్డులను పరిశీలించారు. పిల్లలు యొక్క అభివృద్ధికి కృషి చేస్తున్న ఐఈ ఆర్ పి బొర్రా.అజయ్ కుమార్ ను జిల్లా సహిత విద్యా అధికారి కె.భాస్కరరావు,మండల విద్యాశాఖ అధికారిణి పి.భారతిరత్నం అభినందించారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరికీ సంపూర్ణమైన మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తున్నందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్బీ. కుమారి, ఉపాధ్యాయిని పుష్పలతకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిలు వాసు, మాణిక్యమ్మ, రమేష్, పద్మ, శ్యామ్, బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతం ఎంబిఏ విద్యార్థుల వియత్నాం సందర్శన

**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 9, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా ఎంబిఏ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అంతర్జాతీయ వ్యాపార పద్ధతులు, విభిన్న సంస్కృతులు, అంతర్జాతీయ విద్యా పరమైన అంశాలపై అవగాహన కలిగించడానికి కొత్తగా ప్రారంభించిన అనుభవ పూర్వక అభ్యాసం (ఎక్స్‌పీరియన్షియల్ లెర్నింగ్) కార్యక్రమంలో భాగంగా గత నెల రోజులుగా వివిధ ప్రాంతాలను సందర్శించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన 510 మంది విద్యార్థులు, 40 మంది అధ్యాపకులు వివిధ అంశాలపై క్షేత్రస్థాయి అధ్యయనానికి ఒరిస్సాలోని గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలను, ముంబాయిలోని నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్, ముంబై పోర్టు అథారిటి, టెక్ మహేంద్ర వంటి సంస్థలను, వియత్నాంలోని వాన్‌లాంగ్ యూనివర్సిటీలను సందర్శించారని స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. ఒరిస్సా పర్యటన ద్వారా పంచాయితీల అభివృద్ధి, ప్రభుత్వ సక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంత అవసరాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఆగ్నేయ ఆసియాలో అత్యంత వేగంగా ఎదుగుతున్న వియత్నాం ఆర్థిక వ్యవస్థ పై అవగాహనకు అక్కడి తయారీ రంగం, ఎగుమతులపై గీతం విద్యార్థులకు స్వయంగా పరిశీలించి తెలుసుకునే అవకాశం లభించిందని డీన్ తెలిపారు. ముంబై సందర్శన ద్వారా ఆర్థిక క్రమశిక్షణపై అవగాహన, స్టాక్ మార్కెట్ మరియు ట్రేడింగ్‌లను అర్థం చేసుకునే అవకాశం లభించిందన్నారు. భవిష్యత్తులో ఈ తరహా కార్యక్రమాలను మేనేజ్‌మెంట్ విద్యార్థులకు మరి కొన్ని నిర్వహిస్తామని డీన్ వెల్లడించారు.

## విద్యుత్ పొదుపుపై ఏపీఈపీడీసీఎల్ వెబినార్

**– పరిశ్రమ, వాణిజ్య విభాగాల వినియోగదారులకు**

**రూ.10 లక్షల ప్రోత్సాహకాలు**

**విశాఖపట్నం, మార్చి 12, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా తమ విద్యుత్ ఖర్చులను తగ్గించుకునే అవకాశాలపై వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రత్యేక వెబినార్ నిర్వహించనుంది. పరిశ్రమలు మరియు వాణిజ్య వినియోగదారుల కోసం "ఎనర్జీ అండ్ కాస్ట్ సేవింగ్స్ -- డిమాండ్ రెస్పాన్స్" అనే అంశంపై గురువారం (మార్చి 12) మధ్యాహ్నం 03:00 గంటలకు ఆన్‌లైన్ వెబినార్ నిర్వహించనుంది. ఈ కార్యక్రమాన్ని ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ డ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఇమ్మడి పృథ్వీతేజ్ ఆదేశాల మేరకు, మద్రాస్ ఐఐటి కి చెందిన ఎనర్జీ టెక్నాలజీ స్టార్టప్ సంస్థ ఎలిమెంట్స్ ఎనర్జీ భాగస్వామ్యంతో కమర్షియల్ విభాగం అధికారులు ఈ వెబినార్ నిర్వహించనున్నారు. ఈ వెబినార్‌లో డిమాండ్ రెస్పాన్స్ విధానం మరియు టైమ్ ఆఫ్ డే టారిఫ్ విధానం గురించి వినియోగదారులకు అవగాహన కల్పించనున్నారు. ఈ విధానంలో విద్యుత్ వినియోగాన్ని పీక్, ఆఫ్-పీక్ మరియు సాధారణ సమయాలుగా విభజించడం ద్వారా పరిశ్రమలు తమ అధిక విద్యుత్ అవసరమయ్యే కార్యకలాపాలను పీక్ సమయాల నుండి ఆఫ్-పీక్ సమయాలకు మార్చుకోవడం ద్వారా విద్యుత్ వ్యయాన్ని తగ్గించుకునే అవకాశాలను వివరించనున్నారు. ప్రతిపాదిత టైమ్ ఆఫ్ డే విధానం ప్రకారం హై టెన్షన్ వినియోగదారులకు ఉదయం 5 నుండి 9 గంటల వరకు మరియు సాయంత్రం 7 నుండి 11 గంటల వరకు పీక్ సమయాలుగా పరిగణించి అదనపు టారిఫ్ అమలు చేయనున్నారు. అలాగే ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్-పీక్ సమయాల్లో పరిశ్రమల వినియోగదారులకు తక్కువ టారిఫ్ ప్రయోజనం అందుబాటులో ఉంటుంది. మిగిలిన సమయాలు సాధారణ టారిఫ్ కింద పరిగణించబడతాయి. అదేవిధంగా 10 హెచ్‌పి పైబడిన లోడుతో ఉన్న లో టెన్షన్ వినియోగదారులకు సాయంత్రం 7 నుండి 11 గంటల వరకు పీక్ సమయాల్లో అదనపు టారిఫ్ అమలు చేయనున్నారు. అలాగే ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్-పీక్ సమయాల్లో తగ్గించిన టారిఫ్ ప్రయోజనం అందుబాటులో ఉండనున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలు మరియు వాణిజ్య వినియోగదారులు విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా విద్యుత్ బిల్లుల్లో ఆదా సాధించడంతో పాటు విద్యుత్ గ్రిడ్ పై ఉండే ఒత్తిడిని తగ్గించడంలో సహకరించగలరని అధికారులు తెలిపారు. అలాగే విద్యుత్ పంపిణీ వ్యవస్థ సామర్థ్యాన్ని మెరుగుపరచడం మరియు పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం దోహదపడనుందని పేర్కొన్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని పరిశ్రమలు మరియు వాణిజ్య వినియోగదారులను ఈ వెబినార్‌లో పాల్గొనాలని సంస్థ ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో సమర్థవంతంగా పాల్గొని విద్యుత్ వినియోగాన్ని మెరుగుపరచిన పరిశ్రమ మరియు వాణిజ్య విభాగాల్లోని ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వినియోగదారులకు మొత్తంగా 10 లక్షల రూపాయల ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వినియోగదారులు మరిన్ని వివరాల కోసం ఏపీఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ (కమర్షియల్) ఎస్.రాజబాబు, లేదా ఎలిమెంట్స్ ఎనర్జీ ఫౌండర్ ఆన్సన్ సాండో ం91-9445613791 ఫోన్ నంబర్

# డా. ముని ఆదర్శ్ ఆచార్యాజీ ఉపన్యాసం



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 9, మేజర్‌న్యూస్:** ప్రఖ్యాత జైన ముని, ఆధ్యాత్మిక మరియు వెల్‌నెస్ నిపుణుడు డా. ముని ఆదర్శ్ ఆచార్యాజీ సోమవారం ఆంధ్రా యూనివర్సిటీ యోగా విలేజ్‌లో విద్యార్థులకు జైనిజం మరియు యోగా తత్వాలపై ప్రేరణాత్మక మరియు ఆలోచనాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన జైన తత్వశాస్త్రంలోని ప్రధాన సూత్రాలు ఆత్మ నియంత్రణ, అహింస, సరళ జీవనం, అంతర శుద్ధి అని వివరించారు. ఈ విలువలు కేవలం మతపరమైన ఆలోచనలు మాత్రమే కాకుండా సమతుల్యమైన మరియు ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి ఉపయోగపడే ఆచరణాత్మక మార్గదర్శకాలు అని ఆయన అన్నారు. జైన తత్వశాస్త్రపు భావజాలం యోగ సాధన లక్ష్యాలతో ఎంతో దగ్గర సంబంధం కలిగి ఉందని ఆయన తెలిపారు. ఈ రెండు సంప్రదాయాలు మనస్సు, శరీరం మరియు ఇంద్రియాలపై ఆధిపత్యాన్ని సాధించి అంతర సమతుల్యతను మరియు ఆధ్యాత్మిక అవగాహనను పెంపొందించడానికి మార్గం చూపుతాయని ఆయన చెప్పారు. "యోగ మరియు జైన తత్వం రెండూ ఆత్మ నియంత్రణ, మైండ్‌ఫుల్‌నెస్, నైతిక జీవనం అనే విలువలను బలంగా ప్రోత్సహిస్తాయి. ఈ సూత్రాలను నిజాయితీగా ఆచరిస్తే మనలో అంతర శాంతి ఏర్పడి ఉన్నత చైతన్యం మేల్కొంటుంది,అని ఆచార్యాజీ విద్యార్థులతో సంభాషిస్తూ చెప్పారు. యువత సరళ జీవనం, సమస్త జీవుల పట్ల కరుణ, నియమబద్ధమైన జీవన విధానంను అలవాటు చేసుకోవాలని ఆయన ప్రోత్సహించారు. ఈ విలువలు వ్యక్తిగత ఆరోగ్యం మరియు మనశ్శాంతిని పెంపొందించడమే కాకుండా సమాజంలో శాంతి మరియు సామరస్యాన్ని పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ యోగా మరియు కాన్షస్నెస్ అండ్ ఫిలాసఫీ విభాగాధిపతి ప్రొఫెసర్ రమేష్ బాబు సభకు స్వాగతం పలికి, ఆధునిక యోగా విద్య మరియు వెల్‌నెస్ రంగంలో జైన తత్వశాస్త్రపు ఆలోచనలు ఎంత ముఖ్యమో వివరించారు. ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ మరియు ఐ ఐ ఏ ఎం ప్రొఫెసర్ అఫ్ ప్రాక్టీస్ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ మాట్లాడుతూ, సమాజంలో శాంతి మరియు సామరస్యాన్ని పెంపొందించడంలో ఆధ్యాత్మిక జ్ఞానం భావోద్వేగ మేధస్సు పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని ఆచార్యాజీ ఉపన్యాసాన్ని ఆసక్తిగా విని, ఆధునిక జీవితంలో జైన విలువలు మరియు యోగ సాధన ప్రాముఖ్యతపై చర్చించారు. ఉపన్యాసం ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల భాగంగా నిర్వహించబడింది. ప్రాచీన జ్ఞానాన్ని ఆధునిక విద్యతో అనుసంధానిస్తూ విద్యార్థులకు వివిధ ఆధ్యాత్మిక సంప్రదాయాలను పరిచయం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యంగా ఉంది.

# బొత్సకు వాసుపల్లి గణేష్ కుమార్ పరామర్శ

**– కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న బొత్స – తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్ష**



**అక్కయ్యపాలెం, మార్చ్ 10, మేజర్‌న్యూస్:** అస్వస్థతకు కోలుకుంటున్న వైఎస్సార్సీపీ నేత, ఏపీ మండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణను విశాఖ దక్షిణ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లో ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యం నుంచి పూర్తిగా కోరుకునే వరకు విశ్రాంతి తీసుకోవాలని కోరారు. ఇటీవల తరుచూ ఆయన అస్వస్తకు గురవడం పట్ల గణేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిందని, దీంతో ఆయనను హైదరాబాద్‌కు కూడా జరిగిందని, సిటీ న్యూరో సెంటర్‌లో చికిత్స అందించారని, కాగా ఆ తర్వాత ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారని అన్నారు. కానీ మళ్లీ మండలిలో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ మరోసారి అస్వస్థతకు గురి కావడం ఆందోళన కలిగించిందని చెప్పారు. ద్రవ్య వినిమయ బిల్లు పై ప్రసంగిస్తుండగా బొత్స అస్వస్తతకు లోనయ్యారని, వెనక్కి తుళ్లి పడబోతుండగా మరో సభ్యుడు పట్టుకున్నారని, బొత్స ఆరోగ్య పరిస్థితిని గుర్తించిన మండలి ఛైర్ ను ఓసారి వాయుదా వేశారని కూడా తెలిపారు. సభ నుంచి తన ఛాంబర్‌కు వచ్చిన బొత్సకు అసెంబ్లీలోని వైద్యులు వైద్య పరీక్షలు చేశారని, బొత్సకు బీపీ కాస్త ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన వైద్యులు బొత్సకు చికిత్స అందించే వైద్యులతో మాట్లాడి మందులు ఇచ్చి పంపారని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం పట్ల వైసిపి క్యాడర్ అంతా ఆందోళనతో ఉన్నట్లు చెప్పారు. పార్టీ సీనియర్ నాయకుడైన బొత్స పూర్తిగా కోలుకొని, తిరిగి చురుకుగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనాలని గణేష్ కుమార్ ఆకాంక్షించారు.

# అదృశ్యం కేసులను ఛేదించిన పోలీసులు

**– కంచరపాలెం పోలీసుల చాకచక్యంతో ఇద్దరి ఆచూకీ గుర్తింపు – సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగింత**







**కంచరపాలెం, మార్చి 10, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన రెండు వేర్వేరు అదృశ్యమైన కేసుల్లో పోలీసులు వేగంగా ఛేదించారు. మిస్సింగ్ అయిన ఇద్దరి ఆచూకీని గుర్తించి, వారిని సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కంచరపాలెం పోలీసుల సమన్వయంతో చేపట్టిన గాలింపు చర్యల ద్వారా మిస్సింగ్ అయిన వ్యక్తులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. రెండు మిస్సింగ్ కేసులను త్వరితగతిన ఛేదించి, బాధితులను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించిన కంచరపాలెం పోలీసులను నగర పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి అభినందించారు.

# రసాభాసగా మండల సర్వసభ్య సమావేశం

**– సమస్యల పరిష్కారానికి చర్యలు : ఎంపీడీవో**



**అరకులోయ, మార్చి 10, మేజర్‌న్యూస్:** మండల పాలకవర్గ సభ్యులు, ప్రభుత్వ అధికారుల వాగ్వాదం,నిలదీతలతో మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది.గిరిజన రైతులకు కాఫీ నష్టపరిహారం చెల్లింపు, భూముల రీ సర్వే అనంతరం పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ,గిరిజన గ్రామాల్లో విద్యుత్ సదుపాయం కల్పించే తదితర అంశాలపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు గిరిజన ప్రజాప్రతినిధుల మధ్య వాదోపవాదాలు,నిలదీత వంటివి జరిగాయి.మండల పరిషత్ పురాతన సమావేశ మందిరంలో ఎంపీపీ ఆర్. ఉషారాణి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఎ. లవరాజు మండలంలోని గిరిజన గ్రామాల్లో ఇంతవరకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాల అమలు వంటి వాటిపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.మండల కేంద్రంలోని పలు వీధుల్లో, గిరిజన గ్రామాల్లో కాలం చెల్లిన విద్యుత్ స్తంభాలను తొలగించి ఆ స్థానాల్లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని,లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని, అవసరమైన చోట కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ దురియా.ఆనంద్ కుమార్, సర్పంచులు చినబాబు, పెట్టెలి.సుస్మిత డిమాండ్ చేశారు.పంట భూములకు సాగునీరు అందించేందుకుగాను చెక్ డ్యాములు నిర్మించాలని, శిథిలావస్థకు చేరిన చెక్ డ్యాంలను మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సర్పంచులు పాడి.రమేష్,దురియా. భాస్కరరావు,చినబాబు కోరారు.గిరిజన రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఏరియా ఆసుపత్రి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని పాలకవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో గంజాయి సాగు, నాటు సారా తయారీ విక్రయాలను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ ను ఎంపీటీసీలు,సర్పంచులు కోరారు.మండలంలో భూముల రీ సర్వే అనంతరం 1,745 మంది రైతులకు ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసినట్టు డిప్యూటీ తహసిల్దార్ మత్స్యరాజు తెలిపారు.50 హెక్టార్లలో మొక్కల పెంపకం చేపట్టి రైతులకు ఉచితంగా పంపిణీ చేసినట్టు అటవీశాఖ రేంజి అధికారి బి.కోటేశ్వరరావు సభకు తెలిపారు. ఎంపీటీసీలు,సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్థానిక ఎంపీడీవో ఎ.లవరాజు పాలకవర్గ సభ్యులకు హామీ ఇచ్చారు.కల్తీ సరుకులు, ప్లాస్టిక్ సంచులు,గ్లాసులు, నాణ్యత గల ఆహారం,అధిక ధరలను నియంత్రించేందుకు త్వరలో అధికారులు, వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన చెప్పారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు రామన్న, సుమాంజలి,ఎంఈఓ వంతల. త్రినాధరావు,ఇన్చార్జి ఎటి డబ్ల్యూఓ వైకుంఠరావు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో జె.జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై విద్యార్థులకు దిశ నిర్దేశం

**– వి.సి.ఎస్.సి ఆధ్వర్యంలో సైబర్ భద్రత సదస్సు – ముఖ్య అతిథిగా హాజరైన సీపీ డా. శంఖబ్రత బాగ్చి**





**గురుద్వార్, మార్చి 10, మేజర్‌న్యూస్:** విద్యార్థులు డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాల నుంచి రక్షణ పొందేందుకు అవగాహన అత్యంత అవసరమని నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి అన్నారు. విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వి.సి.ఎస్.సి) ఆధ్వర్యంలో మంగళవారం సీతమ్మధారలోని ది ప్రెసిడెన్షియల్ స్కూల్‌లో సైబర్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే సమయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. స్కిమ్మింగ్, ఓటీపీ మోసాలు, ఫిషింగ్, విషింగ్, కస్టమర్ కేర్ పేరుతో జరిగే మోసాల గురించి వివరించారు. అలాగే డీప్ వెబ్, డార్క్ వెబ్, క్రిప్టోకరెన్సీ వంటి అంశాల వల్ల ఏర్పడే ముప్పులను కూడా వివరించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత సమాచారం పంచుకునే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద లింకులు లేదా సందేశాలకు స్పందించకూడదని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాల నుంచి రక్షణ పొందేందుకు అప్రమత్తత మరియు సాంకేతిక అవగాహన అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన “ది” ప్రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్, డైరెక్టర్ మరియు ఉపాధ్యాయులకు విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కృష్ణాపురం లో ఘనంగా శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండగ

**పద్మనాభం, మార్చి 10, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో శ్రీ పరదేశమ్మ అమ్మవారి పండగను మంగళవారం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామం లో శ్రీ పరదేశమ్మ అమ్మవారి ఉత్సవాలను గ్రామ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక యువత ముందుగానే నిర్ణయించుకుని ఈ అమ్మవారి పండగలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కృష్ణాపురం గ్రామంలో ఉన్నటువంటి సురాల వారి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఈ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ పండగలకు తమ ఇంటి ఆడపడుచులను బంధువులను ఆహ్వానించి ఎంతో భక్తిశ్రద్ధలతో వేకువజాము నుండి అమ్మవారికి మొక్కుబడిలు తీర్చి అమ్మవారు ఆశీస్సులను పొందుతారు.



# సర్పంచులకు ఎంపీటీసీ సత్కారం



**అరకులోయ, మార్చి 10, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలంలోని పంచాయతీ సర్పంచులకు పెదలబుడు సెగ్మెంట్ ప్రధాన ఎంపీటీసీ దురియా.ఆనంద్ కుమార్ మంగళవారం సత్కరించారు. గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం వచ్చే నెల రెండవ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఎంపీటీసీ సర్పంచులను ఘనంగా సన్మానించారు.స్థానిక మండల పరిషత్ పూర్వపు సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీలకు చెందిన 14 మంది పంచాయితీ సర్పంచులకు ఎంపీటీసీ దురియా.ఆనంద్ కుమార్ పూల బొక్కెలు అందజేసి,శాలువాలు కప్పి సత్కరించి వారి సేవలను కొనియాడారు.సన్మాన గ్రహీతలు ఎంపీటీసీకు కృతజ్ఞతలు తెలిపారు.

# కేజీబీవీలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం




**అరకులోయ, మార్చి 10, మేజర్‌న్యూస్:** 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) లో ప్రవేశాలకు (అడ్మిషన్లు) తాజాగా నోటిఫికేషన్ జారీ అయినట్టు మండలంలోని పద్మాపురం మేజరు పంచాయతీకి చెందిన ఎండపల్లివలస కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎ.జాన్సీరాణి తెలిపారు.ఈ పాఠశాలలో విద్యనభ్యసించేందుకు ఆసక్తి కనబరిచే బాలికలు వెంటనే దరఖాస్తులు చేసుకోవచ్చని ఆమె మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థినీల నుంచి దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియను ఈ నెల12వ తేదీ గురువారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆమె చెప్పారు.వచ్చేనెల1వ తేదీ లోగా బాలికలు దరఖాస్తులు పెట్టుకోవచ్చని,దరఖాస్తులు చేసుకునే ముందు ఇటీవల విడుదలైన ప్రవేశ మార్గదర్శకాలు పరిశీలించాలని ఆమె సూచించారు.వచ్చే విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కోవాలన్నారు.తమ పాఠశాలలో ఆరవ తరగతిలో 40 సీట్లు,ఏడవ తరగతిలో ఒక సీటు,11వ తరగతిలో40 సీట్లు,12వ తరగతిలో11 సీట్లు వంతున ఖాళీగా ఉన్నాయని,ఈ ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు అర్హులైన బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆమె తెలిపారు.8,9,10 తరగతుల్లో సీట్లు ఖాళీగా లేవని కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎ.జాన్సీరాణి స్పష్టం చేశారు.

# దివ్యాంగ విద్యార్థుల సమగ్ర వివరాలను దృష్టి సాఫ్ట్వేర్ లో అప్డేట్ చేయండి

**– రాష్ట్ర పరిశీలకులు మహాలక్ష్మి నాయుడు**

**పద్మనాభం, మార్చి 10, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రెడ్డిపల్లి మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవిత కేంద్రాన్ని రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్య ప్రాజెక్టు దృష్టి రాష్ట్ర పరిశీలకులు బొడ్డు మహాలక్ష్మి నాయుడు, జిల్లా సహిత విద్య సమన్వయకర్త శ్రీమతి ఉప్పలపాటి నీరజ పర్యవేక్షించి దివ్యాంగ విద్యార్థుల వివరాలన్నింటినీ ఈనెల 13వ తేదీలోగా దృష్టి సాఫ్ట్వేర్ లో అప్డేట్ చేయాలని అన్నారు. దీనివలన దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం నుండి అన్ని రకాల సేవలు మరియు సదుపాయాలను కల్పించవచ్చని, విద్యా బోధనను కూడా డిజిటల్ లో సులభంగా బోధించవచ్చని అన్నారు. అలాగే పాఠశాల స్థాయి నుంచి జిల్లా మరియు రాష్ట్రస్థాయి అధికారులు దివ్యాంగ విద్యార్థులకు సేవలు మరియు సదుపాయాలు ఏ విధంగా అందుతున్నాయో, బోధనను ఎటువంటి బోధనా పద్ధతుల ద్వారా అందిస్తున్నారో సులభంగా పర్యవేక్షణ చేయవచ్చని అన్నారు. అలాగే రికార్డులు మరియు రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ దీక్షితులు

# బిట్స్ వైజాగ్ మెగా జాబ్ మేళా సక్సెస్

**– 696 మందికి కొలువులు.. – ఒకే వేదికపై 38 దిగ్గజ కంపెనీలు.. – బాబా ఇన్‌స్టిట్యూట్‌లో ఉద్యోగాల జాతర...**

**– 1786 మంది అభ్యర్థులతో, నిరుద్యోగుల పాలిట వరం 'బిట్స్' జాబ్ ఫేర్...**



**విశాఖపట్నం, మార్చి 10, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం పీఎం పాలెంలోని బాబా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (బిట్స్ )లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా అత్యంత విజయవంతమైంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా నిర్వహించిన ఈ మేళాకు అనూహ్య స్పందన లభించింది. సుమారు 1786 మంది అభ్యర్థులు హాజరుకాగా, వివిధ రౌండ్ల ఇంటర్వ్యూల అనంతరం 696 మంది అభ్యర్థులు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపిక కాగా 368 మంది రెండో రౌండ్ కోసం వెయిటింగ్ లో ఉన్నారు. ఈ జాబ్ మేళాలో టెక్ మహీంద్రా, టాటా ఎలక్ట్రానిక్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హ్యుందాయ్, ఫాక్స్‌కాన్, రిలయన్స్, మిరాకిల్ సాఫ్ట్‌వేర్, కాన్సెంట్రిక్స్ వంటి 38 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొన్నాయి. అభ్యర్థులకు అప్టిట్యూడ్ పరీక్షలు, గ్రూప్ డిస్కషన్లు మరియు పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహించి అక్కడికక్కడే ఆఫర్ లెటర్లను అందజేశారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ కె. శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి యువతకు ఉపాధి అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజన్ బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ జాషువా రాజ్ మాట్లాడుతూ.. బిట్స్ సంస్థపై పరిశ్రమలకున్న నమ్మకానికి ఈ భారీ స్పందనే నిదర్శనమని, భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఒకే వేదికపై ఇన్ని కంపెనీలను చూసి అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు కాలేజీ యాజమాన్యం అభినందనలు తెలిపింది.

## సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో సైబర్ భద్రతపై అవగాహన సదస్సు



**అక్కయ్యపాలెం, మార్చ్ 10, మేజర్‌న్యూస్:** ఈ రోజు సీతమ్మధారలోని ది ప్రెసిడెన్షియల్ స్కూల్ నందు ఈ రోజు సైబర్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పోలీస్ కమిషనర్ మరియు విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ, ఐపీఎస్., ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో పోలీసు కమిషనర్ ప్రసంగిస్తూ, ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల తీవ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే వివిధ రకాల సైబర్ మోసాలైన స్కిమ్మింగ్, ఓటిపి స్కామ్స్, ఫిషింగ , విషింగ్ కస్టమర్ కేర్ ఫ్రాడ్స్ గురించి వాస్తవ ఉదాహరణలతో వివరించారు. అలాగే డీప్ వెబ్, డార్క్ వెబ్ మరియు క్రిప్టోకరెన్సీ వల్ల కలిగే ముప్పులను గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ?సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు, ?ఆన్‌లైన్ ప్రపంచంలో బాధ్యతాయుతమైన ప్రవర్తన మరియు అప్రమత్తత అవసరం అని, నేరం జరిగినప్పుడు ప్రజా భద్రత దృష్ట్యా వెంటనే ఫిర్యాదు చేయవలసిన ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ది ప్రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ శ్రీ మరియు శ్రీమతి డి.ఎస్. ఆనంద్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందించిన సహకారానికి ఎజూజ కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన స్ఫూర్తిదాయక గీతాలను కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయెల్ సంయుక్త దాడులపై నిరసన



**భీమిలి, మార్చి 10, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ భీమిలి కార్యదర్శి కానూరి రాంబాబు ఏఐటీయూసీ నాయకులు కొండపీసిరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ యుద్ధం మనకి ముఖ్యం కాదు శాంతి కావాలి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడవడం వల్ల దేశ ప్రయోజనాలు దెబ్బ తినడానికి ఆస్కారం ఉన్నదని దానివల్ల ప్రజలు నష్టపోతారు ధరలు విపరీతంగా పెరుగుతాయని దీనివల్ల మానవాళి మనుగడ గతి తప్పుతుందని తెలియజేశారు. కొండపేశ్వరరావు మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం ప్రజలందరూ వ్యతిరేకిస్తున్న నరేంద్ర మోడీ మాత్రం నోరు మెదపడం లేదని దీనివల్ల ప్రజలందరూ నష్టపోయి ధరలు విపరీతంగా పెరుగుతాయని తెలియజేశారు గల్ఫ్ దేశాల్లో ఆయిల్ కొల్లగొట్టడానికి ఇది ఒక రకమైన ఎత్తుగాడని తెలిపారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉప సవరించుకోవాలని కోరారు.యథ్థం వలన ఆస్థి నష్టం ప్రాణ నష్టం తప్పా ఎటువంటి ఉపయోగం లేదని యథ్ధ ప్రతీతి వలన సామాన్య ప్రజలు తమ జీవనాన్ని కోల్పోతున్నారని వెల్లడించారు. ఇకనైనా మూడు దేశాలు కళ్ళు తెరచి వాస్తవాన్ని గ్రహించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బోర అప్పలరాజు, చిల్ల నరసింహులు, మాఊరు సన్యాసమ్మ, చెల్లా అప్పలసూరి, సన్నిబాబు, లక్ష్మణ్ రావు, గోవిందరావు, కమ్యానిష్ట్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరంతర్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణి



**మునగపాక, మార్చి 10, మేజర్‌న్యూస్:** మండలంలో టి శిరసపల్లి గ్రామంలో నిరంతర్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరంతర్ సేవ ఫౌండేషన్ వాలంటీర్ కొమ్మోజు వంశీ జన్మదిన సందర్భంగా ఎం పి పి స్కూల్ టి. సిరసపల్లి లో ఎం పి టి సి మద్దాల వీరు నాయుడు చేతులుమీద గా 40 మంది విద్యార్థులుకు స్టీల్ ప్లేట్స్ , స్పూన్స్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎంపీటీసీ వీర్ నాయుడు మాట్లాడుతూ బర్తడే లుకు , ఫ్లెక్సీలకు, దాబాలో, రెస్టారెంట్లలో, అనేక డబ్బులు ఖర్చు పెట్టే బదులు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, మన సంపాదనలో మేరకు సమాజ సేవకు ఉపయోగించడం, ఆత్మ సంతృప్తి కలుగుతుందని వీరు నాయుడు అన్నారు ఈ కార్యక్రమంలో నిరంతర్ సేవా ఫౌండేషన్ చైర్మన్ గణేష్ కొమ్మోజు , బొడ్డేడ . జగ్గారావు ,ఉపాధ్యాయులు మల్లేశ్వరరావు, , కుమారి , నక్క వెంకటరావు , కొమ్మోజు లక్ష్మి , సన్నమ్మడు, విద్యార్థులు,పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయి వైద్య కళాశాలల పోటీల్లో ఎఎంసి కి ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్



**విశాఖఎడ్యుకేషన్, మార్చ్ 10, మేజర్‌న్యూస్:** రాష్ట్ర స్థాయి వైద్య కళాశాల అథ్లెటిక్ పోటీల్లో విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కళాశాల 16 వ సారి ఆల్ ఛాంపియన్ షిప్ సాధించింది. డాక్టర్ ఎన్ టి ఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కాకినాడ రంగారాయ మెడికల్ కాలేజీలో నిర్వహించిన ఎపీ రాష్ట్ర స్థాయి మెడికల్ డెంటల్ కాలేజీల అథ్లెటిక్ మీట్ 2025- 26 విశాఖ ఎఎంసి ఘన విజయం సాధించింది. పురుషుల విభాగంలో 66 పాయింట్లు తో ఓవరల్ చాంపియన్, మహిళల విభాగంలో కూడా 48పాయింటు సాధించి ఓవరాల్ " చాంపియన్ గా నిల్చారు. ఈ సందర్భంగా ఆంధ్రామెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎస్. ఎం సంధ్యాదేవి. లేడీస్ హాస్టల్ డిప్యూటీ వార్డెన్ డాక్టర్ సూర్య ప్రభ. ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ఎన్ పాత్రుడు (పిహెచ్డి ) విజేతలను అభినందించారు

## సంగివలస అమ్మవారి జాతరకు పోటెత్తిన జనం

**– భక్తులకు ఉచిత దర్శనం కల్పించిన ఎండోమెంట్**




**భీమిలి, మార్చి 10, మేజర్‌న్యూస్:** తగరపువలస జీవీఎంసీ రెండో వార్డు పరిధిలో జాతీయ రహదారి కి ఆనుకొని ఉన్న సంగి వలస మూడు గుళ్ళు అమ్మవారు పోల మాంబ అమ్మవార్లు జాతరకు జనం పోటెత్తారు. మంగళవారం ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఆలయ ఈఓ గోవిందరావు భక్తులకు ఉచిత దర్శనం కల్పించారు. మంచినీరు సౌకర్యం, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ ఎస్సై తిరుపతిరావు సిబ్బందితో నిరంతరం పర్యవేక్షించారు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు.జాతర తో జాతీయ రహదారి రోడ్డుమీద లారీలు బస్సులు రద్దీ చోటుచేసుకుంది.ఆలయ సూపర్వైజర్ కోరాడ శ్రీను బృందం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సకల సదుపాయాలు ఏర్పాట్లు చేశారు. సాంస్కృతిక తప్పెట గుళ్ళు కోలాటం,భరతనాట్యం, కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.జాతీయ రహదారి పై పోల మాంబ అమ్మవారి ని అందరూ రోడ్డు ప్రమాదాలు నివారణ తల్లిగా భక్తులు కొలుస్తారు. ఈనెల 15 వ తేదీన ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని భక్తులందరూ పాల్గొనాలని ఆలయ ఈవో తెలిపారు.

## మాజీమంత్రి కురసాల కన్నబాబు ని కలిసిన బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, మార్చి 10, మేజర్‌న్యూస్:** వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా బొడ్డేడ ప్రసాద్ నియమితులైన సందర్భంగా సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు,ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు ని వారి స్వగృహానికి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు,వారితో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి, సిఎస్సి ఈ సభ్యులు బోదెపు గోవింద్ ,81 వార్డు అధ్యక్షులు బొడ్డేడ శివ,80వార్డు అధ్యక్షులు కె ఎం నాయుడు , ఉమ్మలాడ ఎంపీటీసీ మొల్లేటి శంకర్, వెంకట్, తదితరులు కలిశారు

# నీటి భద్రత కోసం సమగ్ర ప్రణాళికలు అవసరం

## - వాటర్ సెక్టార్‌పై క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ప్లానింగ్ వర్క్‌షాప్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, మార్చి 10, మేజర్‌న్యూస్:** వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ, వాతావరణ మార్పుల నేపథ్యంలో నగరాలు ఎదుర్కొంటున్న అత్యంత ముఖ్యమైన సవాళ్లలో నీటి భద్రత ఒకటని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన "వర్క్‌షాప్ ఆన్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ప్లానింగ్ ఫర్ వాటర్ సెక్టర్" కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నీటి వనరులను సంరక్షించడం, సమర్థవంతంగా వినియోగించడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రజలు, సంస్థలు, అన్ని వర్గాల భాగస్వామ్యం అవసరమన్నారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, నీటి వినియోగంలో మితవ్యయం వంటి చర్యలతో పాటు సమగ్ర ప్రణాళికల ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రతను కల్పించవచ్చన్నారు. విశాఖపట్నం నగరం సుస్థిర అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందంజలో ఉందని పేర్కొన్నారు. సమగ్ర వాటర్ సెక్యూరిటీ ప్లాన్ రూపకల్పన, అమలు ద్వారా నగరానికి అవసరమైన నీటి వనరులను పరిరక్షించడంతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన నీటి సరఫరాను అందించవచ్చన్నారు. ఈ సదస్సులో వెలువడే సూచనలు, అభిప్రాయాలు నగరంలో నీటి నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి నీటి బొట్టును సంరక్షించే బాధ్యత మనందరిదని, అందరూ కలిసి పనిచేసి నీటి భద్రత కలిగిన సుస్థిర విశాఖపట్నాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు.

# బాల్యం చిన్నారులకు పోషకాహార చెక్కీలు అందజేత

## - జీవీఎంసీ బాల్యం ప్రాజెక్టు ఆఫీసర్ హెచ్.శంకర్రావు




**విశాఖపట్నం, మార్చి 10, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని 30 బాల్యం కేంద్రాలలో 800 వందల మంది విద్యనభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి లక్ష్యంగా పిల్లలకు అధిక శక్తినిచ్చే పోషకాహార వేరుశెనగ చెక్కిలను దాత తిరుమలరాజు సంపత్ విజ్ఞేష్ వర్మ అందించారని జీవీఎంసీ బాల్యం ప్రాజెక్ట్ ఆఫీసర్ హెచ్. శంకర్రావు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 30 కేంద్రాలలోని 800 మంది పేద, అర్హత ఉన్న బాల్యం విద్యార్థినీ విద్యార్థులకు మంచి పోషక విలువలు కలిగిన మల్టీ గ్రెయిన్ హోమ్ మేడ్ వేరుశెనగ చెక్కిలను దాత తిరుమల రాజు సంపత్ విజ్ఞేశ్ వర్మ ఆరిలోవ ఆపరేషన్ కాలనీ లో నిర్వహించబడుతున్న బాల్యం విద్యా కేంద్రంలో అందించారని ఈ సందర్భంగా వారికి బాల్యం ప్రాజెక్ట్ ఆఫీసర్ కృతజ్ఞతలు తెలిపారు. బాల్యం చిన్నారులకు అందించిన వేరుశెనగ చెక్కిలలో విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్ లతోపాటు ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలు యాంటీ-ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వలన పిల్లలలో శారీరక బలం, మేధస్సు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరింతమంది దాతలు ముందుకు రావాలని, అలాగే జీవీఎంసీ బాల్యం ప్రాజెక్టు ద్వారా పిల్లలకు విద్యతో పాటు ఆరోగ్యం, పోషణ, సంరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్యం ప్రాజెక్టు కో - ఆర్డినేటర్ మోహన్ కుమార్ ఆవుపాటి, సూపర్వైజర్, బాల్యం సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఈవో



**సింహాచలం, మార్చి 10, మేజర్‌న్యూస్:** వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం కొండపైన జరుగుతున్న వివిధ సివిల్ పనులను దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జె. వెంకట్రావు మంగళవారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన పలు అభివృద్ధి పనుల పురోగతిని తనిఖీ చేశారు. లోవ తోట లో నూతనంగా నిర్మిస్తున్న షెడ్డు పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు. పీఏసీ బిల్డింగ్‌లోని టాయిలెట్స్ నిర్వహణ, నీటి సరఫరా మరియు పారిశుధ్యాన్ని పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిరంతరం శుభ్రత పాటించాలని ఆదేశించారు.త్తర రాజగోపురం ఎదురుగా నిర్మించిన షెడ్డులో జరుగుతున్న గ్రానైట్ వర్కు ఇంజనీరింగ్ బృందంతో కలిసి ఇన్స్పెక్షన్ చేశారు. అన్నదానం భవనం లోని కుకింగ్ ఏరియా ఫ్లోరింగ్ పనులను, అలాగే కోల్డ్ స్టోరేజ్ వద్ద జరుగుతున్న పనులను ఈవో గారు ప్రత్యేకంగా పరిశీలించారు. కొండపై ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ పైభాగం ను పరిశీలించి, అక్కడ చేపట్టాల్సిన తదుపరి చర్యలపై చర్చించారు. ఈ పర్యవేక్షణలో ఈవో తో పాటు దేవస్థానం ఈఈ రాంబాబు, డిఈ రామరాజు తాతాజీ, ఏఈ రవి రాజు మరియు ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో పనులన్నీ పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ఈవో అధికారులను ఆదేశించారు.

# మహిళ విద్యకు మార్గదర్శి సావిత్రీబాయి పూలే

## - దేవరాపల్లిలో ఘనంగా వర్ధంతి కార్యక్రమం



దేవరాపల్లి, **మార్చి 10, మేజర్‌న్యూస్:** స్త్రీల విద్యాభివృద్ధికి, హక్కుల కోసం కృషిచేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి, మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ స్త్రీకి విద్య పాపం కాదు, అవసరమని గుర్తించి కులాలకు, మతాలకు లింగ భేదాలకు అతీతంగా పాఠశాలలు స్థాపించి విద్య వ్యాప్తికి కృషి చేశారన్నారు. అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఆదర్శ పురుషుల్లో మహాత్మా పూలే, ఆదర్శ స్త్రీలలో సావిత్రిబాయి పూలే ముందు వరుసలో ఉన్నారన్నారు. అనంతరం ఆమె సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మొలుగు అప్పారావు, కాటపల్లి శ్రీను, ఉల్లి మహేష్, కాటపల్లి అప్పారావు (ఐకేపీ), కాటపల్లి సన్యాసిరావు, పోటేల చంటి, సబ్బవరపు అర్జున్, రంధి సన్యాసిరావు,కంకడాల సన్నిబాబు, కాటపల్లి రవి, సబ్బవరపు కొండలరావు, కాటపల్లి చిన్నారావు,కాటపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## వాడ్రాపల్లి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



**మునగపాక, మార్చి 10, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారి ని మంగళవారం స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, దర్శించుకుని, ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు, అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, తదితరులు దర్శించుకొని ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరహా నర్సింగరావు ఏర్పాటుచేసిన అన్న సమారాధనను రాష్ట్ర టిడిపి కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ ప్రారంభించారు, అమ్మవారి ని దర్శించుకోవడానికి వచ్చిన ఉచిత దర్శనానికి స్వర్గీయ పెథకం శెట్టి రామనాయుడు వారి కుమారులు దర్శనానికి సంబంధించిన టికెట్టు డబ్బులు పెతకం శెట్టి లీలా భాస్కర్ బ్రదర్స్ ఆలయానికి జమ చేశారుఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొయిలాడ దశావతారం, సూరిశెట్టి శివాజీ, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మల్ల శేషు, గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు ఆడారి బాలాజీ,తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ వరప్రసాద్



**దేవరాపల్లి, మార్చి 10, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవోగా ఎస్. కిరణ్ వరప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన ఎంపీడీవో ఎం.వి.సువర్ణరాజు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గా పదోన్నతపై వెళ్లినట్లు తెలిపారు. ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన కిరణ్ వరప్రసాద్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపడతామన్నారు. ఇదే కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపడుతూ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టడంతో కిరణ్ వరప్రసాద్ కు వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## కరణం ధర్మశ్రీని కలిసిన దిమ్మల శివ



**మునగపాక, మార్చి 10, మేజర్‌న్యూస్:** ఎలమంచి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ని, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దిమ్మల శివ, కరణం , ధర్మ శ్రీ ని, గజమాల సాల్వతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పని చేసినందువలన, పార్టీ కష్టకాలంలో కూడా ఉన్నందువలన తగిన గుర్తింపు ఇస్తామని, రానున్న రోజుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నీకు మంచి అవకాశాలు కల్పిస్తానని తెలియజేయడమైనది, మండల ఎస్సీ విభాగం కమిటీ నియమించాలని పార్టీని మరింత బలోపేతం చేయాలని చెప్పడం జరిగినది, జిల్లా వైకాపాపార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ఆశీస్సులతో, జడ్పీటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, కి, మండల వైసీపీ నాయకులకు, గ్రామ వైసిపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని శివ తెలిపారు, ఈ కార్యక్రమంలో ,మాజీ వార్డ్ నెంబర్, బీల అప్పలనాయుడు, మాజీ కోపరేట్ డైరెక్టర్ మర్లపల్లి రామకృష్ణ, ఎలక నూకరాజు, ఎస్సీ విభాగం నెంబర్, శంకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆనందపురంలో ఏరులై పారుతున్న అక్రమ మద్యం

## – ఆనందపురంలో బెల్టు షాపులపై టాస్కోర్స్ పోలీసుల మెరుపు దాడి – బెల్టు షాపులపై వరుసగా టాస్కోర్స్ పోలీసుల దాడులు – గాడ నిద్రలో ఆనందపురం పోలీసులు?

**ఆనందపురం, మార్చి 10, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల సత్తారు గ్రామములో అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న పక్కా సమాచారంతో సిటీ టార్కోర్స్ పోలీసులు స్థానిక ఎస్సై హరీష్ తో కలిసి షాపును పరిశీలించగా అక్కడ మామిడిపాక నర్సింగ్ రావు వద్ద 48 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. దబ్బంద గ్రామంలో కూడా టాస్కోర్స్ పోలీసులు పరిశీలించగా పి వెంకటలక్ష్మికి సంబంధించిన పాన్ షాప్ లో తనిఖీలు చేయగా ఆమె వద్ద నుండి 38 అక్రమ మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇటీవల కాలంలో ఆనందపురం మండలంలో అక్రమ మద్యం ఏరులై పారుతుండడంతో, స్థానికులు కొంతమంది ఆనందపురం పోలీసులపై నమ్మకం లేక టాస్కోర్స్ పోలీసులకు సమాచారాన్ని అందిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. చాలా కాలం నుండి ఆనందపురంలో బెల్ట్ షాపు నిర్వాహకులు అక్రమమద్యాన్ని విచ్చలవిడిగా అమ్ముతున్నారని ఆనందపురం పోలీసులకు తెలిసినప్పటికీ, పట్టించుకోవడం మానేస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆనందపురం పోలీసులపై తీవ్ర ఆరోపణలు ఉండటం, మరొకవైపు స్థానికులు కూడా ఆనందపురం లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా ఆనందపురం పోలీసులపై నమ్మకం లేకపోవడంతోనే, టాస్కోర్స్ పోలీసులకు సమాచారం అందిస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు . ఆనందపురం మండల పరిధిలో ఏ గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారో స్థానిక పోలీసులకు సమాచారం ఉన్నప్పటికీ, నిమ్మకు నీరెత్తకుండా మౌనం





పాటిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఇటీవల కాలంలో చాలాసార్లు బెల్టు షాపులపై తనిఖీలు నిర్వహించిన టాస్కోర్స్ పోలీసులను స్థానిక ప్రజానీకం అభినందిస్తున్నారు.

## నర్సీపట్నంలో నేడు ఉచిత హెచ్‌పీవీ టీకా పంపిణీ ప్రారంభం




**నర్సీపట్నం, మార్చ్ 10, మేజర్‌న్యూస్:** గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమం మార్చి 11 ఉదయం 10 గంటలకు నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర శాసనసభాపతి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు పది వేల రూపాయల వరకు ఖర్చయ్యే ఈ విలువైన 'గార్డసిల్-4' వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు నిండని బాలికలకు మాత్రమే ఈ టీకాను ఒకే డోసులో ఎడమ చేతికి ఇస్తారు. రాబోయే మూడు నెలల పాటు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ పంపిణీ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. టీకా వేయించుకునే బాలికలు ఖాళీ కడుపుతో రాకూడదని, తప్పనిసరిగా అల్పాహారం తీసుకున్న తర్వాతే రావాలని వైద్యశాఖ సూచించింది. ఆధార్ లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ద్వారా వివరాలను నమోదు చేసి, తల్లిదండ్రుల అనుమతితోనే ఈ టీకాను అందిస్తారు. ఇంజెక్షన్ వేసిన తర్వాత ప్రతి బాలికను 30 నిమిషాల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతారు. టీకా వేసిన చోట స్వల్ప నొప్పి లేదా జ్వరం వంటి సాధారణ లక్షణాలు ఉండవచ్చని, దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. గర్భిణీలు, తీవ్ర అనారోగ్యం లేదా అలెర్జీలు ఉన్నవారు ఈ టీకాకు అర్హులు కారు. ఈ సువర్ణ అవకాశాన్ని అర్హులైన బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు పిలుపునిచ్చారు.

## మహిళలపై హింసను పెంచుతున్న ప్రభుత్వ విధానాలు

### – చైతన్య మహిళా సంఘం బహిరంగ సభలో పలువురు ధ్వజం –అంతర్జాతీయ శ్రామిక మహిళా దినం, సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కార్యక్రమం



**విశాఖపట్నం, మార్చి 10, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విధానాలు మహిళలపై హింస పెంచే విధంగా ఉన్నాయని పలువురు వక్తలు మండిపడ్డారు నగరంలోని ద్వారక నగర్ పౌర గ్రంథాలయంలో మంగళవారం అంతర్జాతీయ శ్రామికమహిళా దినం మార్చి 8 సందర్భంగా చైతన్య మహిళా సంఘం (సిఎంఎస్)ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. మార్చి 10 న సావిత్రిబాయి పూలే వర్ధంతి కావడంతో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. మహిళలపై హింసను పెంచుతున్న ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం అని పిలుపునిస్తూ జరిగిన ఈ కార్యక్రమంలో సీఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు లలిత అధ్యక్షత వహించి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గుర్తు చేస్తూ,శ్రామిక మహిళలదినం పోరాటాలను వివరించారు. ప్రభుత్వం మహిళలపై భారన్ని పెంచే గ్యాస్ ధర,నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని,మౌనంగా భరించడం కాదు,వీటిని ఐదు వేళ్ల లాగా ఐక్యంగా కలిసి ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఏయు అసిస్టెంట్ ప్రొఫెసర్ కె . పల్లవి మాట్లాడుతూ శ్రామిక మహిళా దినం సాధించినా కూడా ఇంకా సమాన వేతనం సాధించలేదని చెప్పాలన్నారు .ప్రభుత్వం భేటీ బచావో భేటీ పడావో తెచ్చినా మహిళలకు ఇంకా సాధికారత లేదని తెలిపారు.దీని కోసమే సావిత్రిబాయి పూలే పోరాటం చేశారని,ప్రభుత్వం కూడా తేగలదు కానీ చిత్తశుద్ధి లేదని అన్నారు.ప్రశ్నించలేని పరిస్థితిలో మహిళలు లేకుంటే రాజ్యాంగ విలువలు కూడా లేవని అర్థమని చెప్పారు.పెంటకుప్పల్లోని పూల మొక్కలు పరిమళాన్ని ఇచ్చినట్టే దళితులు చదువు కోవాలన్నారు .మహిళలకు ఫ్రీగా విద్యను అందించాలని అన్నారు.యూనిసెఫ్ ఇంకా 27 శాతం బాలికలకు బాల్య వివాహాలు జరుగుతున్నాయని రిపోర్ట్ ఇచ్చిందని,దీనికి మహిళలకు భద్రత లేక పోవడమేనన్నారు వయసుతో, రిలేషన్ తో సంబంధం లేకుండా హింస జరుగు తుందని హింస నుండి స్త్రీలు బయటపడాలంటే చదువు అవగాహన ఉండాలన్నారు.దీని నుండి ఫార్మల్ నిర్ణయాధికారం,ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలని పేర్కొన్నారు.ప్రాచీన భావజాలం నుండి బయట పడాలి.మహిళలు రాజకీయంగా కూడా విద్య ద్వారా ఎదుగుతారు.కానీ పాఠశాల మూసివేత వల్ల యూనిసెఫ్ నివేదిక ప్రకారం మహిళల విద్యా శాతం పడిపోతుంది అని అన్నారు.దీనిని మహిళా సంఘాలు దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఎం లక్ష్మి మాట్లాడుతూ 117 వ శ్రామిక మహిళదినం జరుపుకుంటున్నామని మన హక్కులు సాధించుకోవడానికి ఈ సందర్భంగా మనం ప్రతిజ్ఞ చేయాలన్నారు. వ్యవసాయరంగంలో ఎక్కువ మహిళలు ఉన్నారని,వారే కుటుంబాలను నడుపు తు న్నారు.ఈ పరిస్థితిలో వీబీజి రాంజీ పథకం మన్ రేగా స్థానంలో తెచ్చింది.ఈ పథకం రాష్ట్ర నిధుల దయా దాక్షిణ్యాల మీద ఆధార పడుతుంది.ఐసిడిఎస్ నిధులను తగ్గించిందని వివరించారు.సుప్రీమ్ కోర్టు వేతనాలను కూడా పెంచడంఅవసరంలేదని తీర్పు ఇచ్చింది.జీవించే భద్రత కూడా లేదని ఆయేషా మీరా సంఘటన తీర్పు రుజువు చేసిందని దుయ్య బట్టా రు.ఇంకా రైట్ టు సిట్ కోసం పోరాటం చేస్తున్నాము. టూరిజాన్ని తెచ్చి డ్రగ్ మాఫియా,మద్యం మాఫియా ను పెంచుతున్నారని తెలిపారు సిఎంఎస్ రాష్ట్ర కో– కన్వీనర్ శ్రీదేవి మాట్లాడుతూ ఈ మహిళలు మత ప్రభావంలో ఎక్కువగా ఉన్నారని,దీని వల్ల మహిళలు ఇంకా పురుషుల బానిసత్వంలో బతుకుతున్నారన్నారు .కానీ ఒకవైపు ఎం సి ఆర్ బి నివేదికలు మహిళలపై హింస పెరుగుతున్నాయని చెబుతున్నాయి.మహిళలు ఎంత చదువుకున్న ఇంకా ప్రశ్నించడంలో వెనుక బడి ఉన్నారని అన్నారు. చంద్రబాబు ముగ్గురు పిల్లల్ని కనండి అని ప్రభుత్వ దయాదాక్షిన్యాల మీద ఆధార పడేట్టుగా చేస్తున్నారు.మహిళలు అవగాహన పొంది ప్రశ్నించిన నాడే ఈ సభ కు సార్థకత వస్తుందన్నారు ప్రొఫెసర్ నిర్మల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుదించిన 4 లేబర్ కోడ్ ల గురించి తెలిపారుగత కార్మిక చట్టాలు గుడ్డిలో మెల్లగా ఉపయోగ పడేవి కానీ ఇవి మహిళలపై మరింత ఒత్తిడి తెచ్చే విధంగా ఉన్నాయన్నారు.మహిళలకు రాత్రి వేళల్లో రక్షణ లేక నైట్ షిఫ్ట్ గతంలో తొలగించారని .నేడు ఆడవాళ్ళకు కూడా సమాన హక్కులు ఇస్తున్నామని గనులలో,నైట్ షిఫ్ట్ సమయాలలో పని చేసే విధానం తెచ్చిందని చెప్పారుకార్మికుల్లో 51 శాతం ఉంటేనే యూనియన్ కు గుర్తింపు ఇస్తారు, బీజేపీ పాలిత రాష్ట్రంలోనే నిరుద్యోగం ఎక్కువగా ఉందన్నారు. విమల , ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు విమల ప్రగతిశీల కార్మిక సమాఖ్య అప్పారావు, శ్రావణి, శ్యామల తదితరులు మాట్లాడారు

# సమస్యలు పరిష్కారం కాని పీజీఆర్ఎస్ ఎందుకు

## - అధికారులకు సిపిఎం నాయకుడు వెంకన్న ప్రశ్న



**దేవరాపల్లి, మార్చి 10, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అమరావతిలో జరిగిన అనకాపల్లి జిల్లా అభివృద్ధి సమిక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కు స్పష్టంగా తెలియ జేసిన ఒక శాతం కూడా సమస్యలకు పరిష్కారం చూపించని పీజీఆర్ఎస్ లు ఎందుకని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. వెంకన్న అధికారులను ప్రశ్నించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వానికి ఐ.వి.ఆర్.ఎస్ తదితర మార్గాల ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చి పి జి ఆర్ ఎస్ ద్వారా సమర్పించిన అర్జీలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అనేక మంది ప్రజానీకం కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా ఫలితం లేక పోతోందని తెలిపారు. గత ప్రభుత్వం హయంలో రైతులకు జరిగిన అన్యాయాలను సరి దిద్దుతామని, మిగతా రెవెన్యూ సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి,రెవెన్యూ మంత్రి పదే పదే చెప్తున్నందున ప్రతి సోమవారం అనకాపల్లి జిల్లా పీజీఆర్ఎస్ కు రైతులు పెద్ద సంఖ్యలో అర్జీలను సమర్పిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ వారం వారం పిజిఆర్ఎస్ లో సమస్యలు పరిష్కారానికి పాటుపడు తున్నట్లు ప్రకటనలు ఇవ్వడం జరుగుతుందన్నారు..రెవిన్యూ క్లినికల్ లో వచ్చిన అర్జీలకు సైతం మూడు నెలలు నాలుగు నెలల సమయం గడువుగా ప్రకటించడం మరింత దారుణ మన్నారు అంశాల వారీగా వచ్చిన అర్జీలు ఎన్ని? వాటిలో ఎన్ని పరిష్కారం అవుతున్నాయి? ఎందుకు కొన్ని పరిష్కారం కాకుండా ఉండి పోతున్నాయి?? వాటి పై వచ్చిన కోర్రిలు వాస్తవ మైనా అని పరిశీలించే నాధుడే కలెక్టరేట్లో లేక పోవడం వల్ల ఈ కార్యక్రమం నానాటికి ప్రాధాన్యం కోల్పోతోంది తెలిపారు.కార్యక్రమాల్ని పెట్టామంటే పెట్టారె తప్ప రాష్ట్ర స్థాయిలో సరైన అజమాషి లేక పోవడం పెద్ద లోపంగా మారిందన్నారు కొంతమంది తాసిల్దారులు డబ్బులు ఇస్తేనే గాని పనులు చేయడం లేదనే భావనతో తాసిల్దార్ కార్యాలయాల్లో సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఇప్పటికే వెళ్లడం మానుకు న్నారని తెలిపారు కలెక్టరేట్లో జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమాల్లో తమ పనులు జరగక పోతే రైతులు అక్కడకు కూడా వెళ్లడం మానుకుంటారని తెలిపారు భూ సమస్యలపై ఎవరెన్నిసార్లు అర్జీలు అంద జేసినప్పటికీ రెవెన్యూ సిబ్బంది మాత్రం సరైన సమాధానం చెప్పకుండా దాట వేసే పద్ధతిలో వ్యవహరించడం విమర్శకు గురవుతోందని అన్నారు.తమ భూములు 22ఏ లో తప్పుగా నమోదయ్యాయని ప్రజలు ఇచ్చిన వినతుల జోలికి రెవెన్యూ అదికారులు వెళ్లడమే లేదన్నారు వెబ్ ల్యాండ్ లో సాంకేతిక సమస్యలు ఇతర కుంటి సాకులు చూపి భూ సమస్యలపై అందిన అర్జీలకు రెవెన్యూ సిబ్బంది పరిష్కారం చూప కుండా తాత్సారం చేస్తున్నారని దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేసి కలెక్టర్ ద్వారా సంబంధిత మండల తాసిల్దార్ల పరిశీలనకు పంపినా వాటి గతి ఏమైందో తెలుసు కొనే అధికారులు లేరని తెలిపారు 22ఎ నిషేధిత భూముల జాబితా లో చేరిన ప్రైవేటు జిరాయితీ భూముల సమస్యపై తాజాగా ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను ఈ జిల్లాలో పక్కన పెట్టేశారు. తాసిల్దారులు తమ స్థాయిలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపే అవకాశం ఉన్నప్పటికీ పట్టించుకోవడం లేదు వారసత్వంగా వచ్చిన భూముల వివరాలు, మ్యుటేషన్ లు, పట్టాదారు పాస్ పుస్తకం లో భూమి విస్తీర్ణం తప్పుగా నమోదు కావడం వాస్తవ భూమి యజమాని పేరుకు బదులు ఇతరుల పేర్లు నమోదు కావడం వంటి చిన్నపాటి సమస్యలకు తాసిల్దారులు పరిష్కారం చూపడం లేదన్నారు.ఈ కారణంగా ప్రతి గ్రామంలోనూ రెవిన్యూ బ్రోకర్లు అవతరించి కొంతమంది తాసిల్దారులకు రైతులకు మధ్య వర్తులుగా ఉండి పెద్ద మొత్తంలో సొమ్ము వసూలు చేసి కొంత తాసిల్దార్లకు ఇతర సిబ్బందికి ముట్ట చెబుతున్నారని తెలిపారు పరిస్థితి ఇంత దారుణంగా దిగజారుతున్న ప్రజా ప్రతి నిధులు నోరు విప్పడం లేదన్నారు దేవాదాయ శాఖ భూములు, ప్రభుత్వ భూములు ఆక్రమణలపై ఆధారాలతో సహా తహశీల్దార్లుకు పిర్యాదు చేసిన అధికారులు వాటిని పూర్తిగా పట్టించుకోవడం మానిసారని అంతేకాక కొన్నిటిని వారే సెటిల్ చేసి సొమ్ము కేసు కుంటున్నారని పేర్కొన్నారు పీజీఆర్ఎస్ లో వచ్చిన సమస్యలుపై ప్రభుత్వ ద్రుష్టి సారించక పోతే దీని తగిన మూల్యం చేల్లించక తప్పదని వెంకన్న స్పష్టం చేశారు.

# అక్షరాంధ్ర కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేద్దాం

**దేవరాపల్లి, మార్చి 10, మేజర్‌న్యూస్:** అక్షరాంధ్ర కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మండలంలో నిరక్షరాస్యులకు పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో ఎస్. కిరణ్ వరప్రసాద్ సంబంధిత సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేశారు. మండలంలోని మొత్తం 3530 మంది అక్షరాంధ్ర సభ్యులకు ఈ నెల 15న పరీక్ష నిర్వహించనున్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ వర్కర్లు ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వర్తించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏవో లక్ష్మీనారాయణ, ఏపీఎం ప్రభాకర్, ఏపీఓ రుక్మిణిదేవి, సీసీలు పాల్గొన్నారు.




# ఉత్తరాంధ్ర ఆరాధ దైవం మోదకొండమ్మ అమ్మవారి తీర్థం మహోత్సవం ఘనంగా నిర్వహించారు

## - మాడుగుల గ్రామంలో

**విమాడుగుల, మార్చి 10, మేజర్‌న్యూస్:** మాడుగుల గ్రామంలో ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఉదయం నుండి భక్తులు అభిషేకాల తో అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు మధ్యాహ్నం మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యాహ్నం ఎడ్లు పందాలు జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు టిడిపి సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండూరు దేముడు టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ ఆలయ కమిటీ దేవరపల్లి శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు కమిటీ మెంబర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పారిపెల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, మార్చి 10, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పారిపెల్లమ్మ అమ్మవారిని మంగళవారం అనకాపల్లి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డెడ ప్రసాద్, దర్శించుకొని ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు, సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, మాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ లు పెథకంశెట్టి రామ జోగి నాయుడు, మల్ల కనుమ నాయుడు, చైర్మన్ మల్ల సంజీవరావు,చిరు సత్కారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల వైసీపీ మహిళా అధ్యక్షురాలు చీర రమణమ్మ,బొడ్డేడ సత్యనారాయణ, మ్యాంగో లీలా భాస్కర్ బ్రదర్స్ ,మొల్లేటి రామఅ ప్ప ల నాయుడు, మల్ల ప్రసాదు, కర్రీ జోగేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారులు పవన్ కుమార్ కోసం గాలింపు చర్యలు



**దేవరాపల్లి, మార్చి 10, మేజర్‌న్యూస్:** ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అనంతరం కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు వీరవల్లి పవన్‌కుమార్(19) కోసం ఎక్సైజ్ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. విజయనగరం జిల్లా కొత్తవలస ప్రొహిబిషన్ ు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది మంగళవారం నిందితుడి స్వగ్రామమైన దేవరాపల్లి గ్రామంలోని రెల్లి వీధి సమీపంలోని చిన్నంనాయుడు కాలనీతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. విజయనగరం జిల్లా ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్న నేపథ్యంలో అధికారులు గాలింపును ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ నరసింహరాజు మాట్లాడుతూ.. నిందితుడి ఆచూకీ తెలిసిన వారు సమీప సచివాలయ సిబ్బంది, పోలీసులకు, కొత్తవలస ప్రొహిబిషన్ ు ఎక్సైజ్ అధికారులకు 9440902369 నంబరుకు సమాచారం అందించాలని కోరారు.

# తిరుపతిలోకి ఒబెన్ ఎలక్ట్రిక్.. ఏపీలో నాలుగు షోరూములు

## - ది తిరుపతి కొత్త షోరూమ్‌లో ఉగాది పండగ ఆఫర్‌లో రోర్ ఈజెడ్ సిగ్మాపై రూ.37,000 వరకు ప్రయోజనాలు

## - 2026 చివరకు రాష్ట్రంలో 15 షోరూమ్‌లు ఏర్పాటు లక్ష్యం

**విశాఖపట్నం, మార్చి 10, మేజర్‌న్యూస్:** భారతదేశంలో ఆర్‌డడీ ఆధారిత ప్రముఖ స్వదేశీ ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్ తయారీదారు ఒబెన్ ఎలక్ట్రిక్ రేణిగుంట రోడ్డు తిరుపతిలో మొదటి షోరూమ్ ప్రారంభించి ఆంధ్రప్రదేశ్‌లో తన ఉనికిని విస్తరించింది. అంకితభావంతో కూడిన ఒబెన్ కేర్ సర్వీస్ సెంటర్ తోడ్పాటుతో ఈ కొత్త షోరూమ్ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో అధిక పనితీరుతో కూడిన ఎలక్ట్రిక్ మోటర్ సైకిల్స్ కోరుకునే రైడర్లకు అందుబాటు పెంచడంతో పాటు విశ్వసనీయమైన ఆఫ్టర్ సేల్స్ సపోర్టు కూడా అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఒబెన్ ఎలక్ట్రిక్ 4వ రిటైల్ ఉనికికి సూచిక తిరుపతి షోరూమ్. విశాఖపట్నం, గుంటూరు, విజయవాడలో ఇప్పటికే షోరూములున్నాయి.

# వైభవంగా అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



**దేవరాపల్లి, మార్చి 10, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తూరు ముత్యాలమ్మ పాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ తీర్థ మహోత్సవం సందర్భంగా మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, జడ్పిటిసి కర్రి సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు, పిఎసిఎస్ అధ్యక్షుడు పూడి సత్యారావు, ఏ.కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ, గ్రామ సర్పంచ్ గంధం రామకృష్ణ, గంధం జగ్గారావు (జగన్), ఎస్.అప్పారావు, తదితరులు స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో పలు సంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

# సామాజిక తనిఖీలు పై సమీక్ష



**దేవరాపల్లి, మార్చి 10, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించి 2024-25 కు సంబంధించి సామాజిక తనిఖీల పై మంగళవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. కిరణ్ వరప్రసాద్ మాట్లాడుతూ.. ఈ ఏడాదికి సంబంధించి అన్ని పనుల నివేదికలు ఈ సామాజిక తనిఖీల్లో రికార్డులు సమర్పించాలని, ఆడిట్ సిబ్బందికి విధిగా సహకరించి, ఆడిట్ ను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి దాస్, డిఆర్పి అశోక్, క్లస్టర్ ఏపీ డి. శ్రీనివాసరావు, ఏపీవో ఎస్. రుక్మిణిదేవి, పిఆర్ జె. సుమతి, ఈసీ వెంకటేష్, హౌసింగ్ ఏఈ తేజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అచ్యుతాపురం పరిధిలో రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**అచ్యుతాపురం, మార్చ్ 10, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం సెక్షన్ పరిధిలో నేడు బుధవారం (మార్చి 11, 2026) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుంది. 'ఆర్ అండ్ బి' (ఆర్ బి ) రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ లైన్ల మార్పిడి వర్కింగ్ లైన్ షిఫ్టింగ్) పనులు చేపట్టనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ (ఏ పి ఇ పి డి సి ఎల్ ) అనకాపల్లి ఆపరేషన్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు: 11-03-2026 (బుధవారం) సమయం: ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు. కారణం: 33/11 కేవీ అచ్యుతాపురం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల వద్ద లైన్ల మార్పిడి పనులు. విద్యుత్ నిలిపివేసే ప్రాంతాలు: అచ్యుతాపురం రోడ్డు, చాకలిపేట, మొసయ్యపేట, చోడపల్లి, రామన్న పాలెం, కొత్తూరు మొసయ్యపేట, భోగాపురం రోడ్డు, ఎస్ టి బి ఎల్ కాలనీ, పూడిమడక రోడ్డు, మాడుతూరు జంక్షన్, అనకాపల్లి రోడ్డు, కొత్త మొసయ్యపేట, యలమంచిలి రోడ్డు, రామాలయం ఏరియా (ఎస్ ఎస్ 06), గొల్లలపాలెం (ఎస్ ఎస్ 07). పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని, వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

# నూకాంబిక అమ్మవారి ఉత్సవాలను జయప్రదం చేయాలి



**అనకాపల్లి, మార్చి 10, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, శ్రీ నూకాంబిక జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పిలా నాగ శ్రీను విజ్ఞప్తి చేశారు. ఆలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17న నూకాంబిక అమ్మవారి జాతర 18న కొత్త అమావాస్య పండగతో పాటు 19న ఉగాది ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు నెలరోజుల పాటు ఏప్రిల్ 17 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో నెల రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. రాష్ట్ర పండగగా గత ఏడాది ప్రభుత్వం ప్రకటించిన దగ్గరుండి రెండవ ఎట ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రతినిధిగా జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లి రవీంద్ర అమ్మవారికి పట్టు వస్త్రాలను 18వ తేదీన సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే తాటకు పందిళ్లు ఏర్పాటు చేశామన్నారు. క్యూ లైన్లు ఏర్పాటు జరిగిందన్నారు అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్ట గడచిన ఎనిమిదో తేదీన జరిగిందని అప్పటినుండి అమ్మవారి మూల విరాట్ కు దర్శనాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనకాపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ భీమర శెట్టి రామ్ కి పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నెల పండుగ ఉత్సవాలపై ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందన్నారు. సాధారణ భక్తులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆలయానికి వచ్చే రోడ్లన్నీ మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. స్వాగత ద్వారాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగిందన్నారు. ఆలయంతో పాటు వంద అడుగుల రాజగోపురం కూడా రంగులతో అలంకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు సుధారాణి, ఆలయ సహా కమిషనర్ యాళ్ళ శ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్ తదితరులు

# నూతన కమిటీలు ఏర్పాటు : నాఫ్ అధ్యక్షుడు మోసా



నక్కపల్లి:జాతీయ మత్స్యకార సంఘంనూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నమని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు అన్నారు.మంగళవారము నక్కపల్లి లో సమావేశమై మత్స్యకారులు ఐక్యత కోరకు ప్రతి ఒక్కరు సహకారారం అందించాలనీ అన్నారు.ఈ నేల 15 న నూతన కమిటిలు ఏర్పాటు చేస్తామని అన్నా రు.ఈ కార్యక్రమము లో జాతీయ మత్స్యకార నాయకులు పిక్కి కొర్లయ్య,ఎరిపిల్లి అప్పలరాజు,కోవిరి వెంకటేష్,ఎం.జగ్గారావు, గంగరాజు త దితరులు పోల్గొన్నారు

# పరీక్షలు చేసిన తర్వాతే పాలు తీసుకోవాలి

**- ఏడి పుష్ప**



**రావికమతం, మార్చి 10, మేజర్‌న్యూస్:** పాల శీతలికరణ కేంద్రాలు, పాల సేకరణ కేంద్రాలకు వచ్చే పాల ను కల్తీ పరీక్ష చేసిన తర్వాతే తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ ఏడి పుష్ప తెలిపారు. మండలంలో మరుపాక హెరిటేజ్ పాల శీతలికరణ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శీతలీకరణం కేంద్రానికి వచ్చే పాలలో యూరియా, డిటర్జెంట్ పౌడర్, ఉప్పు, గెంజి పౌడర్ లు కలిపే అవకాశం ఉందన్నారు. వీటికీ సంబంధించిన పరీక్షలు చేసిన తర్వాతే కల్తీ లేదని నిర్ధారించుకొని కేంద్రానికి వచ్చిన పాలును తీసుకోవాలని సూచించారు. ఈ విషయమై అన్ని పాల కేంద్రాలకు కూడా ఆదేశాలు జారీ చేసేయమన్నారు ఈ తనిఖీలో డాక్టర్ లోకేష్ భాల తేజ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే సురక్షితంగా ఇంటికి చేరుకోవచ్చు

**- సీఐ అల్లు స్వామి నాయుడు**






**కశింకోట(అనకాపల్లి), మార్చి 10, మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే సురక్షితంగా ఇంటికి చేరుకోవచ్చు అన్ని సీఐ అల్లు స్వామి నాయుడు అన్నారు. మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో చెట్టినాడు సిమెంట్ పరిశ్రమలో పనీ చేస్తున్న కార్మికులకు మంగళవారం ట్రాఫిక్ నిబంధనలు పై సీఐ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పరిశ్రమ కార్మికుల భద్రతకు నియమాలు, రక్షణ కవచాలు చాలా ముఖ్యమన్నారు హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, వేగ పరిమితులు పాటించడం, మొబైల్ వాడకం నివారించడం, నిరంతర శిక్షణ, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చు అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ లను ధరించి రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే సురక్షితంగా ప్రయాణం చేసి ఇంటికి చేరవచ్చుని, ముఖ్యంగా సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని వారు సూచించారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసే ఆటోలు, ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి తీసుకెళ్లకూడదని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ లో రావడం, అతివేగంగా వెళ్లడం వలన ప్రమాదాలు రుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ జీ ప్రసాద్ బాబు, ఏజీఎం హెచ్ఆర్ ఎం నరసింహారాజు, సేఫ్టీ డిప్యూటీ మేనేజర్ ఆలీ మహమ్మద్, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ నాయుడు, ఏఎస్ఐ రమణమ్మ , పిసి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.